# ప్రాథమిక విద్యలో డిప్లమా (D.El. Ed)

కోర్సు - 506

# సమ్మిళిత దృక్కోణంలో బాలల అవగాహన

రెండవ భాగం

## పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం


**జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ**

A-24/25, ఇన్‌స్టిట్యూషన్ ఏరియా, సెక్టార్-62, నోయిడా

గౌతమ బుద్ధ నగర్, ఉత్తరప్రదేశ్- 201309,

వెబ్‌సైట్ : www.nios.ac.in

# కోర్సు - 506 "సమ్మిళిత దృక్కోణంలో బాలల అవగాహన"



| క్రెడిట్ పాయింట్లు (8 = 6 + 2) | | | | | |
|---|---|---|---|---|---|
| భాగం | యూనిట్ | యూనిట్ పేరు | పాఠ్యాంశ అధ్యయన తరగతులు | | |
| | | | పాఠ్యాంశం | కృత్యం | ఆచరణాత్మక అభ్యసనం |
| భాగం-1 బాలల పెరుగుదల మరియు వికాసం : మౌలిక అంశాలు | 1 | బాలల అవగాహన | 6 | 3 | మీ పాఠశాల పిల్లల పెరుగుదల & వికాసంపై ప్రభావం చూపే కారకాలను గుర్తించడం |
| | 2 | అనువంశికత మరియు పరిసరాలు | 6 | 3 | – మీ తరగతిలోని అభ్యాసకులపై ఆనువంశిక ప్రభావాన్ని చూపే పట్టిక తయరీ<br>– మీ పాఠశాలలోని ఒక కుటుంబానికి చెందిన తోబుట్టువు లపై పరిసరాల ప్రభావం చూపే లక్షణాలను గుర్తించండి. |
| భాగం-2 పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం | 3 | మూర్తిమత్వ వికాసం - అంచనా | 8 | 4 | మీ తరగతిలోని అభ్యాసకుల మధ్య గల మూర్తిమత్వ లక్షణాల లోని వ్యత్యాసాలను గుర్తించండి. |
| | 4 | ఆలోచనా/చింతన నైపుణ్యాలు – అభివృద్ధి | 8 | 4 | మీ అభ్యాసకునిలో ప్రశ్నించే నైపుణ్యాన్ని వృద్ధి చేయడానికి చేపట్టిన చర్యలను గుర్తించండి. |
| | 5 | స్వీయ అభివృద్ధి | 10 | 5 | స్వీయ భావన అభివృద్ధిలో తరగతి గది స్థితిని గుర్తించడం |
| | 6 | పిల్లల్లో సృజనాత్మకత - అభివృద్ధి | 9 | 7 | మీ తరగతి గదిలో ఒక ఉపాధ్యాయునిగా సృజనాత్మకతను వృద్ధి చేయడానికి మీరు కల్పించిన పరిస్థితుల పట్టిక తయారీ |
| భాగం-3 సహిత విద్య | 7 | సహిత విద్య - ఉపోద్ఘాతం | 6 | 3 | మీ పాఠశాలలో సహిత విద్యను ప్రభావితం చేస్తున్న కారకాలపై పట్టిక తయారీ |
| | 8. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – భావన | 7 | 4 | మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన ఆవశ్యకతను గుర్తించడం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 9. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – విద్య | 9 | 6 | గృహ ఆధారిత విద్య యొక్క కార్యాచరణ ప్రణాళిక తయారీ |
| | 10. | అవలంబన నైపుణ్యాల అభివృద్ధి (DAS), సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST) | 9 | 3 | మీ పాఠశాలలో ఏవైనా వైకల్యాలు గమనించినట్లయితే దానికి సంబంధించిన ప్రత్యేక చికిత్సలపై సెమినార్ నిర్వహణ |
| భాగం–4 బాలికలు మరియు బాలల హక్కులు | 11 | విద్యలో లింగ వివక్ష | 9 | 6 | లింగ సంబంధ అంశాలపై మీ పాఠశాల పాత్రను గుర్తించడం |
| | 12 | బాలికలను సాధికారపరచుట | 9 | 6 | మీ పాఠశాలలోని బాలికలలో జీవన నైపుణ్యాల అభివృద్ధిలో మీ పాత్ర గురించి పట్టిక తయారీ |
| | 13 | బాలికలు మరియు బాలల హక్కులు | 9 | 6 | మీ పాఠశాల మరియు పరిసర ప్రాంతాల్లో ఏవైనా బాలల హక్కుల ఉల్లంఘన జరిగి ఉంటే వాటిని గుర్తించడం |
| | | **బోధన** | **15** | | |
| | | **మొత్తం** | **120** | **60** | **60** |
| | | **పెద్ద మొత్తం** | **120+60+60 = 240 గంIIలు** | | |

## రెండవ భాగం

# పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం

**భాగం – యూనిట్లు**

యూనిట్ – 3 : వ్యక్తిత్వ వికాసం మరియు అంచనా

యూనిట్ – 4 : ఆలోచనా/చింతనా నైపుణ్యాలు – అభివృద్ధి

యూనిట్ – 5 : స్వీయ అభివృద్ధి

యూనిట్ – 6 : పిల్లల్లో సృజనాత్మకత – అభివృద్ధి

# భాగం పరిచయం

అభ్యాసకునిగా మీరు ఈ ఖండంలో "పిల్లల వ్యక్తిత్వ వికాసం" గూర్చి అధ్యయనం చేస్తారు. ఈ భాగంలో 'వ్యక్తిత్వ వికాసం మరియు మదింపు, చింతనా నైపుణ్యాలు, స్వీయ అభివృద్ధి మరియు పిల్లల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి సంబంధించిన భాగాలు ఉన్నాయి. ప్రతి భాగం విభాగాలు, ఉప విభాగాలుగా విభజించబడింది. మీరు మొదటి భాగంలో పిల్లల అభివృద్ధి – వికాసం, ప్రాథమిక అంశాలను గురించి తెలుసుకున్నారు.

**యూనిట్ – 3 : వ్యక్తిత్వ వికాసం మరియు అంచనా**

ఈ యూనిట్ వ్యక్తిత్వం భావన, దాని స్వభావం గురించి అవగాహన చేసుకోవడంలో సహాయపడుతుంది. వ్యక్తిత్వం యొక్క వివిధ లక్షణాలను తెలుసుకోవడంలో దోహదపడుతుంది. వ్యక్తిత్వానికి చెందిన కొన్ని ముఖ్యమైన సిద్ధాంతాలైన 'వ్యక్తిత్వ లక్షణాల సిద్ధాంతం' (Trait Theory of personality), మానసిక విశ్లేషణా సిద్ధాంతం (Psychoanalytic theory of Personality) మొదలైన సిద్ధాంతాలను గురించి చర్చిస్తారు. వ్యక్తిత్వంలోని వివిధ అంశాలైన 'స్వీయ భావన (Self Concept), ప్రేరణ (Motivation), వైఖరులు (attitudes) మరియు విలువలు (values) మొదలైన అంశాల అభివృద్ధిని గురించి తెలుసుకుంటారు. అంతేకాకుండా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర మరియు వ్యక్తిత్వ వికాస మదింపు విధానాలను చర్చించడానికి ఈ యూనిట్ అధ్యయనం దోహదపడుతుంది.

**యూనిట్ – 4 : ఆలోచనా/చింతనా నైపుణ్యాలు – అభివృద్ధి**

ఈ యూనిట్ అధ్యయన అనంతరం మీరు పిల్లలో చింతనా నైపుణ్యాల అభివృద్ధి యొక్క అవసరాన్ని గూర్చి వివరించగలుగుతారు. మీరు పిల్లలలో ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడం, అవసరం మరియు ప్రాముఖ్యతను గూర్చి అవగాహన చేసుకుంటారు. పియాజె సిద్ధాంతం, బ్రూనర్స్ సిద్ధాంతం మరియు సమాచార ప్రక్రియ సిద్ధాంతం ద్వారా ఆలోచన దశలను గురించి మీరు వివరించగలుగుతారు. చింతనా రకాలు – సాధనాలు, విమర్శనాత్మక convergent మరియు divergent చింతనల అభివృద్ధి గూర్చి వివరించగలుగుతారు. చింతనా నైపుణ్యాల అభివృద్ధిలో పాఠశాల, మరియు ఉపాధ్యాయుని పాత్ర గురించి చర్చించగలుగుతారు.

**యూనిట్ – 5 : స్వీయ అభివృద్ధి**

ఈ యూనిట్ పూర్తి అయిన తర్వాత, పిల్లలోస్వీయ అభివృద్ధి భావన, ప్రభావితం చేసే కారకాలను గురించి అవగాహన చేసుకుంటారు. విలువలు అభివృద్ధి ప్రక్రియను గూర్చి, క్రమశిక్షణ పాత్రను గురించి వివరించగలుగుతారు. మీరు విలువలను నిర్వచించి, వాటిలోని వివిధ అంశాలను, మరియు పిల్లలలో మంచి వైఖరుల అభివృద్ధిలో ఉపాధ్యాయుని పాత్రను గురించి చర్చించగలుగుతారు. మీరు Perception, దాని అభివృద్ధి, ప్రేరణ – అభివృద్ధిని గురించి అలాగే ప్రేరణను పెంపొందించడం గురించి చర్చించగలుగుతారు.

**యూనిట్ – 6 : పిల్లల్లో సృజనాత్మకత – అభివృద్ధి**

సృజనాత్మక భావన – స్వభావంను అవగాహన చేసుకోవడానికి ఈ యూనిట్ మీకు సహాయపడుతుంది. విద్యార్థులలో సృజనాత్మకతను ప్రభావితం చేసే వివిధ కారకాలను గురించి తెలుసుకుంటారు. అలాగే సృజనాత్మకత యొక్క వివిధ రకాలను గుర్తించగలుగుతారు. సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి వివిధ వ్యూహాలైన మేథోమధనం (brain storming), లక్షణాల జాబితా తయారి (attribute listing), బోధనా సామగ్రి (instructional materials) ప్రశ్నించడం (questioning) మొదలైన వాని గురించి చర్చించగలుగుతారు. పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడానికి అవసరమైన అభ్యసన సామగ్రిని ఎలా అభివృద్ధి చేయాలి అలాగే ICT యొక్క పాత్రను గురించి వీరు తెలుసుకుంటారు. వివిధ సాధనాల ద్వారా సృజనాత్మకతను అంచనా వేయగలుగుతారు.

# విషయాలు


| క్రమ సంఖ్య | యూనిట్ పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | యూనిట్ - 3 : వ్యక్తిత్వ వికాసం మరియు అంచనా | 1 - 28 |
| 2. | యూనిట్ - 4 : ఆలోచనా/చింతనా నైపుణ్యాలు - అభివృద్ధి | 29 - 66 |
| 3. | యూనిట్ - 5 : స్వీయ అభివృద్ధి | 67 - 90 |
| 4. | యూనిట్ - 6 : పిల్లల్లో సృజనాత్మకత - అభివృద్ధి | 91 - 114 |

నోట్స్

# యూనిట్ -3 : మూర్తిమత్వ వికాసం - అంచనా

**నిర్మాణం**


3.0 పరిచయం

3.1 అభ్యసనా లక్ష్యాలు

3.2 మూర్తిమత్వం - స్వభావం - భావన

3.3 మూర్తిమత్వం - లక్షణాలు

3.4 మూర్తిమత్వం - సిద్ధాంతాలు

3.4.1 మూర్తిమత్వం- లక్షణాంశ సిద్ధాంతం (Trait theory of personality)

3.4.2 మూర్తిమత్వం - మనోవిశ్లేషణ సిద్ధాంతం (Psychoanalytic theory of personality)

3.5 మూర్తిమత్వ వికాసం

3.5.1 ఆత్మ భావన (self - concept)

3.5.2 ప్రేరణ (motivatior)

3.5.3 వైఖరులు (attitudes)

3.5.4 విలువలు (values)

3.6 మూర్తిమత్వం - అంచనా

3.7 మూర్తిమత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర

3.8 సారాంశం

3.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

3.10 సంప్రదింపు గ్రంథాలు

3.11 అభ్యసన కృత్యాలు


## 3.0 పరిచయం

క్రింది విభాగంలో మనం అనువంశికత (heredity) మరియు పరిసరాల (environment)పాత్రను గురించి చర్చించాం ఈ విభాగంలో మూర్తిమత్వ వికాసం - అంచనా గురించి చర్చిద్దాం. మనం ప్రధానంగా మూర్తిమత్వం స్వభావం, భావన, మూర్తిమత్వ లక్షణాలు, మూర్తిమత్వ

సిద్ధాంతాలు మూర్తిమత్వ అంచనా మరియు మూర్తిమత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్రపై దృష్టి సారిద్దాం.

## 3.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ విభాగ అధ్యయన అనంతరం, మీరు

- మూర్తిమత్వం యొక్క అర్థం
- మూర్తిమత్వ లక్షణాలు
- మూర్తిమత్వాన్ని అంచనా వేసే అవగాహనను అభివృద్ధి పరచుకోవడం.
- పిల్లల మూర్తిమత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించగల్గుతారు.

## 3.2 మూర్తిమత్వం – స్వభావం మరియు భావన

'మూర్తిమత్వం' (personality) 'పర్సనాలిటి' అనే పదం లాటిన్ పదమైన పర్సోన (persona) నుండి ఉద్భవించింది. 'పర్సోనా' అంటే రోమన్ నటులు ధరించే ముసుగు (mask) అని అర్థం అంటే మనిషి ఇతరులకు కనబడే ఆకారం ; ఇతరులు చూసే వ్యక్తి అని అర్థం. మూర్తిమత్వం, ఒక వ్యక్తి యొక్క భౌతిక, భావోద్వేగ, మానసిక, సామాజిక నైతిక మరియు ఆధ్యాత్మికత మొదలైన వాటన్నింటి గురించి తెలుపుతుంది. అంటే సాధారణంగా మూర్తిమత్వం ఈ క్రింది వాటిని కలిగి ఉంటుంది.

1. మీరు కనిపించే విధానం
2. మీరు దుస్తులు ధరించే విధానం
3. మీరు మాట్లాడే విధానం
4. మీరు నడిచే విధానం
5. మీరు వ్యవహరించే తీరు/నడుచుకునే విధానం

## 3.3 మూర్తిమత్వం – లక్షణాలు

1. personality is what one is : ప్రతి వ్యక్తిలో మూర్తిమత్వ లక్షణాంశాలు ఒక దశ/స్థాయి వరకు అభివృద్ధి చెందుతాయి. తర్వాత స్థిరీకరణ చెందుతాయి. అంటే తర్వాత ఇతర వ్యక్తుల నుండి లక్షణాలను పొందలేరు. ఒక వ్యక్తిలో ఏముందో ఎదుటికి ప్రస్ఫుటంగా కన్పిస్తుంది.

2. ప్రతి వ్యక్తి మూర్తిమత్వం ప్రత్యేకమైనది (personality of each individual is unique) ప్రతి వ్యక్తి యొక్క లక్షణాలు ఇతర వ్యక్తుల లక్షణాలు భిన్నంగా వుంటాయి. ప్రతివ్యక్తికి తనదైన ప్రత్యేక మూర్తిమత్వం ఉంటుంది. అంటే ఎవరి మూర్తిమత్వం వారిదే. వ్యక్తిత్వ

లక్షణాలలో కవలలు కూడా ఒకే విధమైన లక్షణాలు కలిగి ఉండరు.

3. మూర్తిమత్వం ఎల్లపుడు గతిశీలకంగా ఉంటుంది మరియు స్థిరంగా ఉండదు (personality is dynamic and not static)

మూర్తిమత్వ లక్షణాంశములు (personality traits), ప్రతి వ్యక్తిలో ఎంపిక చేసుకోబడినవే అయినప్పటికి (వంశపారంపర్య మరియు పరిసరాల పరస్పర చర్యల కారణంగా) కాలానుగునంగా మార్పులు చెందుతాయి. మూర్తిమత్వ లక్షణాంశములు నూతనంగా చేర్చబడనప్పటికి, కాలానుగుణ మార్పుల వల్ల మూర్తిమత్వ లక్షణాలలో మార్పులు వస్తాయి. అంటే మూర్తిమత్వం స్థిరంగా వుండక, గతి శీలంగా ఉంటుందని, నిరంతరం మార్పులకు లోనౌతుందని తెలుస్తుంది.

4. మూర్తిమత్వం విధులు ఏకీకృత మొత్తంగా వుంటాయి. (personality functions as a unified whole):

ప్రతి వ్యక్తి మూర్తిమత్వ వ్యక్తీకరణ లక్షణాలను, ఇతరులతో పరస్పరం వ్యవహిరించేపుడు సంపూర్ణంగా దాచలేరు. ఒక వ్యక్తి శరీరాకృతిని లేదా అతని కలుపుగోలుతనాన్ని చూసి, ఆ వ్యక్తి యొక్క మూర్తిమత్వంపై తీర్పు నివ్వలేంపైకి కనిపించే లక్షణాలు ఒకరకంగా వుంటే, అంతర్గత లక్షణాలు వేరుగా వుండవచ్చు. అందువల్ల ఒక వ్యక్తి జైవిక లక్షణాలతోపాటు, సామాజిక లక్షణాలకు సంబంధించిన అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత వ్యక్తి మూర్తిమత్వం గూర్చి ఒక భావాన్ని ఏర్పరచుకోగలుగుతాం.

5. మూర్తిమత్వం అనేది అనువంశికత (Heredity) మరియు పరిసరాలు రెండింటి యొక్క ఫలితమే (personality is the product of both heredity and environment)

ఒక వ్యక్తి మూర్తిమత్వం లక్షణాంశాలను పుట్టుకతోనే అనువంశికంగా పొందుతాడు మరియు ఆ లక్షణాంశములను ఏకకాలంలో పెంపకం ద్వారా పోషించడం జరుగుతుంది. అంతే కాకుండా, సామాజిక - సాంస్కృతిక మరియు ఆర్థిక పరిసరాలు కూడా మూర్తిమత్వ లక్షణాల వికాసానికి దోహదపడతాయి.

6. మూర్తిమత్వం ద్వారా మరియు సమాజం ద్వారా (personality is through and through social)

ఒక వ్యక్తి యొక్క మూర్తిమత్వ విశిష్ట లక్షణాలు, సామాజిక శక్తులు, ప్రతిస్పందనల కారణంగా పోషించబడతాయి (కొన్ని తగ్గించబడతాయి) మరియు మేథోమథనం (brushing) చేయబడతాయి.

7. మూర్తిమత్వం నిరంతరం పరిసరాలకు అనుగుణంగా సర్దుబాటు అవుతుంది. (personality is continually adjusting it self to environment)

ఒక వ్యక్తి యొక్క మూర్తిమత్వ లక్షణాలు సాధారణంగా అనువంశికంగానే పుట్టుకతోనే వచ్చినప్పటికి, ఆ లక్షణాలు పరిసరాల ద్వారా ప్రభావితమవుతాయి. మరియు ఎప్పటికప్పుడు మారుతున్న పరిసరాలకు సర్దుబాటు చేయబడతాయి.

8. అరుదైన సందర్భాలలో మూర్తిమత్వం పరిసరాలను కూడా ప్రభావితం చేస్తుంది (In rare cases personality influences the environment)

ఎక్కువగా, పరిసర కారకాలు, శక్తులు/బలగాలు వ్యక్తులను ప్రభావితం చేస్తాయి. కాని కొన్నిసార్లు ఆదిపత్య వ్యక్తిత్వం కలవారు, కొంతవరకు వారి చుట్టూ ఉన్న పరిసర వాతావరణాన్ని ప్రభావితం చేస్తారు.

9. మూర్తిమత్వం ఎల్లపుడు ఒక నిర్ణీతమైన అంతంకోసం పోరాడుతుంది personality is always striving for certain ends : - Personality traits are not for nothing

ప్రతి వ్యక్తి మూర్తిమత్వంలో ఒక ప్రయోజనం లేదా ప్రయోజనాలు వుంటాయి. అలాగే వ్యక్తి జీవిత గమ్యాలను నిర్ణయించుకొని, వాటిని సాధించడానికి ప్రయత్నిస్తాడు.

10. మూర్తి మత్వానికి స్వీయ స్పృహ వుంటుంది (personality is self consciousness)

మనం జంతువులకు వ్యక్తిత్వాన్ని/మూర్తిమత్వాన్ని ఆపాదించలేం. మానవులు విషయాలను గుర్తుంచుకోగలుగుతారు. కాబట్టి మూర్తిమత్వం అనేది ఒక ఆలోచన ప్రక్రియ. జంతువులకు ఇలాంటి లక్షణాలు లేకపోయినప్పటికి, వ్యక్తులు వాటి విలక్షణతలు మరియు సామర్థ్యాల గురించి తెలుసుకునేలా చేయాలి మరియు దానికి అనుగుణంగా వ్యవహరించాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

సరియైన ఉదాహరణలతో ఏవైనా రెండు మూర్తిమత్వ లక్షణాలను వివరించండి.

.......................................................................................

.......................................................................................

.......................................................................................

## 3.4 మూర్తిమత్వం - సిద్ధాంతాలు Theories of personality

మూర్తిమత్వానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన సిద్ధాంతాలను క్రింద చర్చిద్దాం.

### 3.4.1 మూర్తిమత్వం - లక్షణాంశ సిద్ధాంతం (Trait theory of Personality)

G.W Allport, R.B. Cattel మరియు H.J. Eysenck మూర్తిమత్వ లక్షణాంశ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతం ప్రకారం మూర్తిమత్వం అనేక లక్షణాల సముదాయంగా

చూడబడుతుంది. ఈ లక్షణాలు వ్యక్తిలో దాదాపు స్థిరంగా వుంటాయి. విస్తృత సానుకుల ముగింపు నుండి తీవ్ర ప్రతికూల ముగింపు వరకు మూర్తిమత్వం లక్షణాంశాలు నిరంతరంగా పరిమాణాత్మకంగా మాపనం చేయబడతాయి.

లక్షణాంశ సిద్ధాంత కర్తలు (Trait theorists) ప్రకారం మానవ మూర్తిమత్వం యొక్క స్థిరమైన, విలక్షణమైన/విభిన్నమైన, కొన్ని ప్రాథమిక లక్షణాలను మనం లోపల బంధించినట్లయితే, దానిని వివరించే సమస్యమరింత సరళంగా మారాలి. సిద్ధాంత కర్తలు తక్షణమే పరిశీలించగల లక్షణాలు, ఏవైతే 'లోతైన' మూల/ప్రధాన మూర్తిమత్వానికి (core personality) దగ్గరగా వుంటాయో వాటిని గుర్తించి తరచుగా వేరుచేయగలుగుతారు. లక్షణాంశ సిద్ధాంతాల యొక్క విధానాలలో ఒకటి, తక్షణమే పరిశీలించగల లక్షణాలను ఉపరితల లక్షణాలని (surface traits) మరియు లోతైన వానిని మూల/ఆధార లక్షణాల (source traits)ని వివరిస్తుంది.

**12 ప్రాథమిక లక్షణాంశాలు** (Twelve Basic Traits)

| | |
|---|---|
| 1. సైక్లోథైమియా (cyclothymia)<br>భావోద్వేగ వ్యక్తీకరణ (emotionally expressive)<br>స్పష్టంగా/ధారాళంగా/నిష్కపటంగా (frank)<br>నెమ్మది/నిశ్శబ్ధంగా/ప్రశాంతంగా (placid) | (Vs)షైజోథైమియా (schizothymia)<br>(ప్రాథమిక మతిభ్రంశం),<br>పెదవి విప్పని<br>(closed mouthed) (reserved))<br>ఆత్రుత (anxious) |
| 2. సాధారణ మానసిక సామర్థ్యం<br>(general mental capacity)<br>తెలివైన (intelligent)<br>చురుకైన (smart)<br>ప్రతిపాదనాత్మకం - నొక్కిచెప్పు/ దృఢమైన<br>(assertive) | (Vs)మానసిక లోపం (mental defect)<br>ప్రజ్ఞాశూన్యత (un intelligent)<br>నిస్తేజమైన (dull)<br>లొంగిపోవు (submissine) |
| 3. ఆవేశ స్థిరత్వం/ బావోద్వేగ స్థిరత్వం గలవారు<br>నాడీ రుగ్మతా లక్షణాలు లేకపోవడం<br>(Free of neurotic symptoms)<br>జీవన శైలిగురించి వాస్తవికత | (Vs) నాడీరుగ్మ సంబంధ ఉద్వేగ స్వభావం<br>నరాల భావోద్వేగం (Variety of<br>neurotic symptoms)<br>వివిధ రకాలైన మనస్థాప లక్షణాలు తప్పిం<br>చుకోవడం అపలపక్వత (immature)<br>తప్పించుకునే స్వభావం (evasive) |
| 4. ప్రాబల్యం/అధిపత్యం<br>వహించు (Dominance)<br>స్వయంప్రతిపాదన | అణకువ విధేయతగల<br>(Submissive)<br>లొంగిపోయే లక్షణం గల |

| | |
|---|---|
| స్వీయ - దృఢమైన (Self-assertive)<br>నొక్కిచెప్పు స్వభావం<br>నమ్మకమైన (confident)<br>దూకుడు స్వభావంగల (Aggressive) | లొంగిపోవు స్వభావం ( Submissive)<br>ఖచ్చితంకాని (unsure)<br>ఆత్మసంతృప్తి (complacent) |
| 5. సర్‌జన్సీ (Surgency)<br>హృదయపూర్వకమైన/ఉల్లాసకరమైన<br>ఆనందకరమైన (Cheerful)<br>సంతోషకరమైన (joyous)<br>హాస్యభరితమైన (humorous)<br>పరిహాసం (Witty) | (Vs) డిసర్జన్సీ (Desurgency)<br>నిరుత్సాహం, అణగారిన (Depressed)<br>నిరాశావాది (pessimistic)<br>నిస్తేజమైన (dull) మాంధ్యత |
| 6. అనుకూల స్వభావంగల<br>(Positive Character)<br>యథేచ్ఛ నడవడిక<br>కాపాడుకొను/భద్రపరచు (Preserving)<br>ప్రజల పట్ల శ్రద్ధవహించు (attentive to<br>people) మనుషులను గమనించడం | (Vs) పరాధీన శీలత/ఇతరులపై<br>ఆధారపడే స్వభావం<br>(Dependent Character)<br>చంచలమైన స్వభావం (Fickle)<br>సామాజిక కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం<br>(neglectful of social chores)<br>సాంఘీక మర్యాదలు అతిక్రమించడం |
| 7. సాహసోపేతమైన (Cyclothymia)<br>(Adventurous Cyclothymia)<br>ప్రజలను కలవడానికి ఇష్టపడతారు<br>(భిన్నలింగ) వ్యతిరేక లింగంపై బలమైన/<br>ఎక్కువ ఆసక్తి<br>(strong interest in opposite sex) | (Vs)వెనకంజవేసే/<br>(Withdrawn Schizothyomia)<br>సిగ్గుపడడం (Shy)/బిడియం<br>వ్యతిరేకలింగంపై తక్కువ ఆసక్తి/<br>అనాసక్తత<br>(little interest in oppositesex) |
| 8. సున్నితమైన (Sensitive)<br>భావోద్వేగంపై ఆధారపడు<br>(Emotionally dependent)<br>పరిపక్వమైన (Mature)<br>ఇతరులతో కలిసివుండే తత్వంగల<br>(gregarious) శ్రద్ధను కోరే స్వభావం | (Vs)పరిపక్వతగల (Mature)<br>గంభీరత/కఠినమైన (Tough)<br><br>స్వతంత్ర మనస్సు గల్గినట్లు నటించు<br>(Posed Independent mind)<br>స్వయం ప్రతిపత్తిగల/ఆత్మ సంతుష్టి<br>(Self-sufficient) |

| | |
|---|---|
| 9. సామాజికమైన సంస్కారం పొందిన మనసుగల (Socialised, Cultured Mind) మెరుగు పెట్టబడిన (Polished) భరోసాగల (poised) కూర్చిన (composed) అంతరదృష్టిగల (introspective) సున్నితమైన (sensitive) | (Vs)మొటుతనం/ అసహ్యకరమైన పద్ధతులుగల (Boorishness) ఇబ్బందికరమైన/చేతకాని (Awkward) సామాజికంగా వికృతమైన వికృతమైన (socially clumsy) (crude) మోటుగా వుండడం |
| 10.నమ్మకంగల (Trustful) సైక్లోధైమియా నమ్మకమైన (Trustful) అవగాహన కలిగిన (understanding) విజ్ఞత ఉండడం | (Vs)సంభ్రాంతి మనోవిక్షిప్తి (Parancis) అనుమానస్పదమైన (Suspicious) ఈర్ష్య/అసూయగల (jealous) |
| 11.'బొహీమియా' రకం నిర్లక్ష్యం ఆందోళన లేని (Unconcernedness) సాంప్రదాయ బద్దంగా లేని (Uncoventional) /అసాధారణమైన/వికారమైన (eccentric) నిలకడలేని (fitful) చంచలమైన మూర్ఛ/ఈడ్చురోగంకు సంబంధించిన పరాజయాలు (hysterical upsets)/ తారుమారు ప్రవర్తన | (Vs)సాంప్రదాయబద్ధమైన (Conventional Practically) వ్యవహారసరళి సాంప్రదాయకమైన భావోద్వేగం లేని (Unemotional) |
| 12. ఆడంబరంగల (Sophistication) తార్కిక ఆలోచనగల మనసు (Logical mind) శాంతం/చల్లని/నిర్మలమైన (cool) ఒంటరితనం/దీనికి దూరంగా/వేరుగా (aloof) | (Vs) సరళత్వం/ నిరాడంబరత (Simplicity) మానసిక/ఆవేశాల మిశ్రమం గల మనసు/ (Sentimental mind) భావావృత్తిగల మనసు ప్రజలపై శద్దగల/మనషులపై అవధానం ఉంచడం (attentive to people) |

## 3.4.2 మూర్తిమత్వం - మనోవిశ్లేషణా సిద్ధాంతాలు

**(Psycho analytic theories of personality)**

### (a) సిగ్మండ్ యొక్క మూర్తిమత్వ సిద్ధాంతం

సిగ్మండ్ ఫ్రాయిడ్ (1856-1939) మనో విశ్లేషణ సిద్ధాంతానికి మూల పురుషుడు మానవుని ప్రవర్తనలు రెండు సహజాతములు ముఖ్యంగా రూపొందిస్తాయి అని ఫ్రాయిడ్ భావన. ఆత్మరక్షణ

(Eros), మృత్యువు (tanalas) అవిగాక మానసిక శక్తి కామేచ్ఛ లేదా జీవన వాంఛ (libido)కు కారణం అని తెలిపారు. అతని మానసిక విశ్లేషణ సిద్ధాంతం గతిశీలకమైంది/క్రియాశీలకమైనదిగా మరియు ఊహల ఆధారంగా మూర్తిమత్వంను విశ్లేషించబడుతుంది. మూర్తిమత్వ వికాసం సంఘర్షణలు (conflicts) మరియు సంఘటనలు (events) ద్వారా నిశ్చయించబడుతుంది. అది ఎక్కువగా అపస్మారకంగా (unconscious)/ స్మృతి తప్పిన స్వభావం కలిగి, లోతైన అధ్యయనం ద్వారా మాత్రమే అవగాహన చేసుకోగలమని భావించవచ్చు.

ఫ్రాయిడ్ మూర్తిమత్వ గతిశీలత ఈద్ (అచిత్తు) (Id), ఈగో (అహం) (Ego) మరియు సూపర్ ఆధ్యహం ఈగో (super Ego) అనే భావనలతో నిర్మించబడుతుందని తెలిపాడు మూర్తిమత్వంలోని ఈ గతిశీలక అంశాలు ప్రతి ఒక్కటి ఇతర రెండింటికి సంబంధాన్ని కలిగి ఉంటాయి. మూర్తిమత్వం Id (అచిత్తు), Ego (అహం), super Ego (ఆధ్యహం) కలిగిన 3 టయిర్ విధానం.

Id అనేది పూర్తిగా అపస్మారమైనది (unconscious) Ego పాక్షికంగా స్పృహ కలిగినది (conscious) మరియు super Ego పూర్తిగా స్పృహ కలిగినదిగా వుంటుంది.

Id మూర్తి మత్వం యొక్క ప్రాథమిక అంశం అచిత్తును (Id) జీవ సంబంధ ప్రేరకాల యొక్క ప్రేరకాలను తృప్తిపరచే 'సహజాత' ప్రతిచర్యల యొక్క ఒక రకమైన ఉగ్రాణం (store house)గా భావించాడు మనో విశ్లేషణ సిద్ధాంతం ప్రకారం లైంగిక విధ్వంసాత్మక (destructive) అంతర్నోదాలు (urges) ముఖ్యప్రేరకాలు లేదా 'సహజాత' ఉత్సుకతలు (instinctive drives), ఈ ప్రేరకాల శక్తిని కాముకత లేదా లిబిడో (libido) అంటారు. స్వేచ్ఛగా వదిలి వేస్తే, అచిత్తు శక్తి లేదా కాముకత (libido), జీవివాస్త వికతలతోగాని, ఏవిధమైన నీతి నియమాలతో గాని సంబంధం లేకుండా ప్రాతిపదిక ప్రేరకాలను (basic motives) తృప్తిపరుస్తుంది Id నైతికమైనది. ఇది ఎటువంటి విలువల భావాన్ని కలిగి వుండదు, మంచి చెడు మధ్య తేడాను ఇది గుర్తించలేదు. ఇది ఆనందం సూత్రం (pleasure principle)పై అధిపత్యం కలిగి ఉంటుంది. Id ప్రక్రియలు అపస్మారక స్థితిలో ఉంటాయి. Id అనేది మూర్తిమత్వంలో స్పృహ లేని (unconcious) లక్షణం కలిగి ఉంటుంది.

**కాముకత మరియు శిశులైంగికత (Libido & Infantile sexuality)**

అచిత్తు (Id) నిర్మాణంలో కాముకత (libido) ఒక భాగం ఇది పూర్తిగా లైంగిక కార్యకలాపం నుండి తృప్తిని/సంతోషాన్ని కోరుకుంటుంది. లైంగిక సంతృప్తి ఇతర తృప్తిలను పోలి వుండి, వ్యక్తి యొక్క సాధారణ అవసరంగా పరిగణించబడుతుంది. ఫ్రాయిడ్ దీనిని జీవి యొక్క అవసరంగా భావించాడు. కాముకత ఎల్లపుడు జీవులలో మరియు శిశువులో కూడా వుంటుందని ఫ్రాయిడ్ నొక్కి చెప్పాడు ప్రతి శిశువు సహజంగా నిర్ణయించిన లైంగిక ప్రేరేపణతో పుడతాని తెలిపాడు. కాముకత (libido)ను ఈ క్రింది దశల ద్వారా వికాసం/ఉద్దీపన (stimulate) చేయవచ్చు.

1. **మౌఖిక దశ (oral stage) :** జీవితంలో మొదటి సంవత్సరం అధిక భాగం మౌఖిక దశలో గడిచిపోతుంది. (పుట్టిన దగ్గరి నుండి రెండు సంవత్సరంల వరకు) ఈ దశలో శిశువు

పెదవులను పీల్చుకోవడం ద్వారా, స్తన్యాన్ని తాగడం మొదలైన నోటి సంబంధమైన ఇతర కార్యాల ద్వారా సంతృప్తిని పొందుతాడు.

2. **ఆసన దశ (Anal zone) :** రెండు నుండి మూడు సంవత్సరాల వయసులో ఆసన దశ అతి ప్రాముఖ్యమై వుంటుంది. తల్లిదండ్రులు శిశువుకు నేర్పే మల విసర్జన అలవాట్లచేత, వాటికి సంబంధించిన 'అల్లరి' ప్రవర్తనను అణచడం ద్వారాను అత్యధికంగా ఆసన కార్యాలలో ఎక్కువ అవధానం చూపుతాడు.

3. **జననాంగ దశ (Genital zone or phallic stage) :** మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు, శిశువు తన జననాంగాలను తాకడం వల్ల తృప్తిని పొందుతాడు

4. **గుప్తదశ (Lateney period)**

   6 నుండి దాదాపు 13 సంవత్సరాల వరకు, ఈ దశలో ఆరు సంవత్సరాల నుంచి యవనారంభం వరకు ప్రధానమైన కొత్త మానసిక తంత్రాలు వృద్ధి చెందవు. ఆ దశలో పూర్వ జననాంగదశలలో వ్యాకులతను కలిగించే సంఘర్షణల నుంచి వ్యక్తి రక్షించడానికి వృద్ధి చెందిన రక్షణోపాయాలను విస్తృతపరచి బలపరచడం జరుగుతుంది. సామాజిక/సమాజంలోని ఒత్తిడుల వల్ల లైంగికతకు దూరంగా వుండడం జరుగుతుంది.

5. **స్థిరీభవన దశ (fixation stage)**

   ఈ కౌమార దశలో (Adole scence stage) స్వలింగ (homosexual) భిన్నలింగ వ్యక్తులు (hetero sexual) పై ఆసక్తి అభివృద్ధి చెందుతుంది.

   ఫ్రాయిడ్, తన రోగులలో ఎక్కువ మంది లైంగిక అణచివేత (sex- repression) తో భాదపడుతున్నారని కనుగొన్నాడు. అయితే సెక్స్‌లో తృప్తిలేకపోవడం. లైంగిక కోరికలలో పరిమితి, సమీకృత మూర్తిమత్య వికాసంలో దోహదపడుతుంది.

**(b) అల్‌ఫ్రెడ్ ఆడ్లర్ (1870 – 1937)**

ఆడ్లర్ ప్రకారం స్వీయ ప్రకటన (self - assertion) లైంగిక ప్రేరణ (sex impulse) కంటే ప్రధానమైనది. అల్‌ఫ్రెడ్ ఆడ్లర్ సిద్ధాంతం, ఫ్రాయిడ్ ఎక్కువగా కేంద్రీకరించిన జీవసంబంధమైన ఉత్సుకతలకు ముఖ్యంగా లైంగికత/శృంగార పాత్రను తగ్గించింది. ప్రతివ్యక్తి ఒక ప్రత్యేక శైలిని అభివృద్ధి చేయడానికి కృషిచేస్తాడని, దానిలో లైంగిక విహారం (sexual drive) చిన్న పాత్రను పోషిస్తుందని ఆడ్లర్ భావించాడు మనం అధికారంకోసం కృషిచేస్తాం కాబట్టే ఎప్పుడు మన ఆకాంక్షలకు ఎంత దూరంగా వున్నామో, మనలో ఏ విధంగా న్యూనత్వం (inferiority) ఉందో తెలుసుకుంటామని ఆడ్లర్ వాదన. ఇది ఆరోగ్యకరం, ఎందుకంటే ఒక విషయం తర్వాత ఇంకొక దానిని గురించి మనం దర్భలత్వమని భావించడం చేతనే మనకు 'పని చేయడానికి' అనేక విషయాలు సమకూరుతాయి. మనం ఎపుడూ మన న్యూనతలను అధిగమించడానికి కృషిచేస్తూ వుంటాం. కాని వ్యక్తితన యొక్క దుర్బలత్వాన్ని అధిగమించడానికి అశక్తుడైనపుడు లేదా మరే కారణంచేతనైనా ఏదైనా ప్రత్యేక న్యూనతకు

అధిక ప్రాముఖ్యాన్ని ఇచ్చినపుడు ఆత్మ న్యూనతాంశకత అభివృద్ధి చెందుతుంది. అంటే ఈ న్యూనత అనే భావన అసంపూర్ణమైన భావం నుండి ప్రారంభమై అధిక స్థాయి అభివృద్ధి కోసం పోరాడడానికి సహాయపడుతుంది. దీనికి మనం ఒక ఉదాహరణను చూద్దాం Demosthenes ను ఎవరైతే శిశు వుగా బంధించారోకాని, ప్రపంచంలోని గొప్ప ప్రసంగికులలో (orator) ఒకరయ్యారు. అదే విధంగా అమెరికా అధ్యక్షుడు రూస్‌వెల్ట్ (Thoerdor Roasevett)యవ్వనంలో బలహీనంగా వుండేవాడు. కాని తర్వాత క్రమబద్ధమైన వ్యాయామం ద్వారా, భౌతికంగా బలంగా మారాడు. ఇలా అనేక సందర్భాలలో పరిహారం కారణంగా మనుషులు తాము స్వతహాగా న్యూనత పొందిన రంగాలలో చివరకు శ్రేష్ఠులవుతారు.

ఒక వ్యక్తి, అధిపత్య భావన సాధించడానికి, తక్కువగా వున్న అతని భావనను అధిగమించడానికి ఒక వ్యక్తి యొక్క ప్రవర్తన, అతని జీవనశైలి ద్వారా తెలుస్తుంది. ఒక వ్యక్తి ఉన్నతస్థాయికి ఎదగడానికి వివిధ మార్గాలున్నాయి. ఒక వ్యక్తి యొక్క జీవనశైలి సూత్రం, మూర్తిమత్వం విధులను గూర్చి తెలుపుతుంది. జీవనశైలి రెండు అంశాలచే రూపొందించబడుతుంది. అవి అంతర్గత శక్తి (inner self) మరియు పరిసరాలలోని శక్తులు. జీవిత ప్రారంభదశలోని అనుభవాలు, ఒక వ్యక్తి యొక్క జీవనశైలిపై గొప్ప ప్రభావాన్ని కల్గివుంటాయి. ప్రతి శక్తి తన వారసత్వం నుండి స్వీయ నిర్మాణాన్ని (self structure) సృష్టిస్తాడు మరియు impressions ను పరిసరాల నుండి పొందుతాడని ఆడ్లర్ నమ్మాడు. జీవన శైలి యాంత్రికమైన దయినప్పటికి, సృజనాత్మకత, ఆవిష్కరించే తత్వం మరియు ముందు ఉనికిలో లేనిది ఏదో తెలుపుతుందని ఆడ్లర్ తెలిపాడు. స్వీయ సృజనాత్మకత జీవితానికి అర్థాన్నిస్తుందని, ఇది పెంపకం ద్వారా ప్రభావితమవుతుందని, మరియు ఇది సామాజిక సంఘర్షణ ప్రభావమని నొక్కిచెప్పాడు. ఇతరుల సంక్షేమం/శ్రేయస్సు కొరకు పనిచేయడం, ఒకరి బలహీనతలను (weaknenes) మరియు న్యూనత (inferiority) భావనలను భర్తీ చేస్తుందని, ఇదే ఉన్నత భావాలను వ్యక్త పరచడానికి దోహదపడుతుందని తెలిపాడు.

### (c) కారల్‌జంగ్ (Carl Jung) (1875 – 1961)

మూర్తిమత్వాన్ని కారల్‌జంగ్ మనరోజు వారీ సంభాషణలలో భాగంగా మారిన అంతర్ముఖ (introversion), బహిర్ముఖ (extroversion) భావనలుగా భావించాడు. జంగ్ ప్రకారం, మానసిక కార్యకలాపాలు 4 ప్రాబల్యం కల రూపాలను కలిగి ఉంటాయి. అవి గ్రహించుట (sensation), ఆలోచన (thinking), అంతర్దృష్టి (intuition) మరియు భావన (feeling), ఆలోచన మరియు భావన రెండు వ్యతిరేక ధ్రువాలు. ఈ రెండు ధోరణులు ఎల్లపుడు ఒకేసమయంలో వ్యక్తిలో ఉంటాయి. ఒక అతని/ఆమె ప్రాబల్య మానసిక కార్యకలాపం (donminant mental activity) ఆలోచన అయితే ఆ వ్యక్తి యొక్క అపస్మారక స్థితి (unconsciomnen) భావన (feeling) వైపు ఉంటుంది. అదే విధంగా గ్రహించడం (sensing) మరియు (intuition) అంతర్దృష్టి కూడా వ్యతిరేకమైనవి. ఈ రెండూ కూడా ఒక వ్యక్తిలో ఒకే సమయంలో పనిచేస్తూ ఉంటాయి.

**బహిర్వర్తనులు (Extroverts) మరియు అంతర్వర్తనలు (introverts) యొక్క సాధారణ లక్షణాలు :**

| **బహిర్వర్తనులు (Extroverts)** | **అంతర్వర్తనులు (introverts)** |
|---|---|
| • ప్రసంగం (భాషణ)లో నిష్ణాతులు (మాటకారులు) | ప్రసంగం (భాషణ)కంటే రాయడంలో ప్రతిభ కలవారు. |
| • చింతల నుండి (worries) దూరంగా ఉంటారు. | చింతిస్తారు (inclined to worry) |
| • ఇతరులతో కలిసి పనిచేయడానికి ఇష్టపడతారు | ఒంటరిగా పనిచేయడానికి ఇష్టపడతారు. |
| • స్నేహ పూర్వకంగా వుంటారు. ఇతరులతో కలిసిమెలసి ఉంటారు. | రిజర్వ్‌డ్‌గా ఉంటారు. ఇతరులతో కలిసి మెలసి ఉండలేరు. |
| • సులభంగా అసహనానికి గురికారు. | సులభంగా అసహనానికి (embarrased) గురిఅవుతారు. |
| • వ్యాయామ క్రీడలు (athletics) అంటే ఆసక్తి చూపుతారు | పుస్తకాలు మ్యాగ్జిన్స్ అంటే ఆసక్తి ఎక్కువ |
| • లక్ష్యం దత్తాంశంపై ఆధారపడుతుంది/ ప్రభావితమవుతుంది. | విషయాత్మక/ఆత్మాభిమాన భావన (subjective) ద్వారా ప్రభావితమవుతుంది. |
| • అనువైన విధంగా మరియు అనువర్తన కలిగి యోగ్యమైన వారుగా వుంటారు. | అనువైన వారుగా వుండరు. |
| • రోగాలపట్ల, వ్యక్తిగత విషయాలపట్ల నిర్లక్ష్యం వహిస్తారు | వీటి గురించి జాగ్రత్త పడతారు. |
| • దూకుడు స్వభావం కలిగి ఉంటారు (aggrssive) | లొంగిపోయే స్వభావం కల్గి ఉంటారు. (submissive) |
| • మనస్సాక్షి లేని వారు (unscruplous) | వంచన గలవారు (scruplous) |
| జనాదరణ గలవారు | జనాదరణ పొందలేరు |

వ్యక్తులు అన్ని సమయాలలో ఒకే రకంగా వుండరు. ఒక సమయంలో అంతర్వర్తనులుగా, మరొక సమయంలో బహిర్వర్తనులుగా ఉండవచ్చు. చాలా మంది వ్యక్తులు బహిర్వర్తనులు మరియు అంతర్వర్తనుల (రెండింటి) లక్షణాలను ప్రదర్శిస్తారు. ఇలాంటి వారిని (ambiverts) ఉభయ వర్తనులుగా వర్గీకరించారు. అధికశాతం వ్యక్తులు ఈ వర్గానికి చెందినవారు.

సహజంగానే, ఎక్కడైతే చాలా విరుద్ధమైన, వైవిధ్యమైన ధోరణులు పనిచేస్తాయో, అక్కడ ఒకవైపు అభివృద్ధి చెందే గొప్ప ప్రమాదం పొంచి వుంటుందన్నమాట. ఒక వ్యక్తి యొక్క మూర్తిమత్వం అంశం

నోట్స్

ఏమిటంటే అది ప్రాబల్యం (donminant) చెందుతూ వుంటుంది. అంతేకాకుండా ఇతర లక్షణాలను పూర్తిగా కప్పివేస్తుంది. పూర్తి మూర్తిమత్వం మూడు అంశాలను కలిగి వుంటుందని, అవి చేతన అహం (conscious ego), వ్యక్తిగత స్పృహ లేకపోవడం (personnel unconscious) మరియు సామూహిక స్పృహ (collective unconscious)లేకపోవడం అని కారల్‌జంగ్ నమ్మకం

**(i) చేతన అహం (Conscious Ego) :**

'నేను' అనే భావన ప్రతి జీవిలోను వుంటుంది. ఈ భావనలో అన్ని మానసిక శక్తులు వుంటాయి. వాస్తవానికి ఇది ఒక ఆలోచన, భావన, జ్ఞాపకశక్తికి సంబంధించిన చేతన అహం అంశాలను కల్గి ఉంటుంది.

**(ii) స్వీయ అచేతనత్వం (Personnel Unconsciousnes) :**

ఇది ఒక వ్యక్తిని అచైతన్యం కలిగించే మరియు అణచివేసే అనుభవాలను కలిగి, అచేతనకు అందుబాటులో వుంటాయి. ఇది వ్యక్తి యొక్క సామాజిక వాతావరణంలో వున్న అనుభవాలను కూడా కలిగి ఉంటుంది.

**(iii) అచేతన మనస్సు సమ్మేళనం (Collective unconsciousness) :**

ఇది పురాతనమైనది అచేతన మనస్సు సమ్మేళనం. దీనిలో చేతన మనస్సుకు అందని పలువిషయాలు వుంటాయి. ఇది అన్ని వ్యవస్థలు ఉద్భవించే ఒక రిజర్వాయర్ వంటిది.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

ఏవేని రెండు మూర్తిమత్వ సిద్ధాంతాలను తెలిపి వివరించండి

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 3.5 మూర్తిమత్వ వికాసం (Development of Personality)

ఈ భాగంలో మూర్తి మత్వంలోని విభిన్న అంశాలైన స్వీయ భావన (self concept) , ప్రేరణ (motivation), వైఖరులు (attitudes) మరియు విలువలు (values)

### 3.5.1 స్వీయ భావన (Self concept)

ఒక వ్యక్తి యొక్క మూర్తిమత్వ వికాసం తన గురించి తనకు గల అభిప్రాయంపై ఆధారపడి ఉంటుంది. సానుకూల స్వీయ భావన (positive self concept) యొక్క ఆవిర్భావం, బాగా అభివృద్ధి చెందిన మూర్తిమత్వానికి దారితీస్తుంది. అందువల్ల పిల్లలలో సామాజికంగా కోరుకునే (socially

desirable) సానుకూల స్వీయ భావన అభివృద్ధిని పిల్లలు ప్రారంభం నుండే అభ్యసించే విధంగా తయారుచేయాలి. పిల్లల అవగాహన లేదా అతని/ఆమె స్వీయ అభిప్రాయాన్ని స్వీయభావన అని అంటారు.

ఈ క్రింది చిత్రాన్ని (figure) చూడండి.




అతను/ఆమె జీవించే పర్యావరణం యొక్క భాగమే, అతని/ఆమె స్వీయ దృగ్విషయం (phenomenal self)గా పిలువబడుతుంది.

**స్వీయ భావన అంటే ఒక వ్యక్తి తన గురించి తాను తెలుసుకోవడం**

అప్పుడే పుట్టిన శిశువు (new born infant)కు ప్రపంచం గందరగోళపరచే ద్రవ్యరాశి (confused mass)గా కనిపిస్తుంది. ఆమె/అతను పెరుగుతుంటే, భేదాలను తెలుసుకోవడం ప్రారంభిస్తుంది. అతను/ఆమె తెలుసుకున్న/గ్రహించిన ప్రపంచానికి స్పందిస్తుంది. పరిపక్వతతో (maturity) తనకుతాను మారాలనే అవగాహన కలుగుతుంది. అవగాహన మార్పుతో ప్రవర్తన కూడా మారుతుంది. పొగడడం (praise), నిందించడం (balme), బహుమతులు (rewards) మరియు శిక్షలు (punishments) మరియు ఉపాధ్యాయుని మూర్తిమత్వం, పిల్లల స్వీయ భావనను ప్రభావితం చేస్తాయి. గొప్ప వ్యక్తుల జీవితాలు, సానుకూల స్వీయభావనను (positive self concept) అభివృద్ధి చేయడానికి ప్రేరణను అందిస్తాయి. అందువల్ల విద్యార్థులను గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయమని కోరడం జరుగుతుంది. అందువల్ల విద్యార్థులు వాస్తవిక లక్ష్యాలను ఏర్పరచుకోవడానికి ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలి. వారు వాటిని చేరుకోవడానికి, సాధించడానికి అనువుగా వుంటాయి. అవాస్తవ లక్ష్యాలను (unrealistic goals) ఏర్పరచుకోవడం, నిరాశ, నిస్పృహలకు (frustration & despair) దారిస్తుంది.

## 3.5.2 ప్రేరణ (Motivation)

ఒక వ్యక్తిని ప్రత్యేకమైన పనిని చేయడానికి పురిగొల్పే ప్రక్రియనే 'ప్రేరణ' లేదా 'ఉన్ముఖీకరణం' అంటారు. (motivation) ప్రేరణ అనే ఆంగ్లపదం లాటిన్ పదమైన 'movere' నుండి ఉద్భవించింది. movere అంటే 'కదలిక' లేదా 'చలనం' అని అర్థం వ్యక్తిలో కదలిక లేదా చలనం కలుగజేసి, వ్యక్తిని ఒక చర్యకు పూనుకునేటట్లు ప్రేరేపించే శక్తినే 'ప్రేరణ' అంటారు. 'ఒకటి లేదా మరిన్ని ప్రభావాలను ఉత్పత్తి చేయడానికి ప్రవర్తించే ధోరణిని' ప్రేరణ సూచిస్తుంది. ప్రేరణ అనేది ఉత్సుకత (arouse), నిలకడ (sustain) మరియు కార్యకలాపాలను (activities) నియంత్రించే ప్రక్రియ.

**తరగతిగది ప్రేరణ - వివిధ పద్ధతులు** (classroom motivation - Different Techniques) తరగతిగది అభ్యసనలో విద్యార్థులందరు ఉపాధ్యాయుని నుండి నిరంతరం ప్రేరణ పొందాల్సిన అవసరం వుంది. తద్వారా వారి ప్రతిభను సరియైన విదానంలో ప్రేరణాభివృద్ధికి వాడుకోవచ్చు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి వ్యక్తిత్వ నమూనాల ప్రకారం, సామాజిక ఆర్థిక నేపథ్యంతో విభిన్న అవసరాలను కలిగి ఉంటారు. ఉపాధ్యాయులు వారి కొరకు ప్రేరణా పద్ధతులను మార్చుకుంటూ, వాటిని ఔచిత్యంతో (judiciously) వినియోగించుకోవాలి. మరోమాటలో చెప్పాలంటే మొదట ప్రతి విద్యార్థి తన లక్ష్యాల సాధనకు కృషిచేయవలసి ఉంటుంది. రెండవదిగా లక్ష్యాలు (goals) ప్రతి విద్యార్థి పరిధిలో వుండి, సాధించేవిగా ఉండాలి. మూడవదిగా అతడు తన లక్ష్యాలను సాధించగలుగుతున్నాడా లేదా, ఎలా వెనకబడి వున్నాడో తెలుసుకోగలగాలి. నాల్గవదిగా ఉపాధ్యాయుడు ఖచ్చితంగా, కఠినంగా ఒకే ప్రేరణ విధానానికి కట్టుబడి ఉండకుండా అన్ని పద్ధతులను, న్యాయపరంగా, శాస్త్రీయంగా ఉపయోగించాలి.

**1. ఆకర్షణీయమైన భౌతిక మరియు పర్యావరణ పరిస్థితులు (Attractive physical and environmental conditions)**

అన్నిటికన్నా ముందుగా ఉపాధ్యాయుడు తరగతి గది భౌతిక పరిస్థితులను చూసుకోవాలి. తరగతిలో, చుట్టుపక్కలా ఎటువంటి అవాంతర/పరధ్యాన కారకాలు లేకుండా చూడాలి. శబ్దం, అధిక కాంతి (strong light), కొన్ని అవసరంలేని/అవాంఛనీయ దృశ్యాలు (undersirable scences) తరచుగా విద్యార్థుల ఆసక్తిని, దృష్టిని మళ్ళిస్తాయి. అసాధారణ ఉష్ణోగ్రత కూడా ఒక అవాంతర/పరద్యాన్న కారకం. విసుగు మార్పును సృష్టిస్తుంది. తరగతిగదులు సరియైన వెంటిలేషన్ కలిగి, విద్యార్థులకు ఆసక్తిని కలిగించేలా అలంకరించబడి ఉండాలి. పాఠశాల ఆవరణలో పూల మొక్కలను పెంచాలి, తగినంత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి.

**2. అంతర్లీన (ప్రచోదనాలు) ప్రేరణలు (sublimitation of innate impulses)**

చాలా మంది చిన్న పిల్లల ప్రవర్తన, వారి అంతర్లీన ప్రేరణలచే (innate impulses) నిర్దేశించబడతాయి. పిల్లలు సహజంగానే తెలుసుకోవాలనే ఆసక్తితో వుంటారు. అనేక పనులు చేయడానికి ఇష్టపడతారు. ప్రతికొత్త, వింత విషయాలు వారిని ఆకర్షిస్తాయి. ఒక సమర్థవంతమైన ఉపాధ్యాయుడు విద్యార్థులలో తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రేరేపిస్తారు. అతను ఎల్లప్పుడు కొంత, వింత అంశ ప్రదర్శనతో తన పాఠాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా పిల్లలు కూడా నూతన అంశాలను అవగాహన చేసుకోవడానికి ఇష్టపడతారు. ఉపాధ్యాయుడు పిల్లలను సృజనాత్మకంగా నిర్మాణాత్మకంగా అభ్యసించడంలో ప్రోత్సహిస్తారు.

**3. ఉపాధ్యాయుల యొక్క ఉద్దీపనలలో వైవిధ్యం (Stimulus variation by the teacher)**

సాధారణంగా పిల్లలు ఒకే విధమైన పనిని ఎక్కువ కాలం చేయుటకు ఇష్టపడరని గమనించడం జరిగింది. ఉపాధ్యాయుడు తరగతిలో వినియోగించే వివిధ రకాల ఉద్దీపనలపై బోధన - అభ్యసన ప్రక్రియ యొక్క ప్రభావం ఆధారపడి ఉంటుంది. తరగతిగదిలో సాధారణ ఉపాధ్యాయుని ప్రవర్తనలు

కొన్ని వైవిధ్యంగా వుంటాయి. అవి :

(i) ఉపాధ్యాయుని కదిలికలు (teacher movement)

(ii) ఉపాధ్యాయుని ఇంగితాలు (సంజ్ఞలు) (teacher gestures)

(iii) భాషణ విధానంలో మార్పులు (changes in speach pattern)

(iv) ఇంద్రియ/జ్ఞాన/సంవేదన దృష్టిలో మార్పులు (changes in sensing focus)

(v) భంగిమలలో మార్పులు (changes in postures)

**4. పునర్బలనం (reinforcement)**

పొగడడం మరియు నిందించడం (praise & blame) వీటిని ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

(a) అనుకూల శాబ్దిక పునర్బలనం (positive verbal reinforcement)

విద్యార్థి సరియైన సమాధానం ఇచ్చిన తర్వాత ఉపాధ్యాయుడు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శాబ్దికంగా good, excellent, fair, correct మొదలైన పదాలతో స్పందిస్తాడు.

(b) అనుకూల అశాబ్దిక పునర్బలనం (positive non-verbal rein forcement)

- తల ఊపడం, సమ్మతి తెల్పడం (nods) మరియు చిరునవ్వు నవ్వడం (smiles )
- ఉపాధ్యాయుని స్నేహ పూర్వక కదలికలు (friendly movements)
- ఉపాధ్యాయుని యొక్క స్నేహపూర్వక చూపులు
- విద్యార్థుల స్పందనలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయడం మొదలైనవి ఉంటాయి.

(c) ప్రతికూల అశాబ్దిక (negative non - verbal)

ఇందులో సంజ్ఞలు, ఇంగితాలు (sneering) కోపంతో ఉండడం, చికాకు/అసహనంను ప్రదర్శించడం, హేళన చేయడం దురుసుగా వుండడం మొదలైనవి.

(d) ప్రతికూల శాబ్దిక (negative verbal)

దీనిలో (no, wrong, no good, poor, of course not, poor) లాంటి మాటలు వాడడం జరుగుతుంది. ఇవి పునర్బలనంను ఇవ్వవు.

**5. బహిర్గత అభ్యసన బహుమతులు (ప్రతిఫలం) - దండనలు (Extrinsic learning rewards and punishment)**

బహుమతులు, శిక్షలు ఇచ్చే ప్రక్రియలను, పునర్బలనం కలిగించే చర్యలుగా పిలువబడతాయి. వస్తువులు (materials) లేదా గుర్తుండేవి లాంఛన ప్రాయమైన మరియు మానసిక సంబంధమైన

నోట్స్

బహుమతులు సంతృప్తినిస్తాయి. పిల్లల భద్రతను సంతృప్తి పరచేవి, అవసరాలు ప్రోత్సాహకాలుగా పనిచేస్తాయి విలువైన వస్తువు బహుమతులు నిరుపేద పిల్లలకు ఉత్తమంగా పనిచేస్తాయి. సంపన్న కుటుంబాల (rich) పిల్లలకు లాంచన ప్రాయమైన బహుమతులు ప్రేరణ కల్గిస్తాయి

### 6. ఆనందం మరియు బాధ (pleasure and pain)

ప్రవర్తన యొక్క అతి పురాతన సిద్ధాంతం ప్రకారం ఆహ్లాదకరమైన అనుభవం సంతృప్తినిస్తుంది. బాధాకర అనుభావాలు ప్రతికూల ఫలితం నిస్తాయి. ఈ సిద్ధాంతం తగరతిగది బోధనలో సూత్రప్రాయంగా ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. ఉపాధ్యాయులు ఆహ్లాదకరమైన, సంతృప్తికరమైన అనుభవాలను విద్యార్థులకు కలిగించాలి తద్వారా వారు మరింతగా అభ్యసనం కొరకు ప్రేరేపించబడతాయి.

### 7. సాధించదగిన లక్ష్యము (attainable goal)

ప్రతి పాఠ్యాంశం ఒక లక్ష్యంతో బోధించబడాలి అపుడు మాత్రమే విద్యార్థులు ఒక నిర్ధిష్ట దశలో వారి ప్రయత్నాలను కొనసాగించడానికి ప్రయత్నిస్తారు. ఉపాధ్యాయుడు సాధించదలచిన లక్ష్యాన్ని విద్యార్థులకు తెలిపినచో వారి కృషి మరింత ప్రేరణతో జరుగుతుంది.

### 8. విజయానుభవములు (experience of success)

ఒక పనిని కొనసాగించడానికి విజయానుభవములు ప్రోత్సాహాన్నిస్తాయి. అందువల్ల ఉపాధ్యాయుడు తన ప్రణాళికలో పాఠ్యప్రణాళిక, సహపాఠ్యప్రణాళిక రెండింటిని పొందుపరచుకోవాలి. ప్రతి విద్యార్థి తన సొంత స్థాయిలో విజయం సాధించే అవకాశాన్ని కల్పించాలి. విద్యార్థి తరచుగా విజయం సాధించే విధంగా చూడాలి లేదా అన్ని దశల అభ్యసనలో, ముఖ్యంగా ముందు దశలో లేదా చాలా క్లిష్ట దశలలో పునర్బలనం (rein forcement) కల్గించాలి. ఒక విజయం మరో విజయానికి సోపానం. విద్యార్థి తన అభ్యసన చర్యలలో కొనసాగించడానికి విజయం దోహదకారి.

### 9. పోటీ - సహకారం (competition - cooperation)

పోటి, కార్యకలాపాలకు ఒక ప్రోత్సాహకం వంటిది. కాని వ్యక్తిగత పోటి అసమానంగా వుండి, కొంతమంది విద్యార్థులకు బెదిరింపు (threatening) గా కూడా వుంటుంది. కాని జట్ల మధ్య/సమూహాల మధ్య పోటీ విజయాన్నిగాని, వైఫల్యాన్నిగాని తెలుపుతుంది. సహకారం కూడా ప్రేరణ నందిస్తుంది. ఇది సంఘీకరణకు అవసరం.

### 10. జ్ఞానం - ప్రగతి (knowledge of progress)

విద్యార్థుల జ్ఞానంలో ప్రగతి, వారు లక్ష్యసాధనకు ఎలా కృషిచేస్తున్నారో, ప్రేరణ వారిని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుపుతుంది. ఇది వారిని ఎక్కువగా ప్రయత్నం చేయడానికి సహాయపడుతుంది. వ్యక్తిగత ప్రగతి పత్రాలు/చార్టులు, విద్యార్థులకు తమ ప్రగతి గురించి, ఎలా ప్రగతి సాధిస్తున్నారో తెలపడానికి మరియు వారిని అభ్యసన కార్యకలాపాలల్లో నిరంతరం ప్రమేయం (involve) చేస్తుంది.

### 11. నూతనత్వం (novelty)

స్వీయ వాస్తవీకరణ వైపు కష్టపడడం, విద్యార్థులను కొత్త, విభిన్నమైనదిగా చేస్తుంది. సాధనకు ఒక నూతనత్వం ఉండాలి క్షేత్ర పర్యటనలు, విహారయాత్రలు, నాటకాలు, క్రీడలు, సాహిత్య కార్యకలాపాలు ఈ విషయంలో చాలా ఉపయోగకరంగా వుంటాయి. ఆత్మస్థైర్యం పెరగడానికి ఇవి అనుకూలిస్తాయి.

### 12. పిల్లల వైయుక్తిక తేడాలు (Individual differences of the children)

పిల్లలు వివిధ ఆసక్తులు, సామర్థ్యాలను కల్గివుంటారు. అందరు పిల్లలను, అన్ని సమయాల్లో ఒకే విధంగా ప్రేరేపించలేం. విద్యార్థుల వైయుక్తిక అభిరుచులను, సామర్థ్యాలను గుర్తించి తదనుగునంగా ప్రోత్సహించడం ఉపాధ్యాయుని యొక్క బాధ్యత.

### 13. బోధనా నైపుణ్యాలు (Teaching skills)

ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు విద్యార్థులలో ఎంతో ప్రేరణను కల్గిస్తాయి. తరగతిలోని విద్యార్థులను ప్రోత్సహించడంలో ఖచ్చితమైన సంఖ్యలో బోధనానైపుణ్యాలను అందించడం సులభంకాదు. బోధనాభ్యసన ప్రక్రియలో సాధారణంగా గుర్తించిన నైపుణ్యాలను క్రింద పేర్కొన్నాం.

1. పాఠ్యాంశ పరిచయ నైపుణ్యం
2. ప్రశ్నించే నైపుణ్యం
3 విద్యార్థుల సమాధానాలతో వ్యవహరించే నైపుణ్యం
4. ఉద్దీపనలలో మార్పులు
5. నల్లబల్ల వినియోగించే నైపుణ్యం
6. బోధనాభ్యసన సామగ్రి/పరికరాలను ఉపయోగించే నైపుణ్యం
7. ఆశాబ్ధిక సూచనలు ఇచ్చే నైపుణ్యం
8. పునర్భలన నైపుణ్యం
9. దుష్టాంతాలు మరియు ఉదాహరణలు ఉపయోగించే నైపుణ్యం
10. ఉపవిషయ వివరణలో నైపుణ్యం
11. వివరణా నైపుణ్యం
12. జట్టులో చర్చను ప్రోత్సహించే నైపుణ్యం
13. ప్రణాళిక పునరావృత నైపుణ్యం
14. విద్యార్థుల నుండి తుదినిర్ణయం తీసుకునే/ముగింపు నైపుణ్యం
15. ఉపాధ్యాయుని జీవన శైలి నైపుణ్యం

16. పాఠ్యాంశ ముగింపు నైపుణ్యం

17. సరియైన బోధనా విధానాలను/పద్ధతులను ఉపయోగించే నైపుణ్యం

**14. ఉపాధ్యాయునికి బోధనపట్ల ప్రేరణ - ఆసక్తి (Teacher's motivation and interenst in teaching)**

ఉపాధ్యాయుడు, తను ఏమి బోధిస్తున్నాడు, ఎవరికి బోధిస్తున్నాడో తెలుసుకొని వుండాలి. ఉపాధ్యాయుడుకి తన బోధనలో ఆసక్తి లేనట్లైతే, తరగతిలోని విద్యార్థులను అతను ప్రేరేపించలేడు. ఒకే ఉపాధ్యాయుడు అవే తరగతులకు, అవే విషయాలను (subjects) సంవత్సరాలుగా బోధిస్తే ఆసక్తిని కోల్పోతాడని చెప్పడం జరిగింది. కాని ఇది వాస్తవం కాదు. పాఠ్యాంశాలు అవే కావచ్చు కాని పిల్లలు ఒకరే కాదు. పాఠ్యాంశ విషయంలో కూడా మార్పు అభివృద్ధి చెందుతుంది. అంతే కాకుండా ఉపాధ్యాయుని అనుభవంతో నూతన బోధన పద్ధతులు/ఉపగమాలను కనుగొంటాడు.

### 3.5.4 వైఖరులు (Attitudes)

విద్యార్థులలో ఆశించిన వైఖరులను అభివృద్ధి చేయడమే విద్య యొక్క ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ఉపాధ్యాయులు, విద్యార్థులలో స్వీయ అధ్యయనం, స్నేహితులు, కొన్ని ఆదర్శాలు వంటి వైఖరులను అభివృద్ధి చేయాలి. కొన్ని సంస్థలు, వ్యక్తులు ఇతరులపట్ల వ్యవహరించే తీరు/వైఖరులపై అభ్యసన కార్యక్రమాలు చేపడుతుంది. ఇలా నేర్చుకున్నవి, వారి స్పందనలో ఒక సాధారణ పద్ధతిగా మారాయి. వైఖరి యొక్క అలవాట్లు అభిరుచులు శారీరక మానసిక ప్రవృత్తి పైన కూడా తన ప్రభావంను చూపుతుంది. వైఖరులలో కర్త కర్మ సంబంధం (subject-object relationship) వుంటుంది, ఇవి సంసిద్ధతా సూచకాలు, వైఖరులలో ప్రేరణ లక్షణాలుంటాయి. వైఖరులను అభ్యసిస్తారు, (learned) జన్మతఃరావు, ఇతరుల నుండి పొందవచ్చు (adopted).

### 3.5.5 విలువలు (Values)

మనుషులు ఆదర్శంగా జీవించాలంటే విలువలు అవసరమవుతాయి. అవి జీవన మార్గదర్శక సూత్రాలు (guiding principles). అవి భౌతిక, సామాజిక, మానసిక ఆరోగ్యానికి అనుకూలమైనవి. విలువలను క్రింది విధంగా నిర్వచించవచ్చు.

(1) ఏవైతే మనం నమ్ముతామో - బాహాటమైనవే విలువలు

(2) మనం ఆచరించేవి - సాధన చేసే విలువలు

(3) ఏవైతే మనం అనుభవాల ద్వారా నేర్చుకుంటామో - గడిచిన సాంప్రదాయ విలువల నుండి పొందిన సాంప్రదాయాలను స్వీకరించడానికి లేదా పునరుద్ధరించడానికి విలువలు అవసరం.





(a) విలువల జాబిత (list of values)

| | | | |
|---|---|---|---|
| 1. | సత్యం - నిజం | 31 | శ్రమపట్ల గౌరవం |
| 2. | అందం - చక్కదనం | 32 | సామాజిక, సోషలిజం |
| 3. | మంచితనం - శ్రేష్టత్వం | 33 | సమయపాలన |
| 4. | సహకారం | 34 | మానవత్వం |
| 5. | ధైర్యం | 35. | సామాజిక సేవ |
| 6. | పౌరసత్వం | 36. | ప్రతి రోజు |
| 7. | పోలిక | 37. | అంతర్జాతీయ అవగాహన |
| 8. | ఉపాసన, భక్తి | 38. | దేశభక్తి |
| 9. | క్రమశిక్షణ | 39. | స్వీయ - నియంత్రణ |
| 10. | బాధ్యత, విధి | 40. | ఓపిక |
| 11. | సహనం, ఓర్పు | 41. | ఆత్మ విశ్వాసం |
| 12. | సమానత్వం, సమానత | 42. | ఆసక్తి |
| 13. | వ్యక్తిగత గౌరవం | 43. | స్వేచ్ఛ |
| 14. | స్నేహం | 44. | అధిక ఆలోచన |
| 15. | స్వేచ్ఛ | 45. | బాధ్యత |
| 16. | విధేయత | 46. | నిర్భయం, ధైర్యం, తెగింపు |
| 17. | నిజాయితి | 47. | మంచి సంకల్పం |
| 18. | మంచి ప్రవర్తన | 48. | లాయల్టి, రాజభక్తి |
| 19. | సామాన్య జీవితం | 49. | దయ |
| 20. | న్యాయం | 50. | ధాతృత్యం |
| 21. | చేతనత్వం/స్పృహ | 51. | అంకితమైన |
| 22. | శాంతి | 52. | మంచి ప్రవర్తన/నడవడిక |
| 23. | ఇతరుల పట్ల గౌరవం | 53. | నైతిక ధర్మాలు |
| 24. | అహింస | 54. | అధ్యాత్మికత |
| 25. | జ్ఞాన ఆకాంక్ష | 55. | మృధువైన, మర్యాద |
| 26. | విధేయత/అనకువగల | 56. | ఆడంబరం లేని |
| 27. | ఆత్మగౌరవం | 57. | గుడ్ టెంపర్ |
| 28. | సానుభూతి | 58. | అంతర్ద్రుష్టి |
| 29. | జాతీయ సమైక్యత | 59. | త్యాగం |
| 30. | నాయకత్వం | 60 | సామాన్య జీవనం - అధికంగా ఆలోచించడం |

(b) విలువలను పెంపొందించే (విద్య యొక్క పాత) మార్గాలు

విద్యార్థులలో విలువలు ఆపాదించడానికి సంబంధించి, విలువలు బోధించేవి కావు, అభ్యసించేవికావు కాని విలువలను విద్యార్థులే తమకుతామే పొందుతారు. మనం విద్యార్థులకు ఎల్లపుడు నిజం మాట్లాడాలని, అబద్ధాలాడడం ఒక పాపం అని మళ్ళీ మళ్ళీ చెప్పడం వల్ల వారు నిజం మాట్లాడడం, అబద్ధాలు చెప్పడం మానరు. ఉపాధ్యాయులు ఇలాంటి ప్రసంగాలు ఇచ్చే బదులు తను ఎల్లపుడు సత్యాన్ని అనుసరించాలి. దాన్ని పిల్లలు గమనిస్తుంటారు. ఇది పిల్లలపై ప్రభావాన్ని కలిగి ఉంటుంది. తద్వారా పిల్లలు సత్యాన్ని అనుసరించే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు గాంధీజీ సత్యహరిశ్చంద్ర నాటకాన్ని చూశాడు, ఆ నాటకం తన మనసుపై ప్రభావాన్ని చూపింది దీని వల్ల గాంధీజీ జీవితాంతం సత్యాన్నే అనుసరించాడు. కాబట్టి విలువలు బోధించబడవు. కాని ఇతరుల నుండి పొందుతారు. అందువల్ల ఇలాంటి విలువలను విద్యార్థులలో పెంపొందించడానికి ఉపాధ్యాయుని ప్రవర్తన మరియు పాఠశాల పర్యావరణంలో సమకాలీకరించబడాలి (syncronise)

అదనంగా, పైన చెప్పబడిన విధంగా విలువల విద్యను వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులకు అందించాలి ఈ మాధ్యమాలు కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి.

### 1. ఉదయపు సమావేశం (Morning Assembly)

పాఠశాలలో బోధనను ప్రారంభించడానికి ముందు, ఉదయం సమావేశాన్ని నిర్వహించడం చాలా అవసరం, ఈ ఉదయం సమావేశం వ్యవధి 15 – 20 నిమిషాల మధ్య వుండాలి. నిస్సందేహంగా అసెంబ్లీలో ప్రార్థన ఉండాలి. కాని ప్రార్థనతోపాటు మతపరమైన సంభాషణలు/ఉపన్యాసాలు (discourses), దేశభక్తిగీతాలు (patriotc songs) సమయాన్ని బట్టి ఉపాధ్యాయులచే/విద్యార్థులచే నైతిక ఉపన్యాసాలను ఏర్పాటుచేయాలి. ఈ విధమైన ఏర్పాట్లు అసెంబ్లీలో ఉండునట్లు చూడాలి.

### 2. నిర్బంధ విషయం (Compulsory subject)

ఇతర కంపల్సరీ సబ్జెక్ట్స్ విధంగానే నైతిక విద్యను కూడా తప్పనిసరిగా బోధించాలి. నైతిక విషయం (moral subject)లో అన్ని మతాల యొక్క సారం ఉండాలి కాని ఒక ప్రత్యేక మతం గురించిన జ్ఞానాన్ని అందివ్వకూడదు. నైతిక విద్యకు సంబంధించి బోధనా పీరియడ్‌లను కనీసం వారానికి రెండు రోజులు కాల-నిర్ణయ పట్టికలో పొందుపరచాలి.

**పాఠ్యప్రణాళికను పునఃరూపకల్పన చేయడం :** విలువల విద్యను అందించడానికి పాఠ్యప్రణాళికను పునఃరూపకల్పన చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని (subjects) విషయాలలో సాంస్కృతికి, జాతీయ విలువలు సామాజిక విలువలు పెంపొందించడానికి అనువుగా కొన్ని మార్పులు చేయాలి. ఇది చరిత్ర, భౌగోళిక శాస్త్రం, సాంఘీకశాస్త్రం, భాషలు, సాహిత్యం, కళలు మరియు సంగీతం వంటి విషయాల ద్వారా సాధ్యపడుతుంది.

**3. విస్తృత ఉపన్యాసాలు (Extension lectures)**

నైతిక విషయాలు/అంశాలతో ప్రావీణ్యంగల పండితులను (Scholars) సంస్థకు ఆహ్వానించాలి. ఈ విధంగా ఆహ్వానించబడిన పండితులు, విస్తృత ఉపన్యాసాల ద్వారా మానవ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు.

**4. (Deelamation contests)**

పాఠశాలలో విద్యా విలువలకు సంబంధించిన అంశాలపై Deelamation పోటీలను నిర్వహించాలి. ఈ పోటీలలో విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహించాలి.

**5. స్కిట్స్ మరియు నాటకాలు (Skits & dramas)**

విలువల విద్యను పాఠశాలలో స్కిట్స్ మరియు నాటకాల ద్వారా సౌకర్యవంతంగా, సులభంగా అందివ్వవచ్చు. Skits మరియు నాటకాలు, నైతిక, సామాజిక మరియు సాంస్కృతిక విలువలతో సంబంధంగల విషయాలుగా ఉండాలి.

**6. జన్మదిన వేడుకల నిర్వహణ (Celebration of Birthdays)**

పాఠశాలలో గొప్ప వ్యక్తుల జయంతి వేడుకలను నిర్వహిస్తూ, వారి జీవితాల ద్వారా, గొప్ప విలువలను బోధిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచేటట్లు చూడాలి. ఉదాహరణకు గాంధీజీ, గురునానక్, గురుగోవింద్ సింగ్, బుద్ధుడు, జవహర్‌లాల్‌నెహ్రూ, డా॥ సర్వేపల్లి రాధా కృష్ణన్ మొదలైన వారి జయంతి ఉత్సవాలు పాఠశాలలో జరుపుకోవాలి. వారి జయంతి వేడుకలు జరపడం వల్ల విద్యార్థుల ప్రేరణ పొంది, వారు చూపిన మార్గాన్ని అనుసరించడానికి ప్రయత్నిస్తారు.

**7. అంతర్జాతీయ దినోత్సవాలను నిర్వహించడం (Celebration of Inter national days)**

ప్రపంచ శాంతి దినోత్సవం, మానవ హక్కుల దినోత్సవం మొదలైన అంతర్జాతీయ దినోత్సవాలను పాఠశాలలో నిర్వహించుకోవాలి. అలా నిర్వహించడంవల్ల విద్యార్థులలో ప్రపంచ సోదరభావం వృద్ధి చెందుతుంది.

**8. మాస్ – మీడియా వినియోగం (Use of mass - media)**

విద్యార్థులకు విలువల విద్యను ఇవ్వడానికి మాస్ – మీడియాను ఎక్కువగా ఉపయోగించుకోవాలి. వార్తాపత్రికలు, జర్నల్స్, దూరదర్శన్ మరియు రేడియో మొదలైన వానిని ఉపయోగించడం వల్ల విద్యార్థులలో విలువలు పెంపొందించబడతాయి.

**9. జాతీయ సేవా పథకం (National Service Scheme)**

NSS ద్వారా విద్యార్థులలో సామాజిక సేవా మరియు జాతీయ సేవాభావాన్ని పెంపొందించవచ్చు. సేవలను అందించడం ద్వారా విద్యార్థులలో నైతిక, సామాజిక, సాంఘీక అభివృద్ధి జరుగుతుంది.

**10. విలువ ఆధారిత పత్రికలు (Value oriented magazines)**

పాఠశాలలో ఏవిధమైన magazines పత్రికలను ప్రచురించినా, దానిలోని వ్యాసాలు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేవిగా ఉండి, వారితో మంచి లక్షణాల అభివృద్ధికి దోహదపడతాయి.

**11. ఉపాధ్యాయుని పాత్ర (Role of the teacher)**

విద్యార్థులలో విద్యావిలువను పెంపొందించుటలో ఉపాధ్యాయుడు ప్రధానపాత్ర పోషించాలి. ఉపాధ్యాయుడు పైన పేర్కొన్న వనరులన్నింటిని ఉపయోగించుకోవాలి. మనం ఈ విషయంలో ఉపాధ్యాయుని పాత్ర గురించి ఇప్పటికే చర్చించాం. శిశువు ప్రపంచంలోకి వచ్చిన తర్వాత, ఇతరుల నుండి అనుకరణ ద్వారా నేర్చుకుంటాడు. విద్యార్థులు తమ ఆదర్శ గురువుల నుండి, వారి జీవిత శైలిని కాపీ చేస్తారు. ఉపాధ్యాయుడు తన ఆదర్శాలను విద్యార్థుల ముందు ప్రదర్శించాలి. తర్వాత విద్యార్థులకు ఆ విలువల గురించి బోధించాలి. ఉపాధ్యాయుని యొక్క వైఖరి ఉదారంగా వుండాలి. విలువల ఆధారిత విద్యపై ఉపాధ్యాయునికి విశ్వాసం ఉన్నపుడే విద్యార్థులకు సరియైన విధంగా బోధనను అందించగలుగుతాడు. ఉపాధ్యాయుడు చెప్పేదానికి, అతడు చేస్తున్న దానికి నిజంగా ఎటువంటి తేడా వుండకూడదు. విలువలను విద్యార్థులలో పెంపొందించడంలో ఎల్లపుడు ఉపాధ్యాయుని కృషి అవసరమవుతుంది. ఉపాధ్యాయుడు విలువల ఆధారిత విద్యకు ప్రాధాన్యతను ఇవ్వాలి. విద్యార్థులలో సామాజిక, నైతిక, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వికాసం కలగడానికి సమాజంలో (గురువుదే) ఉపాధ్యాయునిదే ఏకైక వ్యక్తిత్వం. అందువల్ల ఉపాధ్యాయుడి వ్యక్తిగత జీవితం ఆదర్శంగా, చక్కగా, శుభ్రంగా మరియు అనుకరించడానికి అనుగుణంగా వుండాలి. తద్వారా అతను తన విద్యార్థులపై తన వ్యక్తిత్వం యొక్క చెరగని ముద్రను వేయగలడు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

మూర్తిమత్వ/వ్యక్తిత్వ వికాసానికి బాధ్యత వహించే కారకాలను వివరించండి?

.............................................................................................

.............................................................................................

.............................................................................................

## 3.6 మూర్తిమత్వం - అంచనా (Assessment of Personality)

అంచనా విధానాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు (1) లక్ష్యాత్మక పద్ధతులు (Objective) (2) విషయాత్మక పద్ధతులు (Subjective) (3) ప్రక్షేపక పద్ధతులు (Projective)

మొదటగా ఈ పద్ధతులు/విధానాలు ప్రామాణీకరణమైనవి (standardized) మరియు ప్రామానీకరణం కానివి (non-standardized) గా వర్గీకరించబడ్డాయి తమ గురించి తాము అంచనా వేసుకోవడం, స్వీయనివేదనా పద్ధతుల ద్వారా ఒక వ్యక్తిని అంచనా వేయడానికి పద్ధతులున్నాయి.

స్వీయ చరిత్రలు, ఇంటర్వ్యూలు, ప్రశ్నావళులు మొదలైనవి మరియు వ్యక్తిగత జాబితా.

రెండవది ఒక వ్యక్తి గురించి ఇతరులు చెప్పిన దాని, ఆధారంగా అంచనా వేసే రేటింగ్ విధానాలున్నాయి. ఇందులో రేటింగ్ స్కేలులు, జీవిత చరిత్రలు, వ్యక్తిగత అధ్యయనాలు మొదలైనవి.

మూడవది, నిజ జీవిత పరిస్థితులలో వ్యక్తి యొక్క వాస్తవ ప్రవర్తన చర్యలను గమనించడం.

నాల్గవది. ప్రక్షేపక పద్ధతులు (Fantasy) లో పాల్గొన్న కాల్పనిక పరిస్థితులకు (imaginative situations) వ్యక్తి ప్రతి చర్యలను ఉపయోగిస్తారు.

చివరగా యంత్రాలు, సాంకేతిక ఉపకరణాల ద్వారా వ్యక్తిత్వ వేరియబుల్స్ (variables)ను అంచనావేయగలం.

**మూర్తిమత్వాన్ని అంచనావేసే పద్ధతులు**

| **ప్రామాణిక పరీక్షలు లేదా లక్ష్యాత్మక పద్ధతులు** | **ప్రామాణికం కాని పరీక్షలు విషయాత్మక పద్ధతులు** | **ప్రక్షేపక విధానాలు** |
|---|---|---|
| • సాధన పరీక్షలు (Achievement Tests) | 1. సంఘటన రికార్డులు (Anecdotal Records) | 1. (BG Test) |
| • నైపుణ్య పరీక్షలు (Aptitude Tests) | 2. స్వీయ చరిత్ర (Autobiography) | 2. (Blacky Picture Test) |
| • మేదాశక్తి పరీక్షలు (Intelligence Tests) | 3. Case of Conference/– వ్యక్తి చరిత్ర (Case History) వ్యక్తి అధ్యయనం (Case Study) | 3. (Children Apperception) |
| • ఆసక్తికర పరీక్షలు (Interest Tests) | 4. (Cumulative Record Card) | 4. (Clay Modelling) మట్టి నమూనాలు |
| • వ్యక్తిగత ఆవిష్కరణలు (Personal Inventories) | 5. పరిపుచ్ఛ (Interview) | 5. (Cloud Picture Test) |
| | 6. పరిశీలన (Observation) | 6 (Draw-a-Man Test) |
| | 7. (Parent's Views) | 7. (Graphology) |
| | 8. (Personal Data Banks) | 8. (Mosaic Test) |

| | |
|---|---|
| 9. ప్రశ్నావళి (Questionnaire) | 9. (Psychodrama) |
| 10.రేటింగ్ స్కేలు లేదా వైఖరిస్కేలు Rating Scale or Attitude Scale | 10. (Rorschach Ink Blot Test) |
| 11. వివరాల జాబితా (Schedule) | 11.(Sentence Completion Test) |
| 12. స్కోర్ కార్డు (Score Card) | 12. (Socio-drama) |
| 13. (Sociometry) | 13. (Szondi Test) |
| | 14. (Thematic Apperception Test)(TAT) |
| | 15. Toy and Doll Playing Test (Word Game) |
| | 16. Word Association Test (Free and Controlled) |

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

మూర్తిమత్వాన్ని అంచనా వేసే విధానాలేవి? వానిని వివరించండి?

...................................................................................................

...................................................................................................

...................................................................................................

## 3.7 మూర్తిమత్వం - ఉపాధ్యాయుని పాత్ర (Role of the teacher in the personality)

విద్యార్థుల వికాసం (development of students)

ఉపాధ్యాయుని కొరకు కొన్ని ముఖ్యమైన మార్గదర్శకాలు క్రింద ఇవ్వబడ్డాయి.

- శ్రద్ధ (attention) క్రింది అంశాలను తప్పనిసరిగా పేర్కొనాలి.

1. పిల్లలపై తగినంత శ్రద్ధ చూపడమే, వారి మూర్తిమత్వ వికాసానికి ఉత్తమమైన పద్ధతి

2. నాణ్యమైన శ్రద్ధ పరిగణలోనికి తీసుకోబడుతుంది.

3. ఒక వేళ పిల్లలు ప్రశ్న అడిగితే, ఉపాధ్యాయుడు దానికి వెంటనే సమాధానమివ్వాలి. వెంటనే స్పందించనట్లైతే పిల్లలు వారిని (పట్టించుకోవడంలేదని) నిర్లక్ష్యం చేస్తున్నారని భావించి, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతారు.

- (discipline) క్రమశిక్షణ

1. ఉపాధ్యాయుడు స్పష్టంగా (fair), నిష్కపటంగా (frank), నిజాయితిగా (honest) మరియు ప్రేమగా ఉండాలి అలాగే దృఢంగా (firm), స్థిరం(consistant)గా ఉండాలి.

2. చాలా సున్నితమైన నియమాలు అరుదుగా పాటించబడతాయి (obeyed), చాలా తీవ్రమైనవి అమలు చేయబడతాయి.

3. పిల్లల అవసరాలకు అనుగుణంగా క్రమశిక్షణలు రూపొందించడాలి.

- ఉదాహరణ : (Example)

1. పిల్లలు ఎక్కువగా మాట్లాడం కంటే నటన (actions) ద్వారా ఎక్కువగా ఆకట్టుకోబడతారు.

2. ఉపాధ్యాయుడు తను ఎలా జీవిస్తున్నాడో జాగ్రత్తపడాలి. పిల్లలు అతనిని అనుసరిస్తారు.

- సరదా (Fun)

ఉపాధ్యాయుడు ఎపుడో ఒకసారి వారితో సరదాగా వుండాలి. ఇది కూడా ఒక విధమైన విద్యాభ్యాసం.

- స్ఫూర్తి (Inspiration)
  - అతను ఏమి చేస్తున్నాడో తెలుసుకోవడం
  - అతను చేసే దానిని ప్రేమించడం
  - అతను ఏమి చేస్తున్నాడో నమ్మడం

- ప్రేమ (love)

ఇది ఒక ప్రసిద్ధ నానుడి 'శిశువును ప్రేమించండి, శిశువు మిమ్మల్ని ప్రేమిస్తుంది. మీరు అతన్ని ద్వేషిస్తే, అతను మిమ్మల్ని ద్వేషిస్తాడు.

- ఓపిక (patience) సహనం

శిశువుకు ప్రేమతో శిక్షణ నివ్వాలంటే చాలా ఓర్పు అవసరం

- పొగడ్త (praise)

1. పిల్లలను ఎల్లపుడు ప్రశంసించాలి. ఇది బోధనలోని అతి ముఖ్య భాగాలలో ఒకటి.

నోట్స్

2. ఒక వేళ పిల్లవాడు విమర్శలతో జీవిస్తే, అతను ఖండించడం నేర్చుకుంటాడు. ఒక వేళ ప్రశంసలు/పొగడ్తలతో జీవిస్తే, అతడు తన సామర్థ్యం ఉన్నంత వరకు కష్టపడతాడు.

3. శిశువు యొక్క చెడు ప్రవర్తనను నిందించడం కంటే, మంచి ప్రవర్తనను పొగడడం అవసరం

- అవగాహన చేసుకోవడం (understanding)

ఉపాధ్యాయుడు పిల్లలను అర్థం చేసుకోవాలంటే, ముందుగా తనకు తాను అర్థం చేసుకోవాలి. పిల్లల సంపూర్ణ మూర్తిమత్వానికి బాధ్యత వహించేవాడు ఉపాధ్యాయుడు. డాక్టరు ఒక వ్యక్తి యొక్క ఆరోగ్యం గూర్చి, మానసిక వైద్యుడు, మానసిక ఆరోగ్యం గూర్చి, ఒక తత్వవేత్త సత్యాన్వేషణపై శ్రద్ధ చూపుతాడు. నైతిక వాది మంచి లక్షణాలను పొందడాన్ని మరియు కళాకారుడు సౌందర్యాన్ని కనుగొనడానికి సహాయపడతాడు. కాని అందరు విద్యార్థుల గురించి బాధ్యత వహించేవాడు 'ఉపాధ్యాయుడు'. అతడు విద్యార్థుల ప్రతి అవసరాన్ని తెలుసుకోగలగాలి. అటువంటప్పుడే అంకితమైన వాడుగా/ప్రధానమైన వాడుగా పేరొందుతాడు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 5**

విద్యార్థుల మూర్తిమత్వ వికాసానికి ఉపాధ్యాయుడే బాధ్యుడు - క్లుప్తంగా చర్చించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 3.8 సారాంశం

మూర్తిమత్వం (personality) అనే పదల లాటిన్ పదమైన 'పర్సోనా' నుండి తీసుకోబడింది. రోమన్ నటులచే ధరించే ముసుగు అని దీని అర్థం. ఈ కోణంలో మూర్తిమత్వం అంటే ఇతరులకు కనిపించే వ్యక్తి ప్రతివ్యక్తి యొక్క మూర్తిమత్వం ప్రత్యేకంగా వుంటుంది, స్థిరంగా వుండదు, మార్పు చెందుతూ ఉంటుంది. (personality functions as a unified whole) మూర్తిమత్వం అనేది అనువంశిక/వారసత్వం మరియు పరిసరాలు, ఈ రెండింటి ఫలితం మూర్తిమత్వ వికాసం గురించి, ముఖ్యమైన విద్యాపరమైన చిక్కులను గురించి (Educational implications) అనేక మూర్తిమత్వ సిద్ధాంతాలు తెలుపుతున్నాయి. పిల్లల స్వీయ వైఖరులు, అతను పొందే ప్రేరణ, విలువలు, మూర్తిమత్వ వికాసంలో దోహదపడతాయి. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుడు ప్రధాన పాత్ర పోషిస్తాడు మూర్తిమత్వాన్ని లక్ష్యాత్మక, విషయాత్మక మరియు ప్రక్షేపక పద్ధతుల ద్వారా మాపనం చేయవచ్చు.

## 3.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

(i) ప్రతి వ్యక్తి యొక్క మూర్తిమత్వం ప్రత్యేకమైనది

(ii) మూర్తిమత్వం గతిశీలమైనది/మార్పులు చెందుతుంది మరియు నిలకడగా వుండదు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

మూర్తిమత్వం యొక్క లక్షణాంశ సిద్ధాంతం మరియు మూర్తిమత్వ మనోవిశ్లేషణా సిద్ధాంతం

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

స్వీయ భావన, ప్రేరణ, వైఖరులు మరియు విలువలు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

(i) లక్ష్యాత్మక పద్ధతులు (ii) విషయాత్మక పద్ధతులు మరియు (iii) ప్రక్షేపక పద్ధతులు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 5**

అవును, పిల్లల పట్ల ఉపాధ్యాయుడు శ్రద్ధ వహించాలి. పిల్లలపై ప్రేమ, అవగాహన మరియు పొగడ్తలు చేయడం వల్ల ఉత్తమమైన మూర్తిమత్వ వికాసం కలుగుతుంది.

## 3.10 సంప్రదింపు గ్రంథాలు


- Aggarwal J.C., Child development and process of learning, Shipra publications, New Delhi, 2003.
- Bany A. Mary and Johnson V. Lois, “Classroom Group Behavior”Group Dynamics In Education. The Macmillan Company, New York. 1964.
- Dandapani.S., “Advanced Educational Psychology”, Anmol Publications Pvt. Ltd., New Delhi. 2000.
- Hurlock E.B., Development Psychology, A Life – Span Approach, 5th Ed., Tata McGraw Hill Publishing Co. Ltd., New Delhi,1980.
- John M. Stephens., “The Psychology of Classroom Learning.”, Holt, Rinehart and Winston, Inc. New York. 1966
- Kavyakishore P.B., Fundamentals of Educational Psychology: Learning and Instruction, Anmol Publications, New Delhi.2011.
- John Mander M.A., Classroom Teaching, Newnes Educational Publishing Company, London. 1950.
- Skinner C.E., Educational Psychology, Asia publishing House, New Delhi, 1962.

## 3.11 అభ్యసన కృత్యాలు

1. మూర్తిమత్వాన్ని నిర్వచించండి?
2. మూర్తిమత్వ లక్షణాలను గూర్చి తెలపండి?
3. మూర్తిమత్వాన్ని మాపనం చేయడానికి గల వివిధ మార్గాలను తెలపండి?
4. మూర్తిమత్వ యొక్క ఏదైన ఒక సిద్ధాంతాన్ని వివరించండి?

నోట్స్

# యూనిట్ –4 : ఆలోచనా/చింతన నైపుణ్యాలు – అభివృద్ధి

**నిర్మాణం**


4.1 పరిచయం

4.2 అభ్యసనా లక్ష్యాలు

4.3 పిల్లల్లో చింతన/ఆలోచనా నైపుణ్యాలను ఎందుకు అభివృద్ధి చేయాలి

4.3.1 చింతన/ఆలోచనా నైపుణ్యాలు అంటే ఏమిటి?

4.3.2 పిల్లల్లో ఆలోచనా నైపుణ్యాల అభివృద్ధి – అవసరం – ప్రాముఖ్యత

4.4 ఆలోచించడాన్ని సులభతరం చేసే దశలు/సోపానాలు, రకాలు – సాధనాలు

4.4.1 ఆలోచించండం – దశలు

4.4.1.1 పియాజె సిద్ధాంతం

4.4.1.2 బ్రూనర్స్ సిద్ధాంతం

4.4.1.3 సమాచార ప్రక్రియ సిద్ధాంతం

4.4.2 చింతన/ఆలోచనలు – రకాలు

4.4.3 చింతన/ఆలోచనలు – సాధనాలు

4.4.3.1 ప్రశ్నించడం

4.4.3.2 భావనలు

4.4.3.3 మానసిక చిత్రాలు (Mind Maps)

4.4.3.4 కాగ్నటివ్ రీసర్చ్ ట్రస్ట్ (Cognitive Research Trust (CORT))

4.5 విమర్శనాత్మక, సంవిధాన మరియు విలక్షణ ఆలోచన – అభివృద్ధి

4.5.1 విమర్శనాత్మక ఆలోచన

4.5.1.1 విమర్శనాత్మక ఆలోచనలను అభివృద్ధి దశలు

4.5.1.2 విమర్శనాత్మక ఆలోచనపరుల లక్షణాలు

4.5.2 సంవిధాన చింతన, ఆలోచన (convergent thinking)

4.5.3 విలక్షణ ఆలోచన (divergent thinking)

4.5.3.1 ప్రేరేపించే విధానాలు/పద్ధతులు

నోట్స్

4.5.3.2 సృజనాత్మక ఆలోచన - దశలు

4.5.3.3 సృజనాత్మక ఆలోచనాపరుల లక్షణాలు

4.5.3.4 సృజనాత్మక ఆలోచన - అడ్డంకులు

4.5.3.5 సృజనాత్మక ఆలోచన - ప్రోత్సహించే మార్గాలు

4.6 ఆలోచన ఆధారంగా, హేతుబద్ధ నిర్ణయాలు తీసుకోవాడానికి బాల సాధికారత

4.6.1 నిర్ణయాలు చేయడం

4.6.2 నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభావితమయ్యే అంశాలు

4.6.3 నిర్ణయాలు చేయడం ప్రక్రియలో 6 దశలు

4.6.4 పిల్లలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆలోచనలు ఎలా దోహదపడతాయి

4.7 తరగతిగదిలో ప్రశ్నించే నైపుణ్యాన్ని పిల్లల్లో పెంపొందించడం

4.7.1 ప్రశ్నించే నైపుణ్యాలు అంటే ఏమిటి

4.7.2 పిల్లల్లో ప్రశ్నించే నైపుణ్యాన్ని పెంపొందించడం

4.7.3 విద్యారంగంలో ప్రశ్నించే వ్యూహాలను వినియోగించడం

4.7.4 ప్రశ్నించడం - ప్రయోజనాలు

4.7.5 తరగతిగదిలో పిల్లలలో ప్రశ్నించే నైపుణ్యాలను మెరుగుపరచడానికి మార్గదర్శకాలు

4.8 ఆలోచనా నైపుణ్యాన్ని అభివృద్ధిపరచడంలో పాఠశాల మరియు ఉపాధ్యాయుని పాత్ర

4.9 సారాంశం

4.10 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

4.11 అధ్యాయ అంత్య అభ్యాసాలు - సమాధానాలు

4.12 సంప్రదింపు గ్రంథాలు

4.13 అభ్యసన కృత్యాలు

## 4.1 పరిచయం

"ఆలోచన/చింతన" కష్టతరమైన పని, బహుశా ఆకారణం వల్లే చాలా కొద్ది మంది అందులో నిమగ్నం అవుతారు - హెన్రీఫోర్డ్

గెరెట్ (Gerett) ప్రకారం, ఆలోచన అనేది ప్రవర్తన, అది తరచుగా అవ్యక్తంగా (implicit) దాగి వుంటుంది. దీనిలో ఆలోచనలు, చింతలు మరియు భావనలు వంటి చిహ్నాలు సాధారణంగా ఉంటాయి.

వివిధ నిర్వచనాల ఆధారంగా, ఆలోచనను మనం అవగాహన చేసుకోవచ్చు. ఇది గత, ప్రస్తుత మరియు భవిష్యత్తు బహిర్గత సంఘటనలను అంతర్గతంగా ప్రాతినిధ్యం వహించే ప్రక్రియ. ఇది ఒక విషయం లేదా సంఘటనను కూడా కలిగి వుండవచ్చు. దానిని ఒక వ్యక్తి ప్రత్యక్షంగా గమనించలేడు/ అనుభవించలేడు. ఆలోచన గురించి మరొక రకమైన వివరణగా, రాబోయే సమస్యకు పరిష్కారాన్ని కనుగొనుటకు దారితీసే ప్రక్రియగా చెప్పవచ్చు. సంకేతాలు, చిహ్నాలు, భావనలు (motor) కార్యకలాపాలు, భాష, చిత్రాలు అనుభవాలు, (familiarity) మరియు (mental operations) ఆలోచన ప్రక్రియలో నిమగ్నం (involve) అయ్యే వివిధ అంశాలు. ఒక వ్యక్తి యొక్క ఆలోచన, తెలివి తేటల స్వభావం (mental set), వైఖరులు మరియు విలువలు, ఆసక్తులు మరియు అవసరాలు, అలవాట్లు మరియు సర్దుబాట్లు, కుటుంబం మరియు పాఠశాల పర్యావరణం/పరిసరాలు, పెరుగుదల మరియు వికాస దశలు, మూర్తిమత్వ కారకాలు, మానసిక ఆరోగ్యం, మరియు వ్యక్తిగత భావోద్వేగాలు మొదలైన అనేక కారణాల వల్ల ప్రభావితమవుతుంది. ఈ యూనిట్‌లో ఆలోచనా నైపుణ్యాలకు సంబంధించిన వివిధ అంశాలైన పిల్లలలో ఆలోచనా నైపుణ్యాల అభివృద్ధి - అవసరం - ప్రాముఖ్యత, వివిధ రకాలైన ఆలోచనలు, విమర్శనాత్మక మరియు సృజనాత్మక ఆలోచనల మధ్యగల ప్రధాన తేడాలు/ భేదాలు ; హేతుబద్ధ నిర్ణయం తీసుకోవడంలోని (rational decission making) దశలు మరియు పిల్లల్లో ప్రశ్నించే నైపుణ్యాలను ఎలా ప్రోత్సహించాలో చర్చించబడింది.

## 4.2 అభ్యసనా లక్ష్యాలు (Learning Objectives)

ఈ యూనిట్ అధ్యయనం అనంతరం మీరు

- పిల్లల్లో చింతనా/ఆలోచనా నైపుణ్యాల అవసరాన్ని వివరిస్తారు.
- సంవిధాన చింతన/ఆలోచన (Convergent thinking) మరియు విలక్షణమైన చింతన/ ఆలోచన (Divergent thinking) మధ్య భేదాలను తెలుసుకుంటారు.
- విద్యావిషయక అభివృద్ధి కొరకు విమర్శనాత్మక ఆలోచన యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శిస్తారు.
- హేతుబద్ధ నిర్ణయాలు తీసుకోవడంలోని దశలను వివరిస్తారు.
- పిల్లల్లో ప్రశ్నించే నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి అనుకూల వాతావరణాన్ని అందించ గలుగుతారు.
- సరియైన బోధన - అభ్యసన - ఉపకరణాల (TLM)ను తయారుచేయడం/ వినియోగించడం మరియు తరగతిలో ఆలోచన నైపుణ్యాలను పెంపొందించగలుగుతారు.

## 4.3 మూర్తిమత్వం - స్వభావం మరియు భావన

"మంచిగా ఉండాలంటే మంచిగా ఆలోచించండి" (Think better to be better)

మానవ సామర్థ్యాన్ని/సంభావ్యతలను వినియోగించుకోవడానికి లేదా పని యొక్క అవసరాలను తీర్చేందుకు లేదా దేశ ఉత్తమపౌరునిగా వుండడానికి కేవలం విద్యావంతులై వుంటే (చదువుకొని వుంటే) మాత్రమే చాలదు.

అనిశ్చితమైన, అనూహ్యమైన భవిష్యత్తును ఎదుర్కోవడానికి పిల్లలు వివిధ రకాల సామర్థ్యాలను కలిగి వుండాలి. ఈ యుగంలో ప్రజలు, వారి జీవితంలో విభిన్న సమస్యలను, విభిన్న సందర్భాలలో, విభిన్న సమయాలలో బహిర్గత పరుస్తున్నారు/ ఎదుర్కొంటున్నారు. ఈ రోజుల్లో వృత్తి విపణిలో, (job markets) సొసైటీలు, నూతన జ్ఞానాన్ని, ప్రక్రియలను రూపొందించు ప్రజల కోసం చూస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు, సమాచారాన్ని నలుమూలల నుండి సేకరించడం, సత్యాన్ని గుర్తించడం మరియు సరియైన తీర్పుచేయు పౌరుల అవసరాన్ని కల్గి ఉన్నాయి. విద్యా కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, విద్యావేత్తలకు ఒక నిజమైన సవాలు. అది అందరు వ్యక్తులను, అందరికి అవసరమైన , సమర్థవంతమైన ఆలోచనా పరులుగా మారుస్తుంది.

### 4.3.1 ఆలోచనా నైపుణ్యాలు అంటే ఏమిటి?

ఆలోచనా నైపుణ్యాలు అనుభవాన్ని అర్థం చేసుకునే సమయంలో మానసిక ప్రక్రియలను మనం వినియోగిస్తాం. నిర్ధిష్ట లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశపూర్వక మార్గాలలో ఆలోచించే మానవ సామర్థ్యాన్ని ఇది సూచిస్తుంది. ఇటువంటి ప్రక్రియలు గుర్తుంచుకోవడం (remembering), ప్రశ్నించడం, భావనలు ఏర్పరచడం (questioning forming concepts) ప్రణాళిక, తార్కికం, ఊహించడం, సమస్యలను పరిష్కరించడం, నిర్ణయాలు తీసుకోవడం మరియు తీర్పులు చేయడం, ఆలోచనలను పదాలుగా అనువదించడం మొదలైనవి. ఆలోచనా నైపుణ్యాం అనేది ఒక ఆచరణ్మాతక సామర్థ్యం (practical ability)

అనేక మంది పరిశోధకులు, మానవ ఆలోచనలతో కీలక నైపుణ్యాలను గుర్తించేందుకు ప్రయత్నించారు, వీటిలో బ్లూమ్స్ వర్గీకరణ (Bloom's Taxonomy) అత్యంత ప్రసిద్ధి చెందింది. ఇందులో జ్ఞానం, అవగాహన, వినియోగం అనే ప్రాథమిక లేదా తక్కువగా ఆలోచించే నైపుణ్యాలు అయితే విశ్లేషణ మరియు మూల్యాంకనం అనేవి ఎక్కువగా ఆలోచించే నైపుణ్యాలు

### 4.3.2 పిల్లల్లో ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అవశ్యకత - ప్రాముఖ్యత

ఆలోచనా నైపుణ్యాలు మన అనుభవాల నుండి నేర్చుకోవడం మరియు తెలివిని ఉపయోగించుకోవడానికి సహాయం చేస్తాయి. ఆలోచనా నైపుణ్యం యొక్క నాణ్యతను మెరుగుపరచడం అనేవి మంచి అభ్యసనకు ప్రత్యక్షంగా లింక్ చేయబడింది. తద్వారా మెరుగైన సమాజం నిర్మితమవుతుంది.

Mike Fleetham ప్రకారం మన పరిణామ ప్రపంచంలో వేగంగా ఆలోచించే సామర్థ్యం, ఖచ్చితమైన/నిర్ధిష్టమైన నైపుణ్యాలు లేదా జ్ఞానం ఎక్కువ అవసరమైనవిగా మారాయి. మనకు సమస్యలను పరిష్కరించేవారు, నిర్ణయాలు చేసేవారు మరియు ఆవిష్కరణలు చేసే వారి అవసరం ఉంది. వారిని తయారుచేయడానికి మనకు బోధన అభ్యసన మార్గాలు అవసరం. మనం మన పిల్లల్ని భవిష్యత్తుకోసం సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

మానవ మెదడు యొక్క పెరుగుదల ఎక్కువగా చిన్నతనంలోనే సంభవిస్తుంది. ఆరు సంవత్సరాల వయస్సులోనే, చాలా మంది పిల్లలకు మెదడు, వయోజనుడి మెదడు పరిమాణంలో దాదాపు 90%

వుంటుంది. ఇది ప్రారంభ సంవత్సరాలలో ఈ జోక్యం/మధ్యవర్తిత్వం (interventions) మరింత ప్రభావంతంగా వుంటాయి. అయితే తరువాత దశలో మెదడు ఇంకా పెరుగుతుంది. ఆలోచన, అభ్యసన నైపుణ్యాలు మెదడు ఎలా పనిచేస్తుంది, ప్రజల ఎలా అభ్యసిస్తారు, నిర్దిష్ట జోక్యాలు పిల్లల ఆలోచనలను మరియు తెలివిని ఎలా (intelligence) మెరుగుపరుస్తాయి. పిల్లలు ఆలోచిస్తూ జ్ఞానార్జన చేసినట్లైతే, వారి ఆలోచనా నైపుణ్యాలు పెంపొందడంతోపాటు మంచి జీవనాన్ని పొందవచ్చు. అభ్యాసకులు, ఆలోచనగా పరులుగా, అభ్యాసకులుగా తమ గురించి తాము అవగాహన పెంపొందించుకోవాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

బ్లూమ్స్ వర్గీకరణ ప్రకారం తక్కువ స్థాయి (lower order) మరియు ఎక్కువ స్థాయి (higher order) ఆలోచనా నైపుణ్యాలను తెలపండి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 4.4 ఆలోచనను సులభతరం చేసే/పెంపొందించే - దశలు - రకాలు - సాధనాలు

### 4.4.1 చింతన/ఆలోచన - దశలు

ఒక వ్యక్తి యొక్క ఆలోచన సామర్థ్యం, పెరుగుదల మరియు అభివృద్ధికిగల సహసంబంధాన్ని సూచిస్తుందని పరిశోధనా ఫలితాలు సూచిస్తున్నాయి. పసిపిల్లలు (Infants) నైరూప్య/స్పష్టమైన ఆలోచన నైపుణ్యాలను (abstract thinking skills) ఎక్కువగా ఉపయోగిస్తారు. కాని ఒక ఎదిగిన వ్యక్తి స్పష్టంగా (think in abstract terms) ఆలోచిస్తాడు. పియాజే (Piaget), బ్రూనర్ (Bruner) సిద్ధాంతాలు మరియు సమాచార ప్రక్రియలు (Information Processing) ఆలోచన/చింతన అభివృద్ధి దశలను గురించి వివరిస్తాయి.

#### 4.4.1.1 పియాజె (Piaget's Theory) సిద్ధాంతం

పియాజె, పిల్లల్లో సంజ్ఞానాత్మక లేదా మానసిక వికాసం ఎలా ఏర్పడుతుందనే విషయాన్ని లోతుగా అధ్యయనం చేశాడు. శిశువు తన చుట్టూ వున్న ప్రపంచాన్ని అనుకూలంగా ఎలా తనను తాను ఎలా మలచుకొంటాడో. అలాగే తన చుట్టు వున్న ప్రపంచాన్ని (వస్తువులు, సంఘటనలు) ఎలా అర్థం చేసుకుంటాడో అనే దానికి సంబంధించి 'పియాజె' ఇచ్చిన వివరణే సంజ్ఞానాత్మక సిద్ధాంతం. పియాజె అభిప్రాయం ప్రకారం అనుకూలత (Adaptation), సంజ్ఞానాత్మక అభివృద్ధిని కలిగి ఉంటుంది. అనుకూలత (Adaptation) అనేది ప్రపంచంలోని మానసిక ప్రాతినిధ్యాలను పెంపొందించే ప్రక్రియ. సాంశీకరణం/సారూప్యత (assimilation) మరియు ఒదుగుదల/అనుగుణ్యం (Accommodation) అనేవి అనుకూలనాలు/అనుసరణ (Adaptation) యొక్క రెండు ప్రాథమిక అంశాలు

నోట్స్

బౌద్ధిక వికాసానికి సంబంధించిన పియాజె దృష్టిలోని మూలభావం 'స్థూల ప్రణాళిక' (schema). ప్రణాళికలనేవి, ప్రపంచానికి అనుకూలనం చెందడంలో ఉపయోగించిన వ్యవస్థీకృత ఆలోచన, కర్మల నమూనాలు, అవి మళ్ళీ మళ్ళీ ఆవృత్తమవుతాయి. కాని అవి స్థిరీకృతమైనవి. ఘనీభవించినవికావు. ఉద్దీపన లేదా గ్రాహకం పక్షంగా చెప్పవలెనంటే, స్థూల ప్రణాళికలు సాంశీకరణ (assimilation) అనే ప్రక్రియ ద్వారా నిరంతరం పరిష్కృత మవుతూనే ఉంటాయి. ఈ సాంశీకరణ ప్రక్రియలో ప్రపంచాన్ని గురించిన కొత్త సమాచారాన్ని కొత్తగా కనుక్కొన్న వాటిని అంతకు ముందు ఉన్న స్థూల ప్రణాళికలలోకి అమరేటట్లు లేదా సాంశీకరణం పొందేటట్లు ఆకుంచనం చేస్తారు. బౌద్ధిక వికాసానికి సంబంధించిన ప్రారంభదశలలో కొన్ని స్పష్టమైన ఉదాహరణలను పరిశీలించిన, ఉత్పాదకం పక్షం నుండి చెప్పవలెనంటే, ప్రపంచానికి అనుకూలనం చెందడానికి ఉపయోగించబడే యుక్తమయ్యే ప్రక్రియలో స్థూల ప్రణాళికలు పరిష్కృతమవుతాయి. అనుకూల ప్రక్రియలో స్థూల ప్రణాళికల ఉపయోగాన్ని అనుగుణ్యం (Accommodation) అని పియాజె తెలిపాడు.

కొన్ని రకాల స్థూల ప్రణాళికలు, అనేక వికాస దశల విశిష్ట లక్షణాలు జీవితంలోని మొదటి స్థూల ప్రణాళికలు. జ్ఞానేంద్రియ, చలన లేదా కదలికల వ్యవస్థలకు సంబంధించినవి. ఈ స్థూల ప్రణాళికలు ఇంద్రియ చాలక క్రియల (Sensory motor operations) దశలో ముఖ్యమైనవి. (పుట్టినప్పటి నుండి 2 సంవత్సరాల వయస్సు వరకు) తర్వాత దశలో భాష, ఆలోచన సాధ్యమవుతాయి పిల్లలు ప్రతిబింబాత్మక (representational) స్థూల ప్రణాళికలను ఉపయోగిస్తారు. వీటిలో ప్రపంచం ఆలోచనలో ప్రతీకీకరించడం జరుగుతుంది. ఈ తర్వాత దశలలో "ప్రాగ్భావనాత్మక చింతన" (preconceptional throughts) దశలు (ఈ నుండి 4 సంIIల వయస్సు), అంతర్బోధిక చింతన (intitive thought) దశ (4 నుండి 7 సంIIవయస్సు), మూర్త క్రియల (concerete operations) దశ (7 నుండి 11 సంIIల వరకు), విద్యాత్మక క్రియల (formal operations) దశ (11 సంIIల ప్రాంతంలో ప్రారంభమవుతుంది) ఉన్నాయి. వయస్సు అనేది ఎప్పుడు ఏ దశ ప్రబలంగా ఉండేది చెప్పే సూచిక మాత్రమే.

**జ్ఞాన చాలక దశ (Sensory motor stage)**

ఈ దశ పుట్టిన దగ్గరి నుండి రెండు సంవత్సరాల వరకు ఉంటుంది. దీనిని ప్రాక్ భాషాదశ (pre-language period) అంటారు. ఈ దశలో శిశువు తాను చూసిన, తన చేతికందిన ప్రతి వస్తువును పట్టుకొని కొన్ని సమన్వయ రహిత్య ప్రతి చర్యలను (uncoordinated reflexes) జరుపుతుంది. ఈ చర్యల్లో కదిలే వస్తువుపై దృష్టిసారించడం, ఇంద్రియాలకు (sensations), చలన ప్రవర్తన (motor behaviour)కు మధ్యగల సంబంధాన్ని తెలుసుకోవడంలో ఆసక్తి చూపుతుంది. ఇంకా ఈ దశలో శిశువు వస్తు స్థిరత్వ (object permananance) భావనను పొందడం జరుగుతుంది. అంటే జ్ఞానేంద్రియాలకు కనిపించకున్నా ఒక వస్తువు మనుగడలో వుంటుందనే భావన శిశువుకు కలుగుతుంది.

**ప్రాక్ ప్రచాలక దశ (Pre-operational stage)**

ఈ దశ 2 నుండి 7 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ దశ ప్రారంభంలో శిశువు ఇంద్రియ చాలక అన్వేషణకు బదులుగా సంకేతాలు ప్రతీకలతో ప్రత్యక్ష చర్యలను చేపడతాడు. శిశువు ఆలోచన భాష, ప్రతీకాత్మక ప్రాతినిధ్యం, ఊహచిత్రాల వల్ల కూడా ప్రభావితమవుతుంది. ఈదశలో ప్రాక్ భావన దశ (pre conceptual stage) (2 నుండి 4 సం॥ల వరకు) మరియు అంతర్బుద్ధి (intuitive stage) (4 నుండి 7 సం॥ల వరకు) అని రెండు దశలుంటాయి.

ప్రాక్ భావన దశలో (pre conceptual stage) వస్తువులు, మరికొన్ని ఇతర వస్తువులకు బదులుగా నిలబడడం ప్రారంభిస్తాయి. అంటే ప్రతిబింబాత్మక చింతనం/ఆలోచన ప్రారంభమవుతుంది.

అంతర్బుద్ధి (intuitive stage) దశలో బాలుడు వస్తువులను, సంఘటనలను తరగతులుగా వర్గీకరించడం మొదలు పెడతాడు. కాని వర్గీకరణం సన్నివేశం యొక్క కొన్ని ప్రబల ప్రలంబ ప్రత్యక్షాత్మక విశిష్ట లక్షణాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ దశలో అతడు సామాన్య ప్రకటనలను చేయలేడు, కాని ఆలోచనలు సమీప ప్రత్యాక్షాత్మక లక్షణాలకు (immediate perceptual characteristics) బంధితాలవుతాయి. గోపనం (conseration) మీది ప్రయోగాలు ఈ రకమైన ఆలోచనను ఉదహరిస్తాయి.

**ఆలోచన-అంతర్బొధ్ధిక దశ (intuitive stage) :**

(i) అహం కేంద్రవాదం (ego centrism) (ii) ఒక స్థితిని మరో స్థితికి క్రమంగా మార్చే రూపాంతరణానికి (transformation) కాక ఒక సన్నివేశ అనుక్రామిక స్థితులకు (succesive stages) ప్రాముఖ్యం ఇవ్వడం, అనే రెండు విశిష్ట లక్షణాలను కలిగి ఉంటుంది. అహం కేంద్రత్వం మరో దృక్పథాన్ని గ్రహించడంలో బాలుని అశక్తతను నిర్ధేశిస్తుంది. ఒక సన్నివేశం ఇతరులకు ఎలా కనిపిస్తుందో వర్ణించడం అతనికిష్టం. రూపాంతర క్రమ పరిణామానికి కాక స్థితులకు ప్రాముఖ్యత నిస్తాడు. అంటే అంతర్బొధ్ధిక దశలో ఉన్న బాలుడు సన్నివేశ క్రమ పరిణామాన్ని అర్థం చేసుకోలేడు, ఆది, అంత్యస్థితులే అతనికి కనిపిస్తాయి.

**మూర్త ప్రచాలక దశ (Concrete operational stage) :**

ఈ దశ 7 - 11 సం॥ల వరకు వుంటుంది. ప్రాక్ ప్రచాలక దశలోని లోపాలను ఇక్కడ సవరించుకుంటారు. వీరు అనే మూర్త పరిశీలనల మీద (concrete observations)ఆధారపడి వస్తువులను వర్గీకరించడంలో సమర్థుడవుతాడు మరియు తక్కువ అహం కేంద్రితుడవుతాడు. ఈ దశలో పిల్లల ఆలోచన ఎక్కువ తార్కికంగా, క్రమబద్ధంగా అవుతుంది. వారు విచక్షణ, తీర్మానాలను చేయడానికి ఆగమనాత్మక, నిగమనాత్మక ఉపగమాలను ఉపయోగిస్తారు. ఈ వయసులో విపర్యయాత్మక (Reversible) భావన పెరిగి ఒకే విశ్లేషకంపై కేంద్రీకరించడం తగ్గి వాస్తవాలను అర్థం చేసుకునే విశ్లేషకంపై కేంద్రీకరించడం తగ్గి వాస్తవాలను అర్థం చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. ఈ దశలోని

సమస్యా పరిష్కరణలోని పరిమితి పిల్లవాడు ఉద్దీపనలను భౌతికంగా చూస్తేనే పరిష్కరణ చేయగలడు గైర్హాజరులోకాదు.

**విధ్యాత్మక/నియత/అమూర్త ప్రచాలక దశ (Formal Operational stage) :**

ఈ దశ దాదాపు 11 సం॥ల వయసులో ప్రారంభమవుతుంది. పిల్లలు అమూర్త ఆలోచనశక్తి (abstract thought)ని పొందుతారు. ఒక సన్నివేశం నుండి మరో సన్నివేశానికి, వారు అమూర్త భావనలనుపయోగించి సాధారణీకరించగలుగుతారు. వివిధ ఆధారాల నుండి సమాచారాన్ని కలిపి పరిమాణాలను, ఫలితాలను సూచించగలుగుతారు. సమస్య పరిష్కరణలో ఒకే కారకంపై దృష్టిసారించక వివిధ కోణాలలో ఆలోచించి పరిష్కారిస్తారు. సారళ్యత, మానసిక ప్రకాల్పనలను పరీక్షించడం, వివిధ కోణాలలో ఆలోచించడం, సమస్యలో క్లిష్టతను అర్థం చేసుకోవడం ఈ దశలో గమనిస్తాం.

## 4.4.1.2 బ్రూనర్స్ సిద్ధాంతం (Bruner's Theory)

బ్రూనర్స్ సిద్ధాంతం ప్రకారం ఒక ఆలోచన ప్రక్రియ పరిపక్వత ఫలితంగా పరిణామం చెందుతుందని, ఏ విషయ మూలానైనా, ఎవరికైనా, ఏ వికాసదశలో నైననూ ఫలవంతంగా బోధించవచ్చునని తెలిపాడు. విద్యార్థులు పెరుగుదల/పరిపక్వత (maturity), శిక్షణ (training) మరియు అనుభవాల ద్వారా (experiences) ఆలోచన ప్రక్రియ వికసిస్తుందని తెలిపాడు. విద్యార్థులు అభ్యసించవలసిన అంశాలను (i) క్రియాత్మక ప్రాతినిధ్యం (enactive representation) (ii) చిత్ర ప్రతిమ ప్రాతినిధ్య పద్ధతి (iconic representation) (iii) ప్రతీకాత్మక ప్రాతినిధ్య పద్ధతి (symbolic representation) అనే మూడు దశలను రూపొందించి ఆ వరుస క్రమంలోనే బోధన ప్రక్రియలు జరగాలని తెలిపారు.

- **క్రియాత్మక పద్ధతి (Enactive representation) :** ఈ దశలో ఉత్తేజిత/క్రియాత్మక ప్రాతినిధ్యదశ పిల్లల విషయాలు, సంఘటనలు, చాలక స్పందనలు (motor responses) మరియు కార్యకలాపాల (activities) పరంగా వివరించబడతాయి. పిల్లల ఆలోచన ప్రక్రియలు అశాబ్దిక కార్యకలాపాలు (non-verbal activities) ద్వారా ప్రాతినిధ్యం చేయబడతాయి.
- **చిత్ర - ప్రతిమ ప్రాతినిధ్య దశ (Iconic representation stage) :** ఈ దశలో ఇంద్రియ చిత్రాలు (sensory images) మానసిక చిత్రా (mental pictures)ల పరంగా పిల్లల విషయాలు మరియు సంఘటనలను ప్రాతినిధ్యం చేస్తారు.
- **ప్రతీకాత్మక ప్రాతినిధ్య పద్ధతి (Symbolic representation stage) :** ఈ దశలో వివరణ ద్వారా, పదాలు, సంకేతాలు మరియు ఇతర నైరూప్య/మూర్త దృగ్విషయాల పరంగా పిల్లలు విషయాలను, సంఘటనలను వివరిస్తారు.

### 4.4.1.3 సమాచార ప్రక్రియ సిద్ధాంతం (Information Process Theory)

ఈ సిద్ధాంతం ప్రకారం ఆలోచన అనేది పరిసరాల నుండి ఇంద్రియాల ద్వారా లభించే సమాచారంతో అనుసంధానించబడింది మరియు స్వభావం లేదా ఆలోచన ప్రక్రియ అనేది వ్యక్తి ఎలా ఉపయోగించుకుంటాడు అనే దానిపై ఆధారపడుతుంది.

## 4.4.2 ఆలోచన - రకాలు (Types of thinking)

ఈ భాగంలో మనం ఆలోచన - వివిధ రకాలను గురించి చర్చిద్దాం.

- **సమైక్య ఆలోచన (Convergent thinking) :** సమైక్య ఆలోచన అనేది ఒక రకమైన ఆలోచనావిధానం. ఇది ఒక సమస్యకు సరియైన, బాగా ఆమోదించబడిన సమాధానంపై దృష్టిసారిస్తుంది. ఇది ఒక సమస్యకు అత్యున్నతమైన సరియైన సమాధానాన్ని ఇస్తుంది. సృజనాత్మకతకు అవకాశం ఉండదు. ఈ విధమైన ఆలోచన శక్తిగలవారు ప్రజ్ఞాపరీక్షలలో ఎక్కువ స్కోరు సాధిస్తారు.
- **విలక్షణ ఆలోచన (Divergent thinking) :** ఒక విషయాన్ని వివిధ అంశాలుగా విడగొట్టడం తద్వారా వివిధ అంశాలను గురించి అంతర్దృష్టి (insight) పొందడానికి దోహదపడుతుంది.
- ఒక సమస్యకు ఒకే పరిష్కార మార్గం కాకుండా సమాన ప్రాధాన్యంగల అనేక పరిష్కారాలను సూచించగల శక్తిని “విభిన్న ఆలోచన’ అంటారు.
- **ఆ మూర్త ఆలోచన (Abstract thinking) :** ఇది భావనలను ఉపయోగించే సామర్థ్యంగా చెప్పవచ్చు మరియు నిర్దిష్ట అంశాలు లేదా సంఘటనల ద్వారా భాగస్వామ్యం చేయబడిన లక్షణాలు లేదా నమూనా వంటి సాధారణీకరణాలను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది.
- **మూర్త ఆలోచన (Concrete thinking) :** ఇది సులభమైన ఆలోచనా పద్ధతి. ఒక విషయాన్ని ఏదో ఒక జ్ఞానం ద్వారా పొందుతూ ప్రత్యక్షంగా దాని గురించి ఆలోచించడాన్నే “మూర్త ఆలోచన” అంటారు. వాస్తవ వస్తువుల ప్రాబల్యం, సంఘటనలు మరియు భావనలు, సాధారనీకరణాలు లేకపోవడంగా వర్ణించవచ్చు.
- **ప్రతిస్పందన ఆలోచన (Reflective thinking) :** ఇది విమర్శనాత్మక ఆలోచన ప్రక్రియ (critical thinking)లో ఒక భాగం. ముఖ్యంగా విశ్లేషణా ప్రక్రియలో (process referring) ఏమి సంభవించిందో దాని గురించి తీర్పులు చేయడంను తెలుపుతుంది.
- ప్రతిస్పందన ఆలోచన అనేది ఒక చురుకైన, నిరంతరమైన, స్థిరమైన (persistent) మరియు జాగ్రత్తగా పరిగణించబడే ఒక నమ్మకం లేదా జ్ఞానం యొక్క రూపం మరియు జ్ఞానం, అజ్ఞానానికి దారితీసే, తదుపరి ముగింపులకు మద్దతు నిచ్చేదిగా జాన్‌డ్యూయి సూచించాడు.

- **ప్రేరక/ఆగమనాత్మక ఆలోచన (Inductive thinking) :** ఆగమనాత్మక ఆలోచన ప్రక్రియను తరచుగా సాధారణీకరణంగా తెలుపుతాం. ఎందుకనగా నిర్దిష్టమైన వివరాలు లేదా యదార్థాలు మరియు ఒక సాధారణ సూత్రానికి ముగింపుగా ముందుకుసాగుతుంది. ఇది ఖచ్చితత్వంపై కాకుండా సంభావ్యతపై ఆధారపడి ఉంటుంది.

- **నిగమనాత్మక ఆలోచన (Deductive thinking) :** ప్రాంగణంలో అన్ని నిజమైనవి/ యదార్థమైనవి ఉంటే అపుడు ముగింపు కూడా ఉంటుంది. ఇది ఒక తార్కిక అవసరం అని నిగమనాత్మక ఆలోచన వాదిస్తుంది.

- నిగమన తార్కికతను ఖచ్చితంగా, సరియైన విధంగా, ఖచ్చితమైన పాయింట్స్ లేదా వాదనలు ఖచ్చితమైన ముగింపు/ఫలితానికి దారితీస్తుంది.

- **తార్కిక ఆలోచన (Logical thinking) :** ఇది అత్యున్నతమైన ఆలోచనా పద్ధతి. దీనిని ఒక ముగింపుకు రావడానికి, నిలకడగా తర్కాన్ని ఉపయోగిస్తాం. ఈ పద్ధతిలో వివిధ రకాల భావనలను నిర్దిష్టమైన లక్ష్యాలతో హేతుబద్ధమైన వరుస క్రమంలో కలుపుతూ ఉపయోగించే ఈ యోచనను క్లిష్టమైన సమస్య పరిష్కార మార్గాన్వేషణలో వివిధ ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తే హేతుబద్ధంగా ఆలోచించే విధంగా చేస్తుంది.

## 4.4.3 ఆలోచన - సాధనాలు (Tools of thinking)

ఆలోచన - సాధనాలు మన మనస్సులో (systematic)గా సమర్థవంతంగా, ప్రభావవంతంగా వినియోగించడంలో సహాయపడతాయి. ఈ ఆలోచన - సాధనాల ఉపయోగం ద్వారా ఉద్దేశించిన ఆలోచనలు మరింత క్రమపద్ధతిలో, స్పష్టంగా మరియు సులభంగా అవగాహన చేయబడతాయి. ప్రశ్నించడం, భావనలు, మైండ్‌మ్యాప్స్ (మానసిక చిత్రాలు) కాగ్నటివ్ రీసర్చ్ ట్రస్ట్ (Cognitive Research Trust (CoRT)) మొదలైనవి కొన్ని ఆలోచనను సులభంతరం చేసే సాధానాలు.

### 4.4.3.1 ప్రశ్నించడం (Questioning)

("A person who asks questions is a person who thinks."- William Wilen) "ప్రశ్నలు అడిగే వ్యక్తే ఆలోచించే వ్యక్తి" - విలియం వెలెన్. సరియైన పదాలతో, సరియైన విధంగా ప్రశ్నించడం - పిల్లల ఆలోచన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి సరళమైన, సులభమైన మార్గాలలో ఒకటి. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు, పిల్లల ఆలోచన ప్రక్రియలను ప్రేరేపించే ప్రశ్నలను అడగడం అభ్యసించినపుడు, అభ్యసన అన్ని వయస్సుల పిల్లలకు సరదాగా ఉంటుంది.

- ఇతరులను ప్రోత్సహించడానికి, ప్రేరేపించడానికి ప్రశ్నించడం అనేది ఒక పద్ధతి సమాచారాన్ని పొందడం, అవగాహనను పరీక్షించడం, ఆసక్తిని పెంపొందించడం మరియు కొన్ని నిర్దిష్ట విషయాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తుల సామర్థ్యాన్ని విశ్లేషించడం/మూల్యాంకన చేయడం

- ఒక (Wh) ప్రశ్న అనేది ప్రభావంతమైన, ప్రోత్సాహకరమైన మరియు కాల్పనిక/ఊహాత్మక చెక్‌లిస్ట్.

- దత్తాంశ సమీకరణ/సేకరణ ప్రశ్నలు, సమస్యాపరిష్కార ప్రారంభదశలో, దత్తాంశాన్ని సేకరిస్తున్నపుడు
- ఆలోచన రేకిత్తించే ప్రశ్నలు ఉదా (whilst brainstorming).) ఎంపికలను అంచనా వేసే ప్రమాణం

బ్లూమ్స్ వర్గీకరణ ప్రకారం వివిధ రకాల ప్రశ్నలు, వివిధ రకాల ఆలోచన స్థాయిలను వినియోగించడానికి ఉపయోగపడతాయి. జ్ఞానం, అవగాహన మరియు వినియోగం అనేవి మూర్త ఆలోచన నైపుణ్యాలు (concrete thinking skills). విశ్లేషణ (Analysis) సంశ్లేషణ (synthesis) మరియు మూల్యాంకనం (evaluation) మరింత, సంగ్రహణ (abstraction)కు అవసరం, వీటిని విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు (critical thinking skills) అంటారు.

ఒక వ్యక్తి జ్ఞాన నైపుణ్యాన్ని పరీక్షించడానికి మనం ఎన్ని, ఎక్కడ, ఎపుడు, జాబిత, నిర్వచించు, చెప్పడం, వివరించడం గుర్తించడం మొదలైన పదాలను (phrases) ఉపయోగిస్తాం. అవి నిజమైన, యదార్థ (factual) సమాధానాలను మరియు పిల్లల్లో గుర్తించుట (recognition) జ్ఞప్తికి తెచుకొనుట (recall) నైపుణ్యాలు పెంపొందించబడతాయి.

అవగాహన నైపుణ్యాన్ని గుర్తించడానికి వివరించుట, వర్ణించుట, అంచనావేయడం, ఊహించు, గుర్తించు మరియు బేధాలు చెప్పడం మొదలైన పదాలు/(phrases) పిల్లలను ప్రోత్సహించడం ద్వారా తర్జుమాచేయడం, అనువదించడం మరియు అంచనావేయడం మొదలగున్నవి పదాలు/(phrases) ఉపయోగించబడతాయి.

వినియోగం/అన్వయం నైపుణ్యాన్ని గుర్తించడానికి, ప్రదర్శించడం (demonstrate), వినియోగించడం (apply), ఉదాహరణలు/దుష్టాంతాలు (illustrate) చూపడం (show) పరిష్కరించడం, (solve) పరీక్షించడం (examine), వర్గీకరించు (classify) మరియు ప్రయోగచేయడం (experiment) మొదలైన పదాలను పిల్లలను ప్రోత్సహించడానికి, నూతన, తెలియని సందర్భాలలో జ్ఞాన అన్వయం/వినియోగం కోసం ఉపయోగిస్తారు.

విశ్లేషణ నైపుణ్యం కొరకు తేడాలు/భేదాలు ఏమిటి? విశ్లేషించు, వివరించు, పోల్చుట, వేరుచేయడం, వర్గీకరించడం, ఏర్పాటు చేయడం (arrange) మొదలైన పదాలను పిల్లలు సమాచారాన్ని చిన్న అంశాలుగా చేయడానికి వినియోగిస్తారు. సంశ్లేషణ నైపుణ్యాన్ని పరీక్షించడానికి, (combine rearrange substitute) సృష్టించు, రూపొందించు (design invent what if) మొదలైన పదాలను, పిల్లలను ప్రోత్సహించడానికి కొత్త అంశాలను (combine) చేయడానికి ఉపయోగిస్తాం.

మూల్యాంకన నైపుణ్యాలను పరీక్షించడానికి అంచనావేయడం, (assess) నిశ్చయించడం (decide) మాపనం చేయడం (measure), ఎంపిక చేయడం (select) వివరించడం (explain) ముగింపు (conclude) పోల్చడం (compare) మరియు (summarize) సారాంశాన్ని తెలపడం

మొదలైన పదాలు (phrases), పిల్లలను ప్రోత్సహించడానికి, ఒక ప్రమాణాల సమితి ప్రకారం తీర్పులు చేయడానికి ఉపయోగిస్తాం.

**4.4.3.2 భావనలు (Concepts)**

భావనలు సాధారణ ఆలోచనలు, వాటిని మన అనుభవాలను గుర్తించడానికి, నిర్వహించడానికి (organize) ఉపయోగిస్తాం. పదాలు భాష యొక్క పదజాలం అయితే; భావనలు ఆలోచనల పదజాలం అవుతాయి. "ఒక తెలివైన వ్యక్తి, భావనలకు యజమాని" (master of concepts) అని ఒకసారి అరిస్టాటిల్ (Aristotle) అన్నాడు

భావనల యొక్క నిర్మాణం (structure of Concepts) ఈ క్రింది వానిని కల్గిఉంటాయి.

- సంకేతం (Sign) – పదం/గుర్తు భావనను తెలుపుతుంది.
- (Referents) – భావనలకు ఉదాహరణలు
- గుణాలు/లక్షణాలు (Properties) – భావన యొక్క అన్ని ఉదాహరణలు గుణాలు సామాన్యమైనవి.

భావనల నిర్మాణం వ్యాఖ్యానించడం మరియు సామాన్యీకరించడం యొక్క ప్రతి స్పందన ప్రక్రియల ద్వారా జరుగుతుంది. (Interpreting) అనేది భావన యొక్క ఉదాహరణలను కనుగొనే ప్రక్రియ. అయితే సాధారణీకరించడం అనేది ఒక గుంపులోని వస్తువుల సాధారణ లక్షణాలపై దృష్టి సారించే ప్రక్రియ.

**4.4.3.3 మానసిక చిత్రాలు (Mind maps)**

భావనలు, ఒకదానితో మరొకటి సంబంధాన్ని కలిగిఉన్న మార్గాల దృశ్యమాన ప్రవర్శనను "మానసిక చిత్రంగా' నిర్వచించవచ్చు. ఇది ఒక ప్రత్యామ్నాయంలేని అభ్యసన సాధనం (Ultimate Learning Tool). వీటిలో కేవలం కీలక పదాలను లేదా భావనలను ఉపయోగించడం వలన సమయం ఆదా చేయడానికి సహాయపడుతుంది. దీనిని సరిగా అవగాహన చేసుకోవడానికి, గుర్తుంచుకోవడం (remember) అనే సామర్థ్యాన్ని, పెంపొందించుకోవడానికి "సూపర్ మెమొరీ" యొక్క ఏడు సూత్రాలను ఉపయోగించుకోవాలి. అవి

వస్తురూపంను మనసులోనే చిత్రీకరించి మనో నేత్రాలతో చూసుకోవడం (Visualization), సాహచర్యం (Association), అత్యుత్తమ వస్తువుల తయారి (Making Things Outstanding), ఊహించడం/కాల్పనికత (Imagination) రంగు (Colour), గమనం/లయ (Rhythm) మరియు (Holism) సంపూర్ణత మానసిక చిత్రాలు విషయాన్ని గ్రహించడం/వినడం (note taking), మాట్లాడడం (speaking)మౌఖిక ప్రదర్శన (oral presentation), అలాగే రాయడంలో (writing) ఉపయోగపడతాయి.

మానసిక చిత్రాలలోని దశలు : (steps involved in mind mapping)

- అంశాన్ని కేంద్రంలో రాయాలి
- ఉపశీర్షికలను దానికి జోడించాలి
- ప్రతి ఉపశీర్షికకు ముఖ్యమైన అంశాలను, సహాయక వివరాలను చేర్చాలి
- అసాధారణంగా ఉండేలా, గుర్తుండేలా మా కాల్పనికతను (Imagination (pictures/ images)) ఉపయోగించండి.

**4.4.3.4 కాగ్నటివ్ రీసర్చ్ ట్రస్ట్ (Cognitive research trust (CoRT))**

కాగ్నటివ్ రీసర్చ్ ట్రస్ట్ (Cognitive Research Trust CoRT) అనేది ఒక ఆలోచనా పద్ధతి, ఆలోచన యొక్క వివిధ అంశాలతో దృష్టిని కేంద్రీకరిస్తుంది, మరియు ఈ అంశాలను ఖచ్చితమైన భావనలుగా (crystallize) చేస్తూ ఉపయోగించగల సాధనంగా చెప్పవచ్చు. ఇది విద్యార్థుల ఆలోచనలను విస్తృత పరచడాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడింది.

(CoRT) ఆలోచనా సాధనాలు : C&S (Consequence and sequel)

(AGO: ఉద్దేశాలు, గమ్యాలు మరియు లక్ష్యాలు (ప్రయోజనం) Aims, Goals, Objectives (purpose))

(OPV: ఇతర ప్రజల అభిప్రాయాలు Other People's Views)

(APC: ప్రత్యామ్నాయాలు, అవకాశాలు, ఎంపికలు Alternatives, Possibilities, Choices)

(PMI: ఆసక్తికరమైన ఆలోచనలు Plus, Minus, Interesting Ideas

(FIP: మొదటి ముఖ్యమైన ప్రాధాన్యతలు First Important Priorities) మరియు

(CAF: Consider All Factors) అన్ని కారకాలను పరిగణించడం.

(CAF) అన్ని కారకాలను పరిగణించడంలో వ్యక్తి అన్ని అంశాలపై జాబితా చేసి ్రతికారకాన్ని పరిశీలిస్తారు. (FIP) మొదటి ముఖ్యమైన ప్రాధాన్యతలలో వ్యక్తి వివిధ అవకాశాలను, ప్రత్యామ్నాయాల నుండి ఎంచుకోవాలి (PMI: Plus, Minus, Interesting)లో వ్యక్తి అన్ని (plus points) అన్ని (minus points) మరియు ఆసక్తికర అంశాల జాబితాను తయారుచేస్తాడు. APC ప్రత్యామ్నాయాలు, ఎంపికలలో వ్యక్తి నూతన ప్రత్యామ్నాయాలను, ఎంపికలను, భావన (Feching)కు బదులుగా, స్పష్టమైన వాటికి పరిమితమై ఉత్పత్తి చేస్తుంది.

OPV ఇతర ప్రజల అభిప్రాయాలలో ఏ పరిస్థితిలోనైనా ఇతరుల దృక్కోణాలను పరిగణనలోనికి తీసుకోవడానికి ఒక స్వంత దృక్కోణంలో వ్యక్తిగత కదలికలు బయటపడతాయి.

AGO ఉద్దేశాలు, గమ్యాలు, లక్ష్యాలలో, వ్యక్తి లక్ష్యాలను ఎంపిక చేసుకుని నిర్వచిస్తాడు. కాబట్టి తన సొంత లక్ష్యాలను గురించి స్పష్టంగా ఇతరులకు అవగాహన చేయగలడు.

C&S Consequence and sequel లో వ్యక్తి వెంటనే చిన్న (short) (ఉదా 1 – 2 సం॥లు), మధ్యస్థ (ఉదా 25 సం॥లు) మరియు దీర్ఘకాల (ఉదా 5 సం॥లపై బడి) పరిణామాలను పరిగనలోనికి తీసుకుంటారు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2**

2. పియాజె సిద్ధాంతంలో జ్ఞానాత్మక వికాసదశలు ను వివరించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

3. CoRT ఆలోచన సాధానాలను గూర్చి తెలపండి

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 4.5 విమర్శనాత్మక, సంవిధాన మరియు విలక్షణ ఆలోచన – అభివృద్ధి

ఈ సాంకేతిక పురోగతి యుగంలో మనం వివిధ రకాల కళా ప్రక్రియల సమాచారం (genres of information) మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గ్లోబల్ సవాళ్ళను, సంక్షోభాలను ఎదుర్కోనడానికి వ్యక్తులు ఈ క్రింది సామర్థ్యాలను కలిగి ఉండాలి.

- స్వతంత్రంగా ఆలోచించండం (to think independently)
- సంబంధం (to relate)
- మూల్యాంకనం చేయడం (to evaluate)
- ప్రశ్నించడం (to question)
- విశ్లేషించడం (to analyse) మరియు
- సృజనాత్మకంగా ఆలోచించండం (to think creatively)

### 4.5.1 విమర్శనాత్మక ఆలోచన (Critical thinking)

విమర్శనాత్మక ఆలోచన అనేది ఒక ప్రక్రియ ఇది ఒక వ్యక్తి ప్రతిస్పందనలను ఉపయోగించడాన్ని, సహేతుకమైన, హేతుబద్ధమైన ఆలోచనలు సేకరించడానికి, వాఖ్యానించడం మరియు సమాచారాన్ని మూల్యాంకనం చేసి ఒక ముగింపుకు రావడాన్ని సవాలు చేస్తుంది.

విమర్శనాత్మక ఆలోచన విద్య యొక్క అంతిమ లక్ష్యంగా వుండాలి జాన్ డ్యూయి (John Dewey) విమర్శనాత్మక ఆలోచనను సాధారణ ఆలోచన కంటే ప్రతిస్పందన ఆలోచనగా నిర్వచించాడు. ఇది విశ్వసనీయత యొక్క క్రియాశీలంగా, నిరంతరంగా, జాగ్రత్తగా పరిశీలించే ప్రక్రియ మరియు ఊహించిన జ్ఞానం లేదా సమాచారం యొక్క ముగింపు. ఈ రకమైన క్లిష్టమైన పరస్పర సమాచారం ఉపాధ్యాయుల మనస్సులలో పెంపొందించబడాలి. విమర్శనాత్మక ఆలోచనను ప్రదర్శించడానికి, విద్యార్థులలో వ్యాఖ్యానించడం (interpretion), విశ్లేషించడం, (reasoning) మరియు మూల్యాంకనం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి. విద్యార్థులు ఎవరైతే విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, మంచి మార్కులు సాధించగలుగుతారో, వారు ఉపాధ్యాయులపై, పాఠ్యపుస్తకాలపై తక్కువ ఆధారపడతారు, జ్ఞానాన్ని సృష్టించడం మరియు మూల్యాంకనం, సవాళ్ళు మరియు సమాజాన్ని మార్చడం అనేది సాధ్యమవుతుంది.

ప్రశ్నించే అలవాటును అభివృద్ధి చేయడమే విమర్శనాత్మక ఆలోచనలో ప్రాథమికమైంది. ఎడ్వర్డ్‌గ్లాసర్ (Edward Glaser) ప్రకారం కొన్ని సామర్థ్యాలు విమర్శనాత్మక ఆలోచన విధానంలో వున్నాయి. వారు ఈ క్రింది సామర్థ్యాలను కలిగి ఉంటారు.

- సమస్యలను గుర్తించడం
- పనిచేయదగిన దానిని కనుగొనడం అంటే ఆ సమస్యలను ఎదుర్కోవడం
- సంబంధించిన సమాచారాన్ని సేకరించడం
- అస్పష్టమైన అంచనాలు మరియు విలువలను గుర్తించడం
- ఖచ్చితత్వం, స్పష్టత మరియు వివక్షతతో భాషను గ్రహించడం, ఉపయోగించడం
- దత్తాంశాన్ని వ్యాఖ్యానించడం
- సాక్ష్యాలను అంచనావేయడం, నివేదికలను విశ్లేషించడం
- నివేదికల మధ్య తార్కిక సంబంధాన్ని గుర్తించడం
- హామి ఇచ్చే తీర్మాణాలను మరియు సాధారణీకరణాలను గీయడం
- చేరుకున్న ముగింపులు మరియు సాధారణీకరణాలను పరీక్షించడం

### 4.5.1.1 విమర్శనాత్మక ఆలోచన – అభివృద్ధి దశలు

విమర్శనాత్మక ఆలోచన అభివృద్ధిలో 6 దశలు క్రింద తెలపబడినాయి.

1. **దశ :** ప్రతిస్పందన లేని ఆలోచనాపరుడు (Unreflective Thinker) (వ్యక్తికి ఆలోచించడంలోని ప్రాముఖ్యత గల్గిన ముఖ్యమైన సమస్యలు తెలియవు)

2. **దశ :** సవాలు చేసే ఆలోచనాపరుడు (The Challenged Thinker) (వ్యక్తి ఆలోచనిచడంలోని సమస్యలను గురించి తెలుసుకోవడం)

3. **దశ :** ప్రారంభ ఆలోచనాపరులు (The Beginning Thinker) (సాధారణ పద్ధతిలో కాకుండా, వ్యక్తి మెరుగు పడడానికి ప్రయత్నించడం)

4. **దశ :** అభ్యాస ఆలోచనాపరుడు (The Practicing Thinker) (సాధారణ పద్ధతి యొక్క అవసరాన్ని వ్యక్తిగతంగా గుర్తించడం)

5. **దశ :** ఆధునిక ఆలోచనాపరుడు (Advanced Thinker) (ఆచరణకు అనుగుణంగా వ్యక్తిగతంగా ముందుంటారు)

6. **దశ :** ప్రధాన ఆలోచనాపరుడు (The Master Thinker) (నైపుణ్యంగల, అంతుర్దృష్టితో ఆలోచించడం, రెండవ స్వభావం అవుతుంది)

విమర్శనాత్మక ఆలోచన వికాసం కలుగుతుంది. ఎపుడైతే, ఆలోచించడంలో తీవ్రమైన సమస్యలుంటాయని అంగీకరించినపుడు, మరియు సాధారణ అభ్యాసాన్ని ప్రారంభించాలి.

### 4.5.1.2 విమర్శనాత్మక ఆలోచనాపరులు - లక్షణాలు (Characteristics of Critical Thinkers)

సర్ ఫ్రాన్సిస్ బర్టన్, విమర్శనాత్మక ఆలోచనా పరులుగా భావించే వ్యక్తులలో ఈ క్రింది లక్షనాలను గమనించాడు.

- పరిశోధనాత్మకత (Inquisitiveness)
- వస్తువుల మధ్య సంబంధాలను మరియు వ్యత్యాసాలను చూడడం
- ప్రశ్నలు అడగడం
- ప్రతిస్పందించడం
- బహుళ కోణాల నుండి అభిప్రాయాలను పరిశీలించడం
- సాక్ష్యాలు, కారణాల ఆధారంగా వారి అభిప్రాయాలకు మరియు వాదనలకు మద్దతునివ్వడం
- మూలం (sources) యొక్క విశ్వసనీయతలను నిర్ధారించడం మరియు సమాచారం గురించిన స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం, అన్ని రకాల మోసాలకు అప్రమత్తంగా ఉండడం.

## 4.5.2 సంవిధాన చింతన, ఆలోచన (convergent thinking)

సంవిధాన (Convergent) ఆలోచన అనే పదాన్ని జాయ్ పాల్ గిల్‌ఫోర్డ్ (Joy Paul Guilford) సృష్టించాడు మరియు ఇది విలక్షణ ఆలోచనకు (divergent thinking)కు వ్యతిరేకమని సూచించాడు.

ఇది సాధారణంగా సృజనాత్మకత అవసరంలేని ప్రామాణిక ప్రశ్నలకు సరియైన సమాధానలు ఇవ్వడం. ఉదాహరణకు పాఠశాలలోని చాలా పనులు మరియు మేథస్సుకొరకు ప్రామాణిక బహుళ ఎంపిక పరీక్షలు. సంవిధాన చింతన/ (Convergent) ఆలోచన. అనేది ఒక రకమైన ఆలోచన ఇది ఒక సమస్యతో ఒంటరిగా, బాగా స్థిరపడిన సమాధానాలు రావడంపై దృష్టిసారిస్తుంది. ఇది ఒక ప్రశ్నకు ఒకే ఉత్తమ, సరియైన సమాధానం తీసుకోవడంపై దృష్టిసారిస్తుంది. సంవిధాన చింతన (Convergent thinking) వేగం (speed), ఖచ్చితత్వం (accuracy), తర్కం (logic) మరియు తెలిసినదే కేంద్రంగా, పద్ధతులను వినియోగించడం, నిల్వ సమాచారం సేకరించడం గురించి నొక్కిచెపుతుంది. ఇది కొన్ని పరిస్థితులలో అత్యంత ప్రభావితమైనది. ఎక్కడైతే ఒక సమాధానం తక్షణమే లభిస్తుందో, కేవలం గుర్తుకు తెచ్చుకోవడం లేదా నిర్ణయం తీసుకోవడంలో, వ్యూహాల ద్వారా పనిచేయడంలో ప్రభావితమవుతుంది.

సంవిధాన చింతన (Convergent thinking) యొక్క విమర్శనాత్మక అంశం : ఇది ఒక ఉత్తమమైన సమాధానానికి దారితీస్తుంది. సందిగ్ధతకు తావివ్వదు. ఈ దృక్కోణంలో, సమాధానాలు సరియైనవి లేదా తప్పుగా కావచ్చు సంవిధాన చింతన (Convergent thinking) ప్రక్రియ చివరలో చాలా సార్లు ఉత్తమైన సమాధానం పొందడమే అంతిమ పరిష్కారం.

సంవిధాన చింతన (Convergent thinking) జ్ఞానంతో ముడిపడి ఉంది. ఇది ప్రామాణిక పద్ధతుల ద్వారా ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని అనుసంధానం చేస్తుంది. సృజనాత్మకత యొక్క మరొక ముఖ్యమైన అంశం జ్ఞానం. ఇది ఆలోచనల యొక్క మూలం పరిష్కారాలకు మార్గాలను సూచిస్తుంది మరియు ప్రభావవంతమైన ప్రమాణాన్ని నవీనత/వింత (novelty)ను అందిస్తుంది. సృజనాత్మక సమస్య పరిష్కారంలో సంవిధాన చింతన (Convergent thinking) ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. ఒక వ్యక్తి ఎపుడైతే సమస్యాపరిష్కారానికి, విమర్శనాత్మక ఆలోచనను వినియోగిస్తాడో, వారు ఏ ఉద్దేశపూర్వకంగా ప్రమాణాలను ఉపయోగిస్తారు లేదా సంభావ్యతలను తీర్పులు చేయడానికి ఉపయోగిస్తారు.

### 4.5.2.1 తరగతిలో – ఆలోచన (Convergent thinking classroom)

అనేక సందర్భాలలో సంవిధాన ఆలోచన (Convergent thinking)ను ఆచరణాత్మకంగా వాడవచ్చు. ఒక పరీక్షలో బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం అనేది సంవిధాన ఆలోచన (Convergent thinking) యొక్క స్పష్టమైన ఉపయోగం. ఎపుడైతే ఒక విద్యార్థి అందుబాటులోనున్న సాధ్యమైన సమాధానాలను ఆలోచిస్తుంటే, వారు (Convergent) ఆలోచనలను, ప్రత్యామ్నాయాలు తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు. ఇది మాపనం చేయగల ఒకే ఉత్తమ పరిష్కారాన్ని కనుగొనడానికి అనుమతిస్తుంది. ఈ సందర్భంలో సంవిధాన చింతన (Convergent thinking) అందుబాటులో వున్న సమాధానాన్ని అంచనావేస్తుంది మరియు ఒక ఉత్తమ పరిష్కారం అన్ని ఎంపికలను పరిమితం చేయడానికి ఒక దానితో ఒకటి పోల్చడానికి సహాయపడుతుంది.

సంవిధాన చింతన (Convergent thinking) శిశువిద్యలో ఒక ప్రాథమిక సాధనం నేడు అనేక విద్యావకాశాలు బహుళ ఎంపికలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షల పనితీరుతో ముడిపడి ఉన్నాయి అందువల్ల చిన్న వయస్సు నుండే సంవిధాన చింతన (Convergent thinking)ను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది పిల్లలతో సరియైన పరిష్కారాన్ని రాబట్టుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది. పిల్లలలో సంవిధాన చింతన (Convergent thinking)ను ప్రోత్సహిం చేందుకు వివిధ మార్గాలున్నాయి. అవి జిగ్‌సా పజిల్స్ (jigsaw puzzles). ఒకే మార్గంలో వెళ్ళడం లేదా ఒకే సమాధానంగల సాధారణ గణిత ప్రశ్నలు. ఇది పిల్లలకు సంవిధాన చింతన (Convergent thinking)లో గణితం లేదా అవసరమైన బహుళ ఎంపికల వంటి విషయాలు, ఒక మంచి సమాధానాన్ని తీసివేసే ప్రాముఖ్యతను నేర్పుతుంది.

### 4.5.3 విలక్షణమైన ఆలోచన (Divergent thinking)

విలక్షణమైన ఆలోచన లక్ష్యం, స్వల్పకాలంలో ఒక అంశంపై అనేక / పలు ఆలోచనలను రూపొందించడం. ఒక స్థూల అంశాన్ని చిన్న చిన్న అంశాలుగా విడగొట్టి, తద్వారా అంతుర్దృష్టిని పొందడం జరుగుతుంది. విలోణమైన ఆలోచనలు సాధారణంగా ఆకస్మిక, స్వేచ్ఛాయుత పద్ధతిలో సంభవిస్తాయి. అలాంటి ఆలోచనలు యాదృచ్ఛిక (random), అసంఘటిత పద్ధతిలో సృష్టించబడతాయి. విలక్షణమైన ఆలోచనను అనుసరిస్తూ, ఆలోచనలు మరియు సమాచారంను సంవిధాన చింతన (Convergent thinking) ద్వారా వ్యవస్థీకృతం చేయబడతాయి. అంటే కొన్ని వ్యవస్థీకృత, నిర్మాణాత్మక మార్గంలో వివిధ ఆలోచనలను కలపడం.

#### 4.5.3.1 విలక్షణమైన ఆలోచన - ఉత్తేజపరిచే పద్ధతులు (Methods that Stimulate Divergent Thinking)

- **మేధోమథనం (Brainstorming)**

సృజనాత్మక, నిర్మాణాత్మక పద్ధతిలో ఆలోచనల జాబితాను రూపొందించే ఒక విధానమే మేధోమథనం. స్వల్పకాలంలో సాధ్యమైనంత ఎక్కువ ఆలోచనలను సృష్టించడం అనేది మేధోమథనం యొక్క ప్రధాన లక్ష్యం. మేధోమథనం యొక్క కీలక స్థానం “Piggy backing” లేదా ఒక ఆలోచననుపయోగించి ఇతర ఆలోచనలను ఉత్తేజిత పరచడం మేధోమదన ప్రక్రియ సమయంలో, అన్ని ఆలోచనలు నమోదుచేయబడతాయి, ఏ ఆలోచనను కూడా విస్మరించడంగాని, విమర్శించడంగాని చేయడం జరగదు. ఆలోచనల జాబితాను ఒకసారి ఏర్పాటు చేసుకున్న/ఏర్పరచుకున్న తర్వాత, ఆ ఆలోచనలను తిరిగి విమర్శించడం, వాటి ప్రయోజనాలను (merits) లేదా విలువలను (value) సమీక్షించడం జరుగుతుంది.

- **జర్నల్‌ను నడపడం (Keeping a Journal)**

ఆలోచించడం ద్వారా ఆకస్మికంగా వచ్చే ఆలోచనలను నమోదు/రికార్డు చేయడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. ఒక జర్నల్‌ను నడపడం వల్ల వివిధ విషయాలకు సంబంధించిన ఆలోచనలను

సేకరించడం, తర్వాత ఆలోచనలను ఒక మూల పుస్తకంగా రూపొందించడం జరుగుతుంది. ప్రజలు తరచుగా అసాధారణ సమయంలో, వివిధ ప్రదేశాలలో అంతుర్దృష్టి ఆలోచనలను కలిగి వుంటారు.

ఒక జర్నల్‌ను నడపడం వల్ల, ముందుగానే ఆలోచనలను గ్రహించడం, వాటిని తర్వాత, ప్రాథమికంగా రాసే దశలో, ఈ ఆలోచనలనుపయోగించి అభివృద్ధి చేయడం, నిర్వహించడం జరుగుతుంది.

### స్వేచ్ఛా రచన (Free writing)

ఎపుడైతే స్వేచ్ఛగా రచన చేస్తామో, ఒక వ్యక్తి ఒక ప్రత్యేక అంశంపై దృష్టిపెడతాడు. తక్కువ వ్యవధిలో దాని గురించి ఆగకుండా చాలా అంశాలు రాయగలుగుతాడు. ఒక విషయం గురించి, మన మనసులోకి వచ్చిన ఆలోచనలను ప్రూఫ్ రీడింగ్ (Proof reading) గాని, లేదా తిరిగి రాయడం (revise the writing) గాని లేకుండా రాయడం చేస్తాడు ఇది స్వల్పకాల వ్యవధిలో ఒక అంశంపై అనేక ఆలోచనలను ఉత్పన్నం చేయగలదు. తర్వాత ఆలోచనలను పునర్నిర్మాణం చేయడం లేదా సరియైన విధంగా రూపొందిచుకోవడం జరుగుతుంది.

### మానసిక చిత్రాలు (Mind or Subject Mapping)

మేధోమదన ఆలోచనలను, దృశ్యమానపు చిత్రాలు (visual map)గా లేదా చిత్రరూపంలో చూపించడం తెలియజేస్తాయి - మానసిక చిత్రాలు ఒక ప్రధాన ఆలోచన లేదా అంశంతో ప్రారంభించి, ఆ ప్రధాన అంశాన్ని వివిధ భాగాలుగా/శాఖలుగా చూపించడం జరుగుతుంది. ఇది ఆ అంశం యొక్క దృశ్యమాన చిత్రాన్ని (visual image) లేదా మ్యాప్‌ను సృష్టిస్తుంది. ఇది రచయితకు, విషయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి దోహదపడుతుంది.

### (Six Thinking Hats)

మానవ మెదడు విభిన్న మార్గాలలో ఆలోచిస్తుంది. అది ఉద్దేశపూర్వకంగా సవాలుచేయవచ్చు. అందుకే ప్రత్యేకమైన అంశాల గూర్చి ఆలోచిస్తూ, వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ఒక నిర్మాణాత్మక పద్ధతిలో ఉపయోగించడానికి ప్రణాళిక చేయబడుతుంది. ఎడ్వర్డ్ డి బోనో (Edward De Bono) మెదడును 6 విభిన్న కోణాలతో సవాలు చేయవచ్చునని తెలిపాడు. ఇందులోని ప్రతి కోణంలో మెదడు కొన్ని అంశాలను గుర్తించి, స్పృహ ఆలోచనలోనికి (conscious thought) తీసుకువస్తుంది. అవి భిన్న కోణాలకు రంగులు కేటాయించబడతాయి.

**తెలుపు** - దత్తాంశ (Data) మరియు సమాచారంపై దృష్టిసారిస్తుంది.

**ఎరుపు** - భావాలు (feelings), అంతర్దృష్టి (intuition), భావోద్వేగం (emotion)పై దృష్టిసారిస్తుంది.

**పసుపు** - ఆశావాదం, ప్రయోజనాలపై దృష్టిపెడుతుంది.

నోట్స్

**నలుపు -** జాగ్రత్తలు, విమర్శనాత్మక తీర్పుపై దృష్టి నిలుపుతుంది.

**ఆకుపచ్చ -** సృజనాత్మక ఆలోచనపై దృష్టిపెడుతుంది.

**నీలిరంగు -** ప్రక్రియల నియంత్రణ/మోటాకోగ్నిటిజం (meta cognition) పై శ్రద్ధ

**4.5.3.2 సృజనాత్మక ఆలోచన - దశలు (stages of creative thinking)**

సృజనాత్మకత కలిగిన వ్యక్తుల ఆలోచనా మార్గాలలో వ్యక్తిగత తేడాలున్నప్పటికి, పునరావృతమయ్యే విధానం వుంటుందని గ్రహం వల్లాస్ (Graham Wallas) కనుగొన్నారు. గ్రహం వల్లాస్ సృజనాత్మక ఆలోచన గురించి తన ఆర్ట్స్ ఆఫ్ థాట్, (Art of thought) 1926 అనే పుస్తకంలో ప్రస్తావించాడు. సృజనాత్మక ఆలోచన 5 దశలలో కొనసాగుతుందని తెలిపారు.

**1.వ దశ - సన్నాహక దశ (Preparation Stage) :** ఒక ముఖ్యమైన సమస్యకు, సృజనాత్మక పరిష్కారాన్ని అభివృద్ధిచేసే వ్యక్తి సాధారణంగా ఆ సమస్యకు, సంబంధించిన జ్ఞానాన్ని సేకరించడం, దానిపై పనిచేయడంపైనే దీర్ఘకాలం గడుపుతారు. సమస్యపై అవధానాన్ని వుంచి, సంబంధిత సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, వ్యవస్థీకరించే ప్రయత్నంచేయడం, నూతన ఆలోచనలు చేయడం, పూర్వపు అంశాలకు అనుసంధానం చేయడం వంటి ప్రక్రియలతో కూడుకొన్నది. సమస్యకు సంబంధించిన వాస్తవ అంశాల మధ్య సంబంధాన్ని రాబట్టి వివిధ విధానాలను అన్వేషించడం, వ్యక్తిలో అంతర్గత ప్రేరణను పెంపొందించడం.

**2.వ దశ : గుప్తదశ/పొదిగేదశ (Incubation Stage) :** సృజనాత్మక పరిష్కారాలు తరచుగా గుప్తదశ తర్వాత ఉద్భవిస్తాయి. సమస్యలో వ్యక్తి చురుకుగా పనిచేయడం అపేసి, ఇతర విషయాలలోనికి మరలడాన్ని గుప్తదశ/పొదగడం దశ సూచిస్తుంది.

ఈ దశలో వ్యవస్థీకరణ ప్రక్రియ జరిగి సమస్య అంతర్గతంగా అచేతన స్థితికి మారుతుంది. బాహ్యప్రక్రియ మనకు కనిపించదు. అంతర్గతంగా సమస్య నిక్షిప్తమవుతుంది.

**3.వ దశ : ప్రకాశం/అంతర్దృష్టి దశ (Illumination Stage) :** సృజనాత్మకత తరచుగా ఆకస్మిక ప్రకాశం లేదా అంతర్దృష్టిని కలిగి ఉంటుంది. కొన్ని సమయాలలో వ్యక్తులు కొన్ని నెలలుగా లేదా సంవత్సరాలుగా కోరుకుంటున్న పరిష్కారం యొక్క తొలి పరిష్కారాన్ని అకస్మాత్తుగా చూస్తారని వ్యక్తులు తెలియజేస్తారు.

అనూహ్యంగా వ్యక్తి సమస్యలోని అంతఃసంబంధాలను ప్రత్యక్షీకరిస్తాడు. తత్ఫలితంగా సమస్య పరిష్కారాన్ని పొందుతుంది. ఇది మెరుపులా సంభవిస్తుంది.

**4.వ దశ : మూల్యాంకన దశ (Evaluation Stage) :** ప్రకాశం (illumination)లో గననీయమైన శుద్ధీకరణ (refinement) అనుసరించాలి. ఆలోచన తప్పని సరిగా పనిచేసి, పరీక్షించదగిన రూపంలోకి తర్జుమా (translate) చేయబడి, ఆపై పరీక్షించబడాలి. సాక్ష్యాలు సూచించినపుడు మాత్రమే సృజనాత్మక పరిష్కారం తుది నిర్ణయానికి చేరుకుంటుంది.

**5.వ దశ : పునర్విమర్శ దశ (Revision Stage) :** తరచుగా అంతర్దృష్టి అసంతృప్తికరంగా మారుతుంది మరియు ఆలోచనాపరుడు సృజనాత్మక ప్రక్రియ ప్రారంభంలోకి తిరిగి వస్తాడు. ఇతర సందర్భాలలో అంతర్దృష్టి సాధారణంగా సంతృప్తికరంగా ఉంటుంది. కాని కొంత మార్పు అవసరం.

### 4.5.3.3 సృజనాత్మక ఆలోచనాపరుడు – లక్షణాలు (Characteristics of Creative Thinker)

వ్యక్తులు ఎవరైతే సృజనాత్మకంగా ఆలోచిస్తారో, అలాంటి వ్యక్తులలో కొన్ని సాధారణ లక్షణాలు వుంటాయి. లక్ష్యాత్మకత విషయాత్మకత పరీక్షల నుండి సేకరించిన సాక్ష్యాల ఆధారంగా సృజనాత్మక వ్యక్తులు ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంటారు.

- సంక్లిష్టత (complexity), దృగ్విషయంలో కొంత (phenomena) అసమతుల్యతను ఇష్టపడతారు.
- వారు మరింత క్లిష్టమైన మానసిక, ఎక్కువ వ్యక్తిగత సంబంధాలను కలిగి ఉంటారు.
- వారి తీర్పులలో వారే స్వతంత్రులు
- ఎక్కువగా స్వీయ (self assertive), ఎక్కువ అధిపత్యం (dominant) స్వభావం కల్గినవారు.
- ప్రేరిత నియంత్రణ కొరకు అణచివేతను తిరస్కరిస్తారు.
- మూర్తిమత్వకోణం, వ్యక్తిత్వ పరిమాణంను సృజనాత్మకతకు సంబంధించిన మూలంగా చూపవచ్చును.
- ఈ కోణంలో ఎక్కువమంది వ్యక్తులు, ఇతరులు నిర్ణయించిన సంప్రదాయక విధానాలను వ్యతిరేకిస్తారు. ఒక వేళ అది అప్రస్థమైనది లేదా తిరుగుబాటు లేదా ధృవీకరించినట్లుగా కనిపించినప్పటికి, వారికి నచ్చిన పనిని చేస్తారు.

సృజనాత్మక ఆలోచనా పరులు ఈ క్రింది విధంగా కనిపిస్తారు.

- ఆసక్తికరంగా
- సమస్యలను స్వీకరించే స్వభావం
- సవాళ్ళను ఆనందించడం
- ఆశావాది
- తీర్పులను రద్దుచేయగలవాడుగా
- కల్పన/ఊహలతో సౌకర్యవంతంగా వుండేవారు.
- సమస్యలను అవకాశాలుగా చూసేవాడు

నోట్స్

- సమస్యలను ఆసక్తికరమైనవిగా చూసేవారుగా
- సమస్యలు భావోద్వేగపరంగా ఆమోదయోగ్యమైనవిగా
- ఊహలను సవాలు చేసేవారుగా, సులభంగా వదలుకోనివాడుగా పట్టుదలకలవారుగా, కష్టపడేవారుగా కనిపిస్తారు.

### 4.5.3.4 సృజనాత్మక ఆలోచన - అడ్డంకులు (Barriers to Creative Thinking)

ఒక వ్యక్తి ప్రశ్నించకుండా వుండడం, ఏకాభిప్రాయాన్ని కల్గివుండడం వంటి లక్షణాలు, వ్యక్తి యొక్క సృజనాత్మక సామర్థ్యాలను నిరోధిస్తాయి. సృజనాత్మకతకు స్ఫూర్తి నివ్వడానికి బదులు, కేవలం సత్యం గూర్చి తెలుసుకోవాలి. ప్రతి వ్యక్తి అన్ని సమయాలలో సృజనాత్మకంగా ఆలోచించే సామర్థ్యాన్ని కలిగి వుంటారు. కాని ఊహజనిత మానసిక బ్లాక్స్‌ను కలిగి వున్నవారు ప్రస్తుతం వారు ఎక్కడున్నది తెలుసుకొని వాటిని తొలగించుకోవాలి.

**సృజనాత్మక ఆలోచనలకు కొన్ని అడ్డంకులు :** పక్షపాతం (prejudice), స్థిరత్వం (functional) అభ్యసించిన నిస్సహాయత, సరియైన సమాధానాన్ని ఎంపిక చేసుకునే ధోరణి - తార్కిక ఆలోచన - నిబంధనలను అనుసరించడం - ఆచరణాత్మకంగా వుండడం - (all work) - ఆటలు లేకపోవడం - క్లిష్టమైన పనిని చేయడానికి ప్రయత్నించకపోవడం లేదా బాధ్యతగా, గంభీరమైన/ నిష్కపటమైన వ్యక్తిగా ఉండడం, - సందిగ్ధతను తప్పించుకోవడం - తప్పని తప్పుగా నమ్మడం మరియు సృజనాత్మకతపై నమ్మకం లేకపోవడం.

సృజనాత్మకతను మేలుకొలిపే ప్రక్రియ, ఆధ్యాత్మిక జ్ఞానోదయం కోరుకునే వారి మార్గాన్ని పోలి వుంటుంది. వ్యక్తులు ఇప్పటికే సృజనాత్మకతను కలిగి ఉంటారు. కాని వారి భ్రమలన్నింటిని (delusions) తొలగించుకోవాలి.

### 4.5.3.5 సృజనాత్మక ఆలోచన - పెంపొందించే మార్గాలు (ways to foster creative thinking)

పిల్లల జీవితాలలో ఉపాధ్యాయుడు మరియు ముఖ్యమైన, ప్రాముఖ్యతగల ఇతరులు సృజనాత్మకతను ప్రోత్సహించడానికి దోహదపడతారు. సృజనాత్మకతను ప్రోత్సహించే అత్యంత సాధారణమైన మార్గాలు క్రింద ఇవ్వబడినాయి.

- విస్తృతమైన, గొప్ప జ్ఞాన పునాదిని అభివృద్ధి పరచడం
- స్వాతంత్ర్యాన్ని పెంపొందించడం
- సారూప్యాల (analogies) ఉపయోగాన్ని ప్రోత్సహించడం
- ఉత్సుకతని (curiosity) ప్రోత్సహించడం
- అనుకూల ప్రభావాన్ని పెంపొందించుకోవడం

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

4. ఎడ్వర్డ్ డి బోనో సూచించిన 6 ఆలోచన హ్యాట్ (thinking hat)లలో నీలి వర్ణపు (thinking hat) దేనిని సూచిస్తుంది.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

5. సృజనాత్మక ఆలోచనలోని వివిధ దశలను తెలపండి

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 4.6 ఆలోచన ఆధారంగా, హేతుబద్ధ నిర్ణయాలు తీసుకోవడానికి బాల సాధికారత

ఈ ప్రపంచంలో అన్ని ప్రాణులు నిర్ణయాలు చేస్తాయి. జీవితంలోని ప్రతి సెకనులో నిర్ణయాలు చేస్తుంటాం. ఏమి ధరించాలి? ఏమి కొనాలి? ఏమి తినాలి? ఏమి చెప్పాలి? ఏమి తీసుకోకూడదు? ఏమి ఉపయోగించకూడదు? ఏమి చూడకూడదు?... ఈ ప్రశ్నల సమాధానాలే నిర్ణయాలు తీసుకునే ఉత్పత్తులు (products of decision making).

నిర్ణయాల ప్రభావం మరియు సామర్థ్యం దాని నాణ్యతను నిర్ణయిస్తుంది. జీవితంలోని ప్రతి అంశానికి, నిర్ణయాలు తీసుకోవడానికి వ్యక్తి అవసరం. మంచి నిర్ణయాలు తీసుకోవడం వల్ల సున్నితమైన విజయవంతమైన జీవితాన్ని పొందగలం.

### 4.6.1 సరియైన నిర్ణయాలు తీసుకోవడం (Decision making)

చర్య లేదా ప్రత్యామ్నాయాల వివిధ కోర్సుల మధ్య ఎంచుకోవడమే సరియైన నిర్ణయాలు తీసుకోవడం అనే ప్రక్రియ. మరో మాటలో చెప్పాలంటే మనం ఎన్నుకోవలసిన అనేక ప్రత్యామ్నాయాలతో అందించబడిన, ఒక విధమైన సమస్యాపరిష్కారం. ఒక పరిపూర్ణ హేతుబద్ధ నిర్ణయాలు తీసుకునే వాడు ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకుంటాడు.

- ప్రయోజనం (utility) లేదా విలువలు (value) యొక్క ఫలితాలు ప్రతి ప్రత్యామ్నాయాన్ని ఇవ్వవచ్చు.
- అటువంటి ఫలితాలు నిజానికి సంభవిస్తాయనే సంభావ్యత.
- నిర్ణయం తీసుకోవడం అనేది ప్రయోజనం (utility) ఆధారంగా తీసుకోబడుతుంది. (విలువ యొక్క ఉత్పత్తి మరియు ప్రతి సాధ్యమైన ఫలితం యొక్క సంభావ్యత ఆధారంగా)

నోట్స్

### 4.6.2 నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రభావితం చేసే అంశాలు (factors influencing decision making)

పరిష్కారం (heuristics) అన్వేషణ; (framing) మరియు (escalation of commitment) నిబద్ధత పెంపు పెరుగుదల అనేవి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధానకారకాలు. పరిష్కారం (Heuristics) అనేవి మానసిక సూత్రాలు. అవి వేగ వంతమయిన మరియు సమర్థవంతమైన పద్ధతిలో నిర్ణయాలు, తీర్పులు చేయడానికి ఉపయోగపడతాయి. గత అనుభవాల నుండి పరిష్కారాలు (Heuristics) సేకరించబడ్డాయి, సహేతుక (మంచి) ఎంపికలను త్వరగా మరియు సమర్థవంతంగా చేయడానికి సరళమైన మార్గదర్శకాలను అందిస్తాయి.

పరిష్కారాల లభ్యత (availability heuristic,) ప్రాతినిధ్య (heuristic) మరియు (anchoring) సర్దుబాటు పరిష్కారాలు అని (3) సాధారణంగా ఉపయోగించే (heuristic) పరిష్కారాలు.

కూర్పు (Framing) అనేది వ్యక్తులు నిర్ణయం తీసుకోవడంలో ప్రభావం చూపే మరొక అంశం. కూర్పు (Framing) అనేది లాభాలు లేదా నష్టాలు పరంగా సంభావ్య ఫలితాల గురించి సమాచారం ఇస్తుంది. ఒక వేళ సమాచారం యొక్క ప్రాముఖ్యత నష్టం అయితే ప్రజలు దానిని ఒక ఎంపికగా పరిగణించరు. మానవులు ఆలింగనం, సానుకూల సమాచారం సహజమైన ధోరణిని కలిగివున్నారు. అందువల్ల నిర్ణయాలు తీసుకోవడంపై కూర్పు (Framing) ముఖ్యమైన ప్రభావాన్ని కల్గిఉంటుంది. నిబద్ధత పెరగడం (Escalation of commitment) అనేది, చెడు నిర్ణయాలు తీసుకోవడం అనే ధోరణి కూడా, వాటితోగల సంబంధం ఉన్న నష్టాలు కూడా పెరగడం.

### 4.6.3 సరియైన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో 6 దశలు (six steps decision making process)

6 దశల నిర్ణయం తీసుకునే పద్ధతి, హేతుబద్ధ నిర్ణయాన్ని తీసుకునే ప్రక్రియ. అది ఆలోచన గురించి, ఆధారమైన దాని గురించి, వివిధ ప్రత్యామ్నాయాలను పోల్చడం మరియు విశ్లేషించడం.

దశలు క్రింది విధంగా వున్నాయి.

- పరిస్థితి (situation) కావలసిన ఫలితంను నిర్వచిస్తుంది.
- పరిష్కారం, ఎంపికలను గుర్తించడం
- పోల్చడం, ప్రతి ప్రత్యామ్నాయం మరియు దాని పర్యవసానాలకు విరుద్ధంగా వుండడం.
- నిర్ణయాలు తీసుకోవడం లేదా ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకోవడం
- ఒక కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన మరియు అమలు చేయడం
- ఫలితాలను విశ్లేషించడం



నోట్స్

- పిల్లల నిర్ణయాలు ఎలా తీసుకోవాలి, అనేది పిల్లలకు నేర్పడానికి దీనిని పాఠశాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు.
- ఇతర నైతిక నిర్ణయాలు తీసుకునే నమూనాతో పోల్చినపుడు 6 దశల నిర్ణయాలు తీసుకోవడం అనే ప్రక్రియ తక్కువ సంక్లిష్టమైనది.

ఈ నమూనాలను సంస్థలలో ఉపయోగిస్తారు. తర్వాత ఉద్యోగులు దారి హోదా మరియు బాధ్యతలకు తగిన నిర్ణయాలు తీసుకునే అధికారం కలిగి ఉంటారు.

## 4.6.4 పిల్లలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆలోచనలు ఎలా దోహదపడతాయి

ఎల్లప్పుడు సరియైన విధంగా, ఖచ్చితంగా నిర్ణయాలు తీసుకోవడం అనేది ఒక ఎండమావి వంటిది. కాని ఈ క్రింది మార్గదర్శకాలు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎక్కువ సార్లు సరియైన నిర్ణయం తీసుకోవడంలో దోహదపడతాయి. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, తక్షణమే మన మనస్సుకు వచ్చే సమాచారం ఆధారంగా తీసుకునే నిర్ణయాలు ఖచ్చితమైనవి కాకపోవచ్చు. అందువల్ల గుడ్డిగా మెదడును విశ్వసించకుండా, జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. విమర్శనాత్మక, సృజనాత్మక ఆలోచనలు సరియైన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి.

ఎపుడు వాటి ముఖ విలువలతో పరిస్థితులను అంచనావేయవద్దు. వివిధ అవకాశాలను ప్రశ్నించాలి, సందేహాలను స్పష్టంగా తెలుసుకోవడానికి ధైర్యం అవసరం అవుతుంది. విమర్శనాత్మక ఆలోచనలు మీరు తీసుకునే నిర్ణయాలను నిర్ధారిస్తాయి.

- నిర్ణయాలు తీసుకునే ముందు వశ్యత (Flexibility) అవసరం
- నిర్ణయాలు తీసుకోవడంలో చాలా ప్రయత్నాలు అవసరమవుతాయి. తీసుకున్న ఒక నిర్ణయాన్ని యథాతథంగా వుంచడానికి అవకాశం ఉంది. మెరుగైన ఫలితాలు పొందడానికి, ఒకవేళ మీ నిర్ణయాన్ని మార్చాలని అనుకుంటే, అలా చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలి.
- విమర్శనాత్మక ఆలోచన; ప్రారంభ నిర్ణయాలలోనే చిక్కుకొని పోకుండా ఉండడానికి వ్యక్తికి ఉపయోగపడుతుంది. తద్వారా తీవ్ర పరిణామాలను నివారిస్తుంది.
- ఎల్లప్పుడు అందుబాటులో ఉన్న అంశాలన్నింటిని పరిగనిస్తూ, నిర్ణయాలు తీసుకోవాలి. మీకు అందుబాటులో ఉన్న తెలిసిన అంశాలు/ఎంపికలే అందుబాటులో వున్నాయని అనుకోకూడదు.

విమర్శనాత్మక ఆలోచన మరియు సృజనాత్మక ఆలోచనలు, ఇటువంటి పరిస్థితులలో చేయూత నిస్తాయి. మంచి ఆలోచనాపరుడే మంచి పౌరుడు. నేటిపిల్లలే రేపటి పౌరులు కాబట్టి, ప్రపంచ భవిష్యత్తు వారి చేతుల్లో సురక్షితంగా వుండాలంటే, పిల్లలని సరియైన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రోత్సహించాలి.

హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం; సమవయస్సుల ఒత్తిడి నుండి, సరియైన మార్గంలో జీవించడానికి దోహదపడతాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 5**

6. హేతుబద్ధ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలలోని దశలను విశదీకరించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 4.7 తరగతిగదిలోని పిల్లలలో ప్రశ్నించే నైపుణ్యాన్ని పెంపొందించడం (Facilitating Questioning Skill Among Children in Classroom)

మనకు కావలసిన లేదా అవసరమైన దానిని పొందడానికి సాధారణంగా ప్రశ్నలను ఉపయోగిస్తాం. ప్రశ్నలు మానవుని భావప్రసార వ్యవస్థలో ముఖ్యమైనవి మరియు ఇవి మానవ మనుగడలో సమాచారాన్ని మార్పిడి చేసుకోవడంలో ఉపయోగపడతాయి. పిల్లలకు నేరుగా సమాధానాలను బోధించడానికి బదులుగా, ఎలా ప్రశ్నించాలో వారికి తెలియజేయాలి. అపుడే వారు ప్రశ్నలకు స్వయంగా సమాధానాలు కనుగోగలుగుతారు.

### 4.7.1 ప్రశ్నించే నైపుణ్యం అంటే ఏమిటి? (What is Qestioning Skill)

ప్రశ్నించే నైపుణ్యం, పరిస్థితులు, వస్తువులు, భావనలు మరియు ఆలోచనల గురించి ప్రశ్నలు రూపొందించి, ప్రతిస్పందించడంలో సామర్థ్యం గురించి తెలుపుతుంది. ప్రశ్నలను తమకు తామే తయారుచేసుకోవచ్చు లేదా ఇతర వ్యక్తుల నుండి తీసుకోవచ్చు. తక్కువస్థాయి ప్రశ్నలు (low-level questions), అధిక స్థాయి ప్రశ్నలు (High level questions) అని రెండు రకాలు. తక్కువ /నిమ్న స్థాయి ప్రశ్నలు (low-level questions) మనసులోనున్న సమాచారాన్ని గుర్తుకు తెచ్చుకోవడానికి అవసరపడతాయి. అవి ఒక విషయం జ్ఞానంపై వ్యక్తిగత స్థాయిపై పనిచేస్తాయి.

ఉన్నత స్థాయి ప్రశ్నలు కేవలం జ్ఞప్తికి తెచ్చుకోవడానికి (recall) మాత్రమే కాకుండా సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి అవసరపడతాయి. సమాచారాన్ని అవగాహన చేసుకోవడం, అన్వయించడం, విశ్లేషించడం, సంశ్లేషణ & మూల్యాంకనం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటారు.

ఉన్నత స్థాయి ప్రశ్నలు, వివరణ (description) మరియు పోలిక (comparison) అని రెండు రకాలు. వివరణాత్మక ప్రశ్నలకు, పరిశీలించడం లేదా ఉదాహరణల ద్వారా ఒక వస్తువును వివరించడం, ప్రదర్శనలు, మ్యాప్‌లు గ్రాఫ్‌లు లేదా టేబుల్స్ అవసరమవుతాయి. పోలిక ప్రశ్నలకు రెండు అంతకంటే వస్తువులు లేదా ఆలోచనలు మరియు (statements) లేదా ఉదాహరణలు, సారూప్యాలు లేదా బేధాలను గుర్తించడానికి అవసరమవుతాయి.

ఇంకా సంవిధాన ప్రశ్నలు (convergent questions) మరియు విలక్షణ ప్రశ్నలు కూడా వుంటాయి. సంవిధాన ప్రశ్నలు (convergent questions) కు ఒకే సరియైన సమాధానం ఉంటుంది. కాని విలక్షణ ప్రశ్నలు (divergent questions) కు మాత్రం ఒకటి కంటే ఎక్కువ సరియైన సమాధానలను కల్గిఉంటాయి.

### 4.7.2 పిల్లల్లో ప్రశ్నించే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం (Development of Questioning Skills in Children)

ప్రశ్నించడంలో మాట్లాడడం, వినడం ముఖ్యమైన అంశాలు, వీటిని చిన్న (తనం)నాటి నుండే పిల్లలతో పెంపొందించాలి. పాఠశాలలో ఈ నైపుణ్యాలు అనుభవాల ద్వారా అభివృద్ధి చేయబడతాయి మరియు చిన్న పిల్లలు ఇది ఏమిటి? వంటి ప్రశ్నలను మాటల ద్వారా అడుగుతుంటారు.

పిల్లల సంభాషణ నైపుణ్యం ముఖ్యంగా ప్రారంభసంబంధాల నాణ్యత మరియు వారు పెరిగే పరిసరాల నాణ్యతపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.

విమర్శనాత్మక ఆలోచనాభివృద్ధికి, ప్రశ్నించే ధోరణి మరియు సందేహాలు అడగడం అనేవి ప్రాథమికమైనవి.

### 4.7.3 విద్యారంగంలో ప్రశ్నించే వ్యూహాలను ఉపయోగించడం

ప్రశ్నించే వ్యూహాలు ఉపాధ్యాయులకు తరగతిలో ఇంటిపని (homework), నియోజనాలు (assignments) రూపొందించడానికి, పరీక్షలు రాయడం వంటి భాగస్వామ్య కార్యకలాపాలను ప్రభావవంతంగా నిర్వహించడానికి సహాయపడతాయి. అంతే కాకుండా ఇవి వారి లక్ష్యాలను, గమ్యాలను (objectives & goals) సాధించడానికి దోహపడతాయి.

ప్రశ్నించే వ్యూహాలు విద్యార్థులను ప్రోత్సహించడానికి, ఆసక్తిని కలిగించడానికి, దురభిప్రాయాలను బహిర్గతం చేయడం, విశ్లేషించడం ఆలోచనలను మార్గనిర్దేశం చేయడానికి, క్రమశిక్షణ, నిర్వహించడం మరియు నియంత్రించడం వంటి విధులు నిర్వహించడంలో దోహదపడుతుంది. బలాలు, బలహీనతలును నిర్ధారించడానికి, విద్యార్థుల భావనలను అవగాహన చేసుకోవడంలో, విద్యార్థులు ప్రతిస్పందనలు చేయడంలో, విద్యార్థుల ఆసక్తుల గురించి అంతరదృష్టి (insight)ని పొందడానికి, విద్యార్థులలో ప్రోత్సహాన్ని పెంపొందించేందుకు, విద్యార్థులు నిర్మాణాత్మకంగా అభ్యసించడానికి, విద్యార్థులు వాస్తవిక అంచనాలను (realistic expectations) ఏర్పరచుకోవడానికి, సమాచారాన్ని సంగ్రహించేందుకు, భావనలను అనుసంధానిచడంలో, విద్యార్థుల పరిపుష్టి (feedback)ని అందించడానికి మరియు శ్రవణ నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడతాయి.

ప్రశ్నించడం – వ్యూహాలు, విద్యార్థులకు పరీక్షలలోని ప్రశ్నలను వర్గీకరించడానికి, పరీక్షలకు సమర్థవంతంగా సన్నద్ధంకావడానికి సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది జట్టు (సమూహ) అధ్యయనంలో, వ్యక్తిగత విషయ జ్ఞానాన్ని పరీక్షించడానికి, నిర్దిష్ట అంశాలపై దృష్టిని కేంద్రీకరించడంలో

ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి విద్యార్థుల సామర్థ్యాలను స్పష్టపరచడానికి (to clarify), పునఃవ్యవస్థీకరించడానికి/గుర్తించడానికి (reorganize), నూతన సమాచారాన్ని ఖచ్చితంగా వివరించడానికి సహాయపడతాయి. ప్రశ్నించడం (Questioning), స్వీయ అంచనాకు, (self-assessment) అలాగే స్వీయ పర్యవేక్షణ (self-monitoring)కు దోహదపడుతుంది.

### 4.7.4 ప్రశ్నించడం – ప్రయోజనాలు (advantages of questioning)

ప్రశ్నలు లేదా ప్రశ్నించే విధానాలు (techniques), అభ్యసకుల సాధన (achievement), వైఖరులు (attitudes) మరియు ఆలోచన నైపుణ్యాలపై ప్రభావాన్ని చూపిస్తాయి. ప్రశ్న యొక్క స్థాయిని అనుసరించే సమాధానం పొందడం జరుగుతుంది. ఉన్నత స్థాయి ప్రశ్నలకు సమయాన్ని ఇవ్వడం (wait-time), మళ్ళించడం (redirection), చేదించే విధానాలు (probing techniques) మొదలైనవి, సాధనను (achievement) మెరుగుపరుస్తాయి. ఇవి సరళంగా (flexible), విస్తృతంగా అన్వయించడానికి (applicable) అనువైనవిగా వుండడం, ప్రశ్నించడం – వ్యూహాల యొక్క మరొక ప్రధాన ప్రయోజనం. ఇవి వివిధ విషయాల అవసరాలకు అనుగునంగా, వివిధ రకాలైన సమాచారం, వివిధ స్థాయిల మధ్య పోటీకి అనువుగా ఉంటాయి. ప్రశ్నించే వ్యూహాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా ఒకే విధంగా ఉపయోగించవచ్చు. విద్యార్థులు ఒక (facilitator) సౌజన్యకర్త సహాయంతో ప్రశ్నించే వ్యూహాలను ఉపయోగించవచ్చు లేదా తను స్వయంగానే తన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు.

### 4.7.5 తరగతిలోని పిల్లలలో ప్రశ్నించే నైపుణ్యాలను పెంపొందించడం మార్గదర్శకాలు (Guidelines To Enhance Questioning Skills Among Children In Classroom)

- పిల్లలు ప్రశ్నించడంలో విశ్వసనీయతను, ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టించడం.
- విభిన్న ప్రశ్నలను (divergent questions) ప్రోత్సహించడం.
- ఔను (yes) కాదు (no) అని మాత్రమే సమాధానం వచ్చే ప్రశ్నల సంఖ్యను తగ్గించడం.
- సరియైన సమాధానంతో చర్చను ఆపకుండా కొనసాగించడం.
- ప్రశ్నించడం, సమాధానం ఇవ్వడం మధ్య సమయం (wait-time)ను కనీసం 5 సెకనులకు పెంచడం
- సరియైన చోట ఆపేసమయం/నిలచే సమయాన్ని ఇవ్వడం (Provide good halting times)
- శ్రవణ నైపుణ్యాలు పద్ధతులను (listening techniques) అభివృద్ధి పచడం
- నిశ్శబ్ద సమాయాన్ని అభివృద్ధి చేయడం (Develop silent time)
- అభివృద్ధి స్థాయికి తగిన ప్రశ్నలను అభినందించడం/మెచ్చుకోవడం

- మంచి ప్రశ్నించే నైపుణ్యాలను పెంపొందించడం.
- పాఠం, క్విజ్, లేదా నియోజనంలలో విద్యార్థులను వారి స్వంత ప్రశ్నలను తయారుచేయడంలో ప్రోత్సహించడం.
- ప్రోత్సాహకరమైన రీతిలో ప్రతిస్పందించడం.
- ఆసక్తి కరమైన విషయాలను చర్చించడం.

## 4.8 ఆలోచించే నైపుణ్యాలను పెంపొందించడంలో పాఠశాల మరియు ఉపాధ్యాయుల పాత్ర

మానవ వికాసానికి దోహదపడే ప్రక్రియ విద్య ఇది మేధో (Intellectual) లేదా మానసిక వికాసం (Mental development), ఆలోచనాశక్తిని పెంపొందించడం ద్వారా సాధ్యపడుతుంది. ఆలోచన ప్రక్రియను/విధానాన్ని పెంపొందించడానికి, ఉపాధ్యాయుడు తన విద్యార్థులను అవగాహన చేసుకొని, అవసరమైన విధానాలను ఉపయోగిస్తూ, సరియైన విధంగా వారు ఆలోచించడానికి ప్రయత్నం చేసే విధంగా ప్రోత్సహించాలి. ఆలోచన శక్తిని పెంపొందించడానికి, బోధన మరియు సూచనలను ప్రణాళిక చేయడం మరియు వ్యవస్థీకరించడం చేయాలి. ఆలోచన శక్తిని పెంపొందించడానికి/మెరుగుపరచడానికి ఈ క్రింది పరికరాలను వినియోగించవచ్చు.

- బోధించడం మరియు సూచనల (instruction)లక్ష్యాలు
- పాఠ్య ప్రణాళికాభివృద్ధి (Curriculum development)
- పాఠ్యపుస్తకాలు మరియు బోధనాభ్యసన సామగ్రి (instructional material)ని తయారుచేయడం/సిద్ధం చేయడం
- బోధనా పద్ధతులు మరియు బోధనా విధానాలు (Methods of teaching and techniques of teaching)
- బోధనా నమూనాలు (Models of teaching)
- మూల్యాంకనం మరియు లోపనిర్ధారణ
- నివారణ Remedial teaching and బోధన instruction

### 4.8.1 పిల్లలలో ఆలోచనా నైపుణ్యాలను ఉపాధ్యాయులు ఎలా పెంపొందించగలరు? (ఉపాధ్యాయుడు పిల్లలలో ఆలోచనానైపుణ్యాలను పెంపొందించడం)

- ఆలోచన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి బోధనా వ్యూహాలను ఉపయోగించాలి.

నోట్స్

- ఎపుడైతే విద్యార్థులు అభ్యసనలో విజయవంతం అవుతున్నాడో, అపుడే వారిపై, వారి ఆలోచన నైపుణ్యాలపై దృష్టిసారించాలి.
- విద్యార్థులు వివిధ అంశాలను అభ్యసించిన తర్వాత, వాటిపై చర్చించడానికి వారి ప్రతిస్పందనలను తెలియజేయడానికి ప్రోత్సహించాలి.
- విద్యార్థులు అలా ఎందుకు చేశారో, విద్యార్థులను అడగడం ద్వారా, వారి ఆలోచనలను తెలియజేయడం ద్వారా; వారి ఆలోచనాపైపుణ్యాలను విజయవంతంగా ఉపయోగించవచ్చు.
- విద్యార్థులు స్వయంగా ఆలోచించడాన్ని ప్రోత్సహించాలి. ప్రారంభదశలో, వారి ఆలోచనలను బిగ్గరగా మాట్లాడడం అవసరం కావచ్చు కాని తర్వాత స్థాయిలో నిశ్శబద్దంగానే ఆలోచించుకోగలుగుతారు.
- విద్యార్థులు ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవడానికి సహాయం చేయాలి. తద్వారా వారిలో స్వీయ ఆలోచనలను సమర్థవంతంగా వారి పనులను నిర్వహించగల్గుతారు.
- అనేక ఆలోచనానైపుణ్యాల నియత స్వభావం గుర్తించాలి. ఈ నైపుణ్యాలను ఉపయోగించడం ఎలాగో తెలుసుకోవడం ముఖ్యం, అందువల్ల విద్యార్థులకు వాటి వినియోగంలో సహాయపడాలి.
- ఇవ్వబడిన పాఠం యొక్క అంశాల బదలీని ప్రోత్సహించాలి. ఒకదానికి మరొక దానికి మధ్య సంబంధాలను నొక్కి చెప్పాలి.
- వివిధ సందర్భాలలో సముపార్జించిన జ్ఞానాన్ని అనుసంధానం చేసుకోవడాన్ని ప్రోత్సహించాలి.
- అభ్యాసకుల అవగాహనను సరియైన విధంగా విశ్లేషించి పరిపుష్టిని అందించాలి.
- వ్యూహాల గురించిన జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, ఈ విలువైన వ్యూహాలు మరియు వాటిని ఎలా ఉపయోగించాలి అనే దానిపై కూడా దృష్టి సారించాలి.
- విద్యార్థుల అసలు ఆలోచనా వ్యూహాలను, చాలా వరకు పూర్తిగా బదిలి/ మార్పిడి చేయలేదని తెలుసుకోవాలి. ఈ నైపుణ్యాలు సాధారణీకరించడంలో ఎపుడు ఉపయోగకరంగా ఉంటాయి.
- సమాచారాన్ని చేస్తున్నపుడు, వివిధ పద్ధతుల వినియోగం మరియు పర్యవేక్షణలో అభ్యాసకులకు సహాయాన్ని అందించాలి. ఈ సహాయం చేయడం, చెక్ లిస్ట్ నుండి వివరాణాత్మ బోధనా కార్యక్రమాల వరకు ఉంటాయి.
- ఎక్కువగా ఆధారపడడాన్ని నివారించాలి. ఆలోచనా నైపుణ్యాలు ప్రారంభ, అభివృద్ధి దశలలో అవసరమైనప్పటికి అంతిమ లక్ష్యం స్వీయ నియంత్రణయే.
- ప్రభావవంతమైన, వ్యక్తిత్వ అంశాలు, అలాగే ఆలోచనానైపుణ్యాలు, జ్ఞానాత్మక అంశాలపై దృష్టి సారించాలి.

- ఆలోచనా నైపుణ్యాలు పరిమిత అభ్యసన వనరులకు పోటీగా అభ్యాసనను అపలేవు.
- అవి విద్యార్జనకు అంకితమై ఉండాలి.
- ఉన్నత క్రమమైన కార్యకలాపాలతో కలిసి పనిచేయడాన్ని విద్యార్థులలో ప్రోత్సహించాలి. తద్వారా ఒకరినొకరు ఆలోచిస్తూ, నైపుణ్యాలను పెంపొందించుకోగలుగుతారు. వివిధ ఆలోచనా వ్యూహాల తులనాత్మక ప్రభావాన్ని విశ్లేషించగలుగుతారు.

## 4.8.2 పిల్లలలో ఆలోచనా నైపుణ్యాల అభివృద్ధి

ఆలోచనానైపుణ్యాల అభివృద్ధికి, (brain gym) కార్యకలాపాలు (activities) పునాదులుగా ఉపయోగపడతాయని సాక్ష్యాధారాలు సూచిస్తున్నాయి. అటువంటి కార్యకలాపాలను పిల్లలు పాఠశాలకు వెళ్ళే ప్రారంభదశ నుండే ఉపయోగించడం ప్రారంభించాలి. ఈ కార్యకలాపాలు విద్యార్థులను వైవిధ్యమైన మార్గాలలో ఆలోచించడాన్ని ప్రోత్సహిస్తాయి. అంతర్గత మానసిక ప్రక్రియ విశ్లేషణకు అవసరమైన శబ్ద సాధనాలను అందించడం; విద్యార్థుల ఆలోచనను మెరుగుపరచడానికి ఒక మార్గం. ప్రాథమిక పాఠశాల ప్రారంభ సంవత్సరాలలో, ఉపాధ్యాయులు వివిధ రకాల చర్చా కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తారు. అది వారి ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో దోహదపడుతుంది. విద్యార్థులు తమ ఆలోచనలను, అభిప్రాయములను స్వేచ్ఛగా వ్యక్తపరచే విశ్వాసాన్ని పొందుతారో, ఉపాధ్యాయులు వారి ఆలోచనా నైపుణ్యాలను ప్రశ్నించే విధానం ద్వారా పెంపొందించగలుగుతారు.

Thinking hats అనేది తరగతిలో ఒక ఉపయోకరమైన భావన. ఇది ఒకే అంశంపై విభిన్న ప్రతిస్పందనలను రాబడుతుంది. వివిధ విషయాలలో పిల్లల ఆలోచనా విధానాలను ప్రోత్సహించడానికి సహాయపడే అనేక నిర్దిష్టమైన బోధనా పద్ధతులు గుర్తించబడ్డాయి. ఉదాహరణకు Odd One అనే పద్ధతి, విభిన్న విషయాలలో కీలక అంశాలపై విద్యార్థుల అవగాహనను గుర్తించడానికి దోహదపడుతుంది. ఈ వ్యూహం ఉపాధ్యాయుడు బోధించిన జ్ఞానాన్ని, పిల్లలు వినియోగించుకునే జ్ఞానం, పదజాలం (vocabulary) గురించి తెలియజేస్తుంది. ఈ విధానం ఆలోచన మరియు తార్కికతను (thinking and reasoning) ప్రోత్సహిస్తుంది. భావనాచిత్రం (Concept mapping) విద్యార్థుల ఆలోచనలను కనిపించే విధంగా మరియు రాయడంలో నిమగ్నం చేస్తుంది. కొత్త, నూతన, సంబంధిత ఆలోచనలతో కేంద్ర ఆలోచనకు రావడం జరుగుతుంది.

విద్యా సంబంధిత సాఫ్ట్‌వేర్ (software), విద్యార్థులను ప్రశ్నలు అడగడం, ఆధారాలు ఇవ్వడం, దర్యాప్తు మార్గాలను సూచించడం, సలహాలు ఇవ్వడం చేస్తూ ఒక ఉపాధ్యాయుడి లాగా వ్యవహరిస్తుంది. అంతేకాకుండా ఇది అభ్యాసకులు చర్చించడానికి, ఆలోచనలు అన్వేషించేటపుడు ఇది ఒక వనరుగా కూడా పనిచేస్తుంది. పిల్లల ఆలోచనానైపుణ్యాలను, అభ్యాసనానైపుణ్యాలను కంప్యూటర్ అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. పిల్లల్లో ఆలోచనను, చర్చను ప్రోత్సహించడం, కంప్యూటర్‌ను వినియోగించే విధానాలను తెలుసుకోవడం ఉపాధ్యాయునికి ఒక సవాలు.

నోట్స్

విద్యార్థులకు సమర్థవంతంగా ఆలోచించే అలవాటును నేర్పినపుడు/బోధించినపుడు పిల్లలు ఆత్మ విశ్వాసంతో పెరుగుతారు. తద్వారా అభ్యసన సుసంపన్నం అవుతుంది. పిల్లలు భవిష్యత్తులో సవాళ్ళను ఎదుర్కొవడానికి బాగా సిద్ధపడతారు.

## 4.9 సారాంశం

సైన్స్ మొత్తం రోజువారి ఆలోచనల యొక్క పరిష్కారం (refinement) కంటే ఎక్కువేమికాదు.

– ఆల్బర్ట్ ఐనిస్టీన్

ఆలోచనా సామర్థ్యాన్ని వృద్ధిచేయడం వల్ల ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. ఆలోచనానైపుణ్యాలను వృద్ధి చేయడం వల్ల అనేక విజయాలను సాధించవచ్చు, విజయవంతం కావచ్చు; సామాజిక జీవనంలో ప్రకాశించవచ్చు. భావోద్వేగ, సామాజిక, ఆర్థిక పరిపక్వత సాధించవచ్చు, ఒకరి ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడం వల్ల, వారిలోని తీవ్రంగా ఉండే దూకుడు (aggressive) ధోరణులను, చెడు నిగ్రహం (bad temper) మరియు దురభిప్రాయ ధోరణులు గణనీయంగా తగ్గుతాయని డా।। ఎడ్వర్డ్ డి బోనో (Dr. Edward de Bono) చేత కనుగొనబడింది.

ఎపుడైతే మనో దౌర్బల్యం, (neurotics), ఆలోచించడాన్ని సమర్థవంతంగా బోధిస్తారో వారు మనో దౌర్భల్యం (neurosis) లో గణనీయమైన తగ్గింపును చూపించారని రోగిని పరీక్ష చేయు మానసికవేత్తలు (Clinical Psychologists) కనుగొన్నారు. ఆలోచనా నైపుణ్యాన్ని శిక్షణ (Traing) మరియు ఆచరణ (Practice) ద్వారా పెంపొందించ వచ్చునని పరిశోధకులు నిరూపించారు. అందువల్ల గొప్ప ఆలోచనాపరులతో మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి, అన్ని రకాల సాధనాల ద్వారా పిల్లల్లో ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడానికి, ఉపాధ్యాయులతో సహా పెద్దలు బాధ్యత తీసుకోవాలి.

## 4.10 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

1. జ్ఞానం, అవగాహన, వినియోగం అనేవి ప్రాథమిక, తక్కువ క్రమానికి చెందిన ఆలోచనా నైపుణ్యాలు, విశ్లేషణ, సంశ్లేషణ మరియు మూల్యాంకనం అనేవి ఎక్కువ క్రమానికి చెందిన ఆలోచనా నైపుణ్యాలు.

2. జ్ఞాన చాలక దశ, ప్రాక్ ప్రచాలక దశ, మూర్త ప్రచాలక దశ, మరియు నియత ప్రచాలక దశ (Sensory motor stage, pre-operations stage, concrete operations stage and formal operations stage)

3. (CoRT) ఆలోచనా సాధనాలు : (C&S ; AGO ; OPV ; APC ; PMI ; FIP ; CAF)

4. నీలివర్ణ హ్యాట్ (Blue coloured hat) : ప్రక్రియ నియంత్రణపై మరియు ఆలోచించడం గురించి ఆలోచించడం (Meta cognition)పై దృష్టి సారిస్తుంది.

5. సంసిద్ధత (Preparation), పొదగడం (Incubation), ప్రకాశం (Illumination) మూల్యాంకనం (Evaluation)మరియు పునర్విమర్శ (Revision)

6. పరిస్థితి మరియు ఆశించిన ఫలితాలను నిర్వచించడం; పరిశోధించడం ; ప్రత్యామ్నాయాలను గుర్తించడం, పోల్చడం, ప్రత్యామ్నాయాలకు విరుద్ధంగా వుండడం, దాని పర్యవసానాలు; ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకోవడం, కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం, అమలు చేయడం, ఫలితాలను విశ్లేషించడం.

## 4.11 అధ్యాయ అంత్య అభ్యాసాలు - సమాధానాలు

**(Answer to Unit end Exercise)**

1. బ్రిక్ (Brick) యొక్క ఉపయోగాలను కనుగొనుటకు మేధోమధన విధానం

2. ప్రశ్నాపత్రంలో జ్ఞానం, అవగాహన, వినియోగం వంటి నిమ్న/తక్కువ క్రమానికి చెందిన ప్రశ్నలుండాలి అలాగే విశ్లేషణ, సంశ్లేషణ మరియు మూల్యాంకనం వంటి ఉన్నత క్రమానికి చెందిన ఆలోచనా నైపుణ్యాలకు చెందిన ప్రశ్నలుండాలి.

3. A మరియు B తరగతులకు ఒక అంశంపై ప్రిటెస్ట్ pre-test నిర్వహించి, పిల్లల స్థాయిని గమనించాలి.

   తరగతి Aలో ; భావనాచిత్రం concept mapping/మానసిక చిత్రం (mind mapping) విధానాన్ని ఉపయోగించాలి.

   తరగతి Bలో ఎలాంటి విధానాన్ని ఉపయోగించకుండా, సాంప్రదాయపద్ధతిలో బోధన కొనసాగించాలి.

   కొంత నిర్దిష్ట కాలం తర్వాత A, B తరగతులకు అంత్య పరీక్ష (post-test) నిర్వహించి నట్లైతే రెండు తరగతుల పిల్లలలో ఎటువంటి గణనీయమైన మెరుగుదల ఉంటుందో గమనించగలుగుతాం.

## 4.12 సంప్రదింపు గ్రంథాలు


- Fleetham Mike; How to create and develop a thinking classroom.
- Caviglioli Oliver and Harris Ian; Reaching out to all Thinkers, Network Press.
- Caviglioli Oliver, Harris Ian, and Tindall Bill; Thinking Skills and Eye Q, Network Press.
- Morgan T Clifford, King A Richard, Weiz R John, and Schopler John; Introduction to Psychology 7thedn, (1993 ),Tata McGraw hill Edition.

నోట్స్


- Baron R A; Psychology 3rdedn, (1996), Prentice Hall of India Pvt Ltd
- Sharma R A; Fundamentals of Educational Psychology, (2002), Surya publication, Meerut
- Fleetham Mike; How to create and develop a thinking classroom.
- Caviglioli Oliver and Harris Ian; Reaching out to all Thinkers, Network Press.
- Caviglioli Oliver, Harris Ian, and Tindall Bill; Thinking Skills and Eye Q, Network Press.
- Morgan T Clifford, King A Richard, Weiz R John, and Schopler John; Introduction to Psychology 7thedn, (1993 ),Tata McGraw hill Edition.
- Baron R A; Psychology 3rdedn, (1996), Prentice Hall of India Pvt Ltd
- Sharma R A; Fundamentals of Educational Psychology, (2002), Surya publication, Meerut
- Fleetham Mike; How to create and develop a thinking classroom.
- Caviglioli Oliver and Harris Ian; Reaching out to all Thinkers, Network Press.
- Caviglioli Oliver, Harris Ian, and Tindall Bill; Thinking Skills and Eye Q, Network Press.
- Morgan T Clifford, King A Richard, Weiz R John, and Schopler John; Introduction to Psychology 7thedn, (1993 ),Tata McGraw hill Edition.
- Baron R A; Psychology 3rdedn, (1996), Prentice Hall of India Pvt Ltd
- Sharma R A; Fundamentals of Educational Psychology, (2002), Surya publication, Meerut
- Adey, P. and Shayer, M. (2002) Learning Intelligence Buckingham: Open University Press
- Bloom, B. &Krathwohl, D.R. (1956) Taxonomy of Educational Objectives, handbook 1: Cognitive Domain.New York: David McKay
- Buzan, T. (1974/1993) Use your head, London: BBC Publications. See also www.iMindMap.com
- CaviglioniO. & HarrisI. (2000) Mapwise: accelerated learning through visible thinking, Network Educational Press.
- Claxton G. (2002) Building Learning Power: helping young people become better learners, TLO, Bristol
- Coffield, F., Moseley, D., Hall, E. &Ecclestone, K. (2004) Should we be using learning styles. What research has to say to practice, London: Learning Skills and Development Agency de Bono, E. (1999) Six Thinking





Hats, London: Penguin;

- DfEE (1999) The National Curriculum: Handbook for primary teachers in England, London: QCA (www.nc.uk.net)
- DfES (2004) Primary National Strategy ( www.standards.dfes.gov.uk)
- Fisher R. Stories for Thinking (1996), Games for Thinking (1997) Poems for Thinking (1997)First Stories for Thinking (1999), First Poems for Thinking (2000) Values for Thinking (2001) Oxford: Nash Pollock;
- Fisher R. (2003) Teaching Thinking: Philosophical Enquiry in the Classroom, London: Continuum
- Fisher R. (2005) (2 nded) Teaching Children to Think, Cheltenham: Stanley Thornes
- Fisher R. (2005) (2 nded) Teaching Children to Learn, Cheltenham: Stanley Thornes
- Goleman D (1995) Emotional IntelligenceNew York: Bantam
- Gardner H (1993); Multiple Intelligences: The theory in practice Basic Books New York;
- Higgins, S. Baumfield, V. &Leat, D (2001) Thinking Through Primary TeachingCambridge: Chris Kington.
- Lipman, M. (2003) (2nd Ed.) Thinking in EducationCambridge: CambridgeUniversity Press
- McGuinness, C. (1999) From Thinking Skills to thinking classrooms: a review and evaluation of approaches for developing pupils' thinking.London: DfEE, (Research Report RR115).
- Piaget J. (1953) The Origins of Intelligence in ChildrenLondon: Routledge&Kegan Paul
- Smith, A. (2002) The Brain's Behind It, Stafford: Network Education Press
- Wegerif, R. (2002) Literature review in thinking skills, technology and learningwww.nestafuturelab.org
- Fisher R. 'Thinking Skills', in Arthur J, Grainger T & Wray D (eds) Learning to teach in primary school , RoutledgeFalmer
- "Uncovering Students' Thinking about Thinking Using Concept Maps"- a paper prepared for the AERA Conference, March 2008.
- Cultivating a Culture of Thinking in Museums Ron Ritchhart, "Cultivating a Culture of Thinking in Museums," Journal of Museum Education 32, no. 2 (Summer 2007): 137-54.
- Schools Need to Pay More Attention to "Intelligence in the Wild" David N. Perkins, Harvard Education Letter (May/June 2000)

- David N. Perkins and others, “Intelligence in the Wild: A Dispositional View of Intellectual Traits,” Educational Psychology Review 12, no. 3 (2000): 269– 93.
- Shari Tishman, “Why Teach Habits of Mind?” in Discovering and Exploring Habits of Mind, ed. Arthur L. Costa and BenaKallick (Alexandria, VA: ASCD, 2000), 41-52.
- Ron Ritchhart and David N. Perkins, “Life in the Mindful Classroom: Nurturingthe Disposition of Mindfulness,” Journal of Social Issues 56, no. 1 (2000), 27–47.
- ShariTishman& Patricia Palmer. “Works of art are a good thing to think about: A study of the impact of the Artful Thinking program on students’ concepts of thinking. In Evaluating the Impact of Arts and Cultural Education. Paris: Centre Pompidou, 89-101.
- ShariTishman. “The object of their attention”. Education Leadership, February 2008. 65 (5) pp. 44-46
- Susan Barahal. “Thinking about Thinking: Preservice teachers stregthen their thinking artfully”. Phi Delta Kappan, 90 (4). pp. 298-302
- David N. Perkins, SmartSchools: Better Thinking and Learning for Every Child (New York: The Free Press, 1995).
- David N. Perkins, The Intelligent Eye: Learning to Think by Looking at Art (Santa Monica, CA:The Getty Center for Education in the Arts, 1994).
- Ron Ritchhart, Intellectual Character: What It Is, Why It Matters, and How to Get It (San Francisco, CA: Jossey-Bass, 2002).
- Shari Tishman, David N. Perkins, Eileen Jay, The Thinking Classroom: Teaching and learning in a Culture of Thinking (Needham, MA: Allyn& Bacon, 1995).
- Tina Grotzer, Laura Howick, ShariTishman and Debra Wise, Art Works for Schools: A Curriculum for Teaching Thinking In and Through the Arts. (Lincoln, MA: DeCordovaMuseum and SculpturePark, 2002).
- http://www.simerr.educ.utas.edu.au/numeracy/thinking_strategies/thinking_strategies.htm
- http://johnkapeleris.com/blog/wp-content/uploads/2010/10/Six-Thinking-Hats1.jpg
- http://medical-dictionary.thefreedictionary.com
- http://www.houstonisd.org/StudentSupportServices/Home/Safe&DrugFreeSchools/AntiBully/ReflectiveThinking.pdf
- http://www.liberty.edu/media/2030/WritingwithInductiveStrategy.pdf

- http://www.audiblox2000.com/logical-thinking.htm
- http://www.liberty.edu/media/2030/Writing%20with%20Deductive%20Strategy.pdf
- http://www.positivehealth.com/permit/Articles/Mind_Matters/mapp18b.jpg
- http://school.familyeducation.com/gifted-education/cognitive-psychology/38660.html
- http://www.criticalthinking.org/
- http://www.teachingthinking.net/thinking/web%20resources/robert_fisher_thinkingskills.htm
- http://school.familyeducation.com/gifted-education/cognitive-psychology/38660.html
- http://www.pbs.org/wholechild/abc/cognitive.html
- http://www.teachingexpertise.com/articles/fostering-young-childrens-thinkingskills-3193
- http://education.calumet.purdue.edu/vockell/edPsybook/Edpsy7/edpsy7_development.htm
- http://en.wikipedia.org/wiki/Convergent_thinking
- http://www.wisegeek.com/what-is-convergent-thinking.htm
- http://en.wikipedia.org/wiki/Critical_thinking
- http://www.criticalthinking.org/pages/critical-thinking-in-everyday-life...download.microsoft.com/download/A/6/4/.../CriticalThinking.pd
- http://tweenparenting.about.com/od/educationissues/a/Convergent-Thin
- http://ezinearticles.com/?How-To-Develop-Your-Critical-Thinking-Ski www.sydney.edu.au/stuserv/documents/learning_centre/critical.pdf
- http://www.decision-making-confidence.com/six-step-decision-making...
- http://www.psychology4all.com/Thinking.htm
- http://www.muskingum.edu/~cal/database/general/questioning.html
- http://www.teachingexpertise.com/articles/higher-level-questioning-skil
- http://www.best-personal-growth-resources.com/divergent-thinking.html
- http://faculty.washington.edu/ezent/imdt.htm
- http://en.wikipedia.org/wiki/Divergent_thinking
- http://www.copyblogger.com/mental-blocks-creative-thinking
- http://www.virtualsalt.com/crebook1.htm

- http://www.learner.org/workshops/socialstudies/pdf/session6/6.ClassroomQuestioning.pdf
- www.slideshare.net/zaid/thinking-tools-231143
- http://www.muskingum.edu/~cal/database/general/problem.html

## 4.13 అభ్యసన కృత్యాలు

1. మీ తరగతి పిల్లల సృజనాత్మకత స్థాయిని తెలుసుకోవడానికి, సృజనాత్మక ఆలోచన విధానాలలో ఏదైనా ఒక దానిని ఉపయోగించండి.

2. ముందుగా ఒక పూర్వ పరీక్ష (pre-test) నిర్వహించి, కొన్ని వ్యూహాలను వినియోగించి తరగతిలోని పిల్లలలో ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించండి. కొంత నిర్దిష్ట సమయం తర్వాత అంత్య పరీక్ష (post-test) నిర్వహించి, పిల్లల ఆలోచనా స్థాయిలో/సాధనలో ఏదైనా మెరుగుదల ఉందో గమనించాలి.

ఉపాధ్యాయుడు, కేవలం బోధించడంతోనే సరిపోదు. ఉపాధ్యాయుడు ఒక మార్గ దర్శి మరియు రోల్ మోడల్‌గా ఉండాలి పిల్లలో విలువలను, నిజమైన భావనలను పెంపొందించే సరియైన వ్యక్తి ఉపాధ్యాయుడే. భవిష్యత్తులో పిల్లలను బాధ్యతా యుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి, పిల్లలలో మార్పులు, పరిణామాలు తీసుకురావడానికి ఉపాధ్యాయుడు అనేక సామర్థ్యాలను కలిగి ఉంటాడు. పిల్లలతో ఆప్యాయంగా, ప్రేమగా ఉంటూ, వారిని అవగాహన చేసుకోవడం, వారిని ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రేరేపించడం, పిల్లల సాధికారత ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమవుతుంది.

నోట్స్

# యూనిట్ –5 : స్వీయ అభివృద్ధి (Development of Self)

**నిర్మాణం**

5.0 పరిచయం

5.1 అభ్యసనా లక్ష్యాలు

5.2 పిల్లల్లో స్వీయ భావనను పెంపొందించడం

 5.2.1 భావనలు మరియు స్వీయ భావనలు ఎలా ఏర్పడతాయి

 5.2.2 స్వీయ భావనలను ప్రభావితం చేసే కారకాలు

5.3 పిల్లలలో విలువలను పెంపొందించడం

 5.3.1 విలువలను పెంపొందించడంలో క్రమశిక్షణ యొక్క పాత్ర

5.4 పిల్లలో వైఖరులను పెంపొందించుట

 5.4.1 వైఖరి – అర్థం

 5.4.2 వైఖరులలోని అంశాలు

 5.4.3 పిల్లలలో వైఖరులను పెంపొందించుట

 5.4.4 పిల్లలలో మంచి వైఖరులను పెంపొందించుటలో ఉపాధ్యాయుల పాత్ర

 5.4.5 5 ప్రభావంతమైన ఉపాధ్యాయుని వైఖరులు

5.5 ప్రత్యక్షం (Perception) యొక్క ప్రాముఖ్యత, పిల్లల్లో దాని అభివృద్ధి

 5.5.1 పిల్లల్లో ప్రత్యక్షం – అభివృద్ధి

 5.5.2 అభివృద్ధి చెందుతున్న పిల్లలో ప్రత్యక్షం – ప్రాముఖ్యత

 5.5.3 జ్ఞానం (Knowledge) – స్మృతి (Memory) మరియు ప్రత్యక్షం (perception)

 5.5.4 ప్రత్యక్షం అభివృద్ధిలో ఆడడం యొక్క ప్రాముఖ్యత

5.6 ప్రేరణ (Motivation)

 5.6.1 చిన్న పిల్లలలో ప్రేరణ – లక్షణాలు

 5.6.2 ప్రేరణ – అభివృద్ధి

 5.6.3 ప్రేరణను పెంపొందించడం (Enhancing Motivation)

5.7 సారాంశం

5.8 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

5.9 సంప్రదింపు గ్రంథాలు

5.10 అభ్యసన కృత్యాలు

## 5.0 పరిచయం

శిశువు జన్మించినపుడు ఎలాంటి అనుభవాలు లేకుండాపుడతాడని అందరికి తెలుసు. ప్రతిరోజు శిశువు పెరుగుతూ నూతన విషయాలను అనుభవిస్తుంది. 'పెరుగుదల' రెండు రకాలు భౌతిక పెరుగుదల (physical growth), మానసిక పెరుగుదల (mental growth), పిల్లలకు అందించే ఆహారం, పోషకాలపై, ఎత్తులో పెరుగుదల, బరువుపై ఆధారపడి ఉంటాయి. కాలంగడుస్తున్న కొద్ది భౌతిక పెరుగుదల జరుగుతుంది. ప్రేమ (Love) ఆప్యాయత (affection), క్రమశిక్షణ (discipline) మొదలైనవి మానసిక (mental) లేదా మనోవైజ్ఞానిక (psychological) పెరుగుదలకు సహాయపడతాయి. ఇవన్నీ స్వీయ భావన అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. ఉపాధ్యాయుడిగా మీరు స్వీయ భావనలో వ్యక్తిగత తేడాలున్న పిల్లలను చూసి ఉంటారు. ఉపాధ్యాయులుగా మీరు దీన్ని అవగాహన చేసుకొంటూ, పిల్లలలో వారి స్వీయ భావనలను మెరుగుపరచడానికి సమయం అందించాలి.

పిల్లల్లో స్వీయ భావన పెరుగుదలను ప్రభావితం చేసే అనేక కారకాలు ఉన్నాయి. ఈ అధ్యాయంలో మనం, పిల్లలలో స్వీయ భావనను పెంపొందించే వివిధ కారకాలను గురించి అధ్యయనం చేద్దాం.

## 5.1 అభ్యసనా లక్ష్యాలు (Learning objectives)

ఈ యూనిట్ అధ్యయనం అనంతరం మీరు

- స్వీయ భావనలు ఎలా రూపొందించబడతాయో వివరించగలుగుతారు.
- స్వీయ భావనల అభివృద్ధిలో సహాయపడే పరిస్థితులను గూర్చి వివరించగలుగుతారు.
- స్వీయ భావన అభివృద్ధిని ప్రభావితం చేసే కారకాలను ప్రదర్శించ (Reveal) గల్గుతారు.
- పిల్లలలో విలువలు మరియు నైతికాభివృద్ధిని గురించి వివరించగల్గుతారు.
- విలువల అభివృద్ధిలో క్రమశిక్షణ, పాత్రను నివేదించగల్గుతారు.
- వైఖరుల అభివృద్ధిని గుర్తించడం, పిల్లల్లో మనోవైఖరులను అభివృద్ధి చేయడంలో ఉపాధ్యాయుని పాత్ర తెలుసుకుంటారు.
- అవగాహన – ప్రాముఖ్యత, పిల్లలలో దాని అభివృద్ధి గూర్చి వివరించగలుగుతారు.
- పిల్లలలో ప్రేరణ యొక్క లక్షణాలైన అంతర్గత ప్రేరణ (intrinsic motivation), నిలకడ (persistence), సవాలు మరియు ఆధారపడడం గురించి మాట్లాడగల్గుతారు.

- ప్రేరణను పెంపొందించడానికి, మెరుగుపరచడానికి వివిధ పద్ధతులను ప్రదర్శించగలుగుతారు.

నోట్స్

## 5.2 పిల్లలలో స్వీయ భావన అభివృద్ధి (Development of Self Concept in Children)

### 5.2.1 భావనలు మరియు స్వీయ భావనలు ఎలా ఏర్పడతాయి

భావనలు మన మనసులో చిత్రాలుగా పరిగణించబడతాయి. ప్రపంచాన్ని క్రియాత్మక విభాగాలుగా అర్థం చేసుకోవడానికి పిల్లలకు సహాయపడుతుంది. భావన అన్ని రకాల అభ్యసనలకు ప్రాథమిక అంశం బాల్యం నుండి వృద్ధుల వరకు మానవుడు నూతన భావనలను నేర్చుకుంటూనే ఉంటాడు. మరియు నిత్యజీవితంలో పాత భావనలను, నూతన పరిస్థితులలో ఉపయోగించుకుంటారు.

వయస్సు, మేధోసంపత్తి (intelligence) మరియు అనుభవం ఆధారంగా వ్యక్తులు భావనలను ఏర్పరచుకునే స్థాయిలో విభేదిస్తారు. భావన ఏర్పాటు ప్రక్రియ, ఒక పెద్ద, సందడిగల (buzzing)వికసించే శిశువు జన్మించిన గందరగోళం నుండి భావన ఏర్పాటు ప్రక్రియ ఉద్భవించింది.

పిల్లలు జీవ వారసత్వంతో జన్మిస్తారు, బాహ్య ప్రపంచాన్ని వారు జ్ఞానేంద్రియాల ద్వారా అర్థం చేసుకుంటారు. ఇవి జ్ఞాన ముఖ ద్వారాలు (gateways of knowledge). కొంత మంది పిల్లలలో కొన్ని భావాలు పూర్తిగా, ఖచ్చితంగా అభివృద్ధి చేయబడి ఉండవచ్చు. ఇతరులలో సాక్షికంగా మరికొందరిలో అభివృద్ధి చెంది ఉండకపోవచ్చు. ఎందుకనగా సంస్కృతి, కొన్ని సామర్థ్యాల అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. సాంస్కృతిక వైవిధ్యం వ్యక్తిగత వ్యత్యాసాల గురించి తెలియజేస్తుంది. భావనల అభివృద్ధికి ప్రారంభ వయస్సు చాలా క్లిష్టమైనది. అందుకు ఉత్తేజపరిచే వాతావరణం అవసరం. పిల్లల తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనపుడు, వారి నిరక్షరాస్యత కారణంగా పిల్లలు అర్థం చేసుకోగలిగే విధంగా వారు పిల్లల (interact) పరస్పర ప్రతిచర్యలు చేయడం సాధ్యంకాదు అందువల్ల పిల్లల గృహ వాతావరణం, పాఠశాల మరియు ఇరుగుపొరుగు (పరిసరాల) పరిస్థితులు, అభివృద్ధి/వికాసానికి చాలా ముఖ్యమైనవి. పిల్లలు వారి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం మొదలుపెట్టినపుడు క్రమంగా వారు వివిధ భావనలను గురించి తెలుసుకుంటారు. పిల్లలు నేర్చుకునే అనేక రకాలైన – అంశాలు, జీవిత అనుభవాలు. అవి మరణం, శరీర విధులు, స్థలం, బరువులు, సంఖ్యలు, సమయం, సెక్స్ రోల్స్, సామాజిక అవగాహన, అందం, స్వీయ (self) మొదలైన అంశాలు .

భావనల యొక్క అభివృద్ధి ప్రేరణ మీద మరియు పూర్వ బాల్యంలో పిల్లవాడు పొందే అవకాశాల మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ప్రారంభంలో వివిధ దేశాలకు ప్రయాణించే అవకాశాన్ని కలిగే పిల్లలు, ప్రపంచంలోని వివిధ భాషలు, సంస్కృతి కలిగిన వ్యక్తులను గుర్తించగలుగుతారు. ఈ జ్ఞానం లేని పిల్లవాడు ఈ భావనను అర్థం చేసుకోవడానికి చాలా కష్టపడతాడు. అందువల్ల అందరు పిల్లలు అన్ని భావాలను అవగాహన చేసుకోలేరు. పిల్లలు వివిధ భావనలను అవగాహన చేసుకునే స్థాయి/డిగ్రీ భిన్నంగా ఉంటుంది. వేర్వేరు పిల్లలలో వేర్వేరు భావనలు ఏర్పడే వయసులో వ్యక్తిగత

నోట్స్

వ్యత్యాసాలు, అలాగే వారు భావనలను అవగాహన చేసుకునే స్థాయి/ డిగ్రీలో కూడా వ్యత్యాసాలుంటాయి. వారు పెరిగి పాఠశాలకు వేళ్ళేటపుడు (హాజరయ్యేపుడు) ,ఇలాంటి అనేక వ్యత్యాసాలు, అభ్యసన పరిస్థితులకు అనుగుణంగా వున్నందున చాలా వరకు తగ్గుతాయి.

భౌతిక పెరుగుదలతో పాటు, వ్యక్తిత్వ వికాసం కూడా జరుగుతుంది. బాల్యంలో వేసిన పునాదే పిల్లలు పెరుగుతున్న కొద్దీ విస్తరించి ఎక్కువ మంది వ్యక్తులతో చర్యలు ప్రతిచర్యలు (interact) జరపడం జరుగుతుంది. తల్లిదండ్రులు, తోబుట్టువులు (siblings) మరియు ఇతర బంధువులు మొదటగా పిల్లల సామాజిక ప్రపంచాన్ని (constitute) ఏర్పారచుకుంటారు. పిల్లవాడు పెరుగుతూ ఉంటే, సమవయస్సుల వారిని, పాఠశాలలో, ఇరుగుపొరుగున కలుసుకుంటారు. ఇది పిల్లల వ్యక్తిత్వ వికాసాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి ఇంటి వద్ద వేసిన ప్రారంభ పునాదికి అనుగుణంగా గాని లేదా భిన్నంగాగాని, లేదా అభివృద్ధిచేసిన భావనలకు వ్యతిరేకంగాగాని ఉండవచ్చు.

ప్రారంభ సమవయస్కుల వైఖరి, కుటుంబంలోని ముఖ్యమైన సభ్యులవైఖరి చాలా ముఖ్యమైంది. ఎందుకనగా, ఒకసారి స్వీయభావన కోసం పునాదులు వేయబడినట్లైతే, మార్చడం చాలా అరుదు. అంతే కాకుండా సమవయస్కులు, కుటుంబ సభ్యులు ఒక నిర్ధిష్ట మార్గంలో పిల్లల గురించి ఆలోచించండం ప్రారంభిస్తారో; వారు అదే వైఖరిని కలిగిఉంటారు. ఈ విధమైన ఆలోచన అరుదుగా మారుతుంది. (సహాయకారిగా – సమస్యాత్మకమైన – కొంటె వారు (naughty mischievous etc), ప్రారంభదశలో అభ్యసన ఎక్కువ భాగం ఇంటివద్ద లేదా పరిసర వాతావరణంలో జరుగుతుంది. బాల్యంలోని అనేక పరిస్థితులు స్వీయభావనను అభివృద్ధి చేయడానికి బాధ్యత వహిస్తాయి. కుటుంబంతో, వారి పిల్లల సాధారణ సంబంధం చాలా ముఖ్యం. ఈ అంశంలో అతి ముఖ్యమైంది. తల్లిదండ్రుల వైఖరి పిల్లల గురించి, వారి సామర్థ్యాలు, వారి సాధన/విజయాలు మొదలైన వాటి గురించి తమ తల్లిదండ్రులు ఎలా భావిస్తారో, అవి గొప్ప ప్రభావాన్ని చూపుతాయి.

పిల్లల వికాసం, స్వీయ భావనను అభివృద్ధిని రూపొందించడంలో, ఇంట్లో పిల్లల శిక్షణ కోసం ఉపయోగించే పద్ధతి కూడా ముఖ్యమైంది. ఖచ్చితమైన అధికార క్రమశిక్షణ మరియు తరచుగా రక్షించడం అధికారంలో వున్న అందరు వ్యక్తులకు ఆగ్రహాన్ని కలిగిస్తుంది. తల్లిదండ్రులకు తమ పిల్లలపై ఉన్న ఆకాంక్షలు చాలా ముఖ్యమైనవి మరియు స్వీయ భావన అభివృద్ధిలో ఉంటే, పిల్లలు వైఫల్యం చెందినట్లుగా భావిస్తారు. ఇది న్యూనత మరియు అసమర్థతకు పునాదిగా ఉంటుంది. వారు పనికి రానివారుగా, నిష్ప్రయోజకులుగా భావించడం ప్రారంభిస్తారు.

ఒకే కుటుంబానికి చెందిన పిల్లలలో క్రమశిక్షణ కూడా వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేస్తుంది. అంటే, శిశువు మొదట జన్మించిన, తర్వాత జన్మించిన, దానిపై స్వీయ భావన ప్రభావితం చేపుతుంది. నిర్ధిష్ట పరిస్థితులలో ఈ స్థానం ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. పుట్టిన స్థానం ఆధారంగా ఆట ఆడాలని భావిస్తారు.

పుట్టిన క్రమం ప్రకారం, వివిధ పిల్లలకు ఉపయోగించే శిక్షణా పద్ధతులు కూడా మారుతూ ఉంటాయని సాక్ష్యాధారాలు తెలుపుతున్నాయి. పిల్లల తోబుట్టువులతో పోటీని బట్టి కూడా విజయం మరియు వైఫల్యాలు ప్రభావితమవుతాయి.

పూర్వ బాల్య దశలో (early childhood) పిల్లలకు కులం, మతం, జాతి మొదలైన వాటి గురించి తెలియదు. కాని వారు పెరుగుతూవుంటే వారి జీవితాలలో ఎక్కడో సమస్య గూర్చి తెలుసుకుంటారు. పిల్లలు సమాజంలోని వ్యక్తులతో పరస్పరం సంఘర్షణ (interaction) చెందుతున్నప్పుడు ఇది మరింత ప్రముఖంగా, ముఖ్యమైనదిగా మారుతుంది. పిల్లల నేపథ్యం (background of the child) విభిన్న వ్యక్తుల మధ్య పరస్పరం ఆధారపడి ఉండి అనుకూలమైన లేదా అననుకూలమైన అనుభవాలకు దారితీస్తుంది. అనుకూలమైనపుడు ఇది సానుకూల స్వీయ భావనకు దారితీస్తుంది. సమవయస్కులను ఎపుడైతే నిర్లక్ష్యం చేయడం లేదా తిరస్కరించడం చేస్తామో, అది ప్రతికూల స్వీయభావనకు దారితీస్తుంది. పిల్లల యొక్క ధోరణి సౌకర్యవంతంగా వుండడానికి, అలాగే సమాజానికి అందుబాటులో ఉండే విధంగా చూడాలి. ఈ సమయంలోనే పిల్లలలో వివక్ష భావాలు (discriminations) అభివృద్ధి చెందుతాయి. ఈ సందర్భంలో ఒక ఉపాధ్యాయుడిగా మీరు పిల్లలకు సరియైన మార్గదర్శనం చేసి, దిద్దుబాటు వ్యూహాలనుపయోగించి, అలాంటి వివక్షతలను తొలగించగలగాలి.

పిల్లలు పెరుగుతున్న కొలది లింగ నిర్ధారణ గురించి తెలుసుకోవడం ప్రారంభమవుతుంది. ఎపుడైతే పిల్లలో లింగ సముచిత వైఖరి అభివృద్ధి అవుతుందో, అపుడు వారు ఇతరులచే ఇష్టపడబడతారు. ఇది అనుకూలమైన వ్యక్తిత్వ లక్షణాలతో సంబంధం కలిగి ఉంటుంది. బాలికలకు సముచితంగా బాలురు ప్రవర్తించడం; అలా జరగనపుడు ప్రతికూలతగా/అననుకూలంగా పరిగణించడం జరుగుతుంది. ఇది అమ్మాయిల విషయంలో చాలా ఎక్కువ.

మరణం, విభజన, విడాకులు లేదా సామాజిక చైతన్యం వంటి వివిధ కారకాలు పరిసరాల అభద్రతకు దారితీస్తాయి. అంతే కాకుండా స్వీయభావనలను అధికంగా ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే ఈ కారణాల వల్ల వారు సమవయస్కుల నుండి విభిన్నంగా భావించబడతారు. తల్లిదండ్రుల కదలికలు కూడా పిల్లలో స్వీయ భావనలను ప్రత్యేక మార్గాలలో అభివృద్ధి చేస్తాయి అందువల్ల పెరిగే పిల్లలకు సురక్షిత వాతావరణాన్ని అందించడం చాలా ముఖ్యం.

అనుకూలమైన లేదా ప్రతికూలమైన స్వీయభావన అభివృద్ధి బాల్యంలో సంభవించే జీవిత సంఘటనలపై ఆధారపడి ఉంటుంది. తల్లిదండ్రులు ప్రతికూల/అసంభవమైన (unfavourably) ఆకాంక్షలు కలిగిఉన్నారని, ఇతర సమవయసు వారితో కలవడం, సామాజిక వైఖరి పిల్లలకు అనుకూలమని పిల్లలు భావించినపుడు వారి ప్రతికూల స్వీయభావన అభివృద్ధి చెందుతుంది.

ఈ కారణాల వల్ల పిల్లలో స్వీయ వైఖరి (తమ గురించి తామే) ప్రతికూలంగా మారుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ ప్రతికూల స్వీయ భావనను పెంపొందించుకుంటారని భావిస్తారు.

కాని వారిలో కొన్ని నిజాలు/వాస్తవాలు పెంపొందించబడతాయి. విస్తృత అనుకూల/ప్రతికూల స్వీయభావనలు నిలకడగా ఉంటాయి. ఈ ప్రతికూల స్వీయభావనలకు కారణాలు ఏమైనప్పటికి, చిన్నతనంలో చాలా సులభంగా ఇవి అభివృద్ధి చెందుతాయి. చిన్నతనంలో ఈ అనుకూల స్వీయభావన అభివృద్ధికి ఆనందం చాలా ముఖ్యం. బాల్యంలో పిల్లలు ఎక్కువ కాలం ఇంట్లో గడుపుతున్నపుడు, కుటుంబ సభ్యులచే పిల్లలు ఎలా వ్యవహరిస్తున్నారు, ఎలా ఆనందపడుతున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఆనందం (happiness) 3 (A)లుగా చెప్పబడుతుంది.

A ఇతరుల అంగీకారం (Acceptance by others)

A ప్రేమ, ఆప్యాయత (Affection)

A సాధన (Achievement)

ఆనందం కోసం, పిల్లల ప్రాథమిక అవసరాలను సంతృప్తిపరచాలి. ఇది పిల్లలో అనుకూల స్వీయ భావన ఏర్పడంలో ప్రతిబింబిస్తుంది.

### 5.2.2 స్వీయ భావనను ప్రభావితం చేసే కారకాలు (Factors Affecting the Self Concept)

అనేక కారకాలు స్వీయభావన అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. అవి క్రింద పేర్కొనబడినాయి.

1. **భౌతిక శారీరక స్థితి (Physical condition) :** మంచి ఆరోగ్యం, ఎల్లపుడు సరియైన ఆరోగ్యకరమైన అభివృద్ధికి దోహదపడుతుంది. అనారోగ్యం లేదా శారీరక లోపాలు ఇతర సమవయస్కుల సభ్యులతో పరస్పర చర్యలను తగ్గిస్తాయి. నిస్సహాయత, బలహీనత పిల్లలలో న్యూనతా భావాన్ని (inferiority) కలిగిస్తుంది.

2. **శారీరక నిర్మాణం (Body building) :** పిల్లల, వారి సాధారణ పరిమాణంలో పెరగడంలో విఫలమైనపుడు (ఎదగనపుడు), వారు సాధారణంగా తోటి వయస్కులతో కలవలేరు. అలాగే అధిక బరువుగల, లావుగల పిల్లలు కూడా సమవయస్కుల మధ్య ఇటువంటి వ్యత్యాసాలే వారిని తక్కువ స్థాయిగా భావించేటట్లు చేస్తాయి.

3. **పేరు మరియు మారు పేర్లు (Names and nicknames) :** ఈ మారుపేర్లు నిజానికి సరదాకు ప్రారంభమవుతాయి. కాని కొన్నిసార్లు అవి అలాగే ఉంటాయి. కొంతమంది పిల్లలు దీనిని ఎగతాలి చేస్తున్నట్లుగా భావిస్తారు. ఒక వేళ మారుపేరు శారీరక/వ్యక్తిత్వ లక్షణాన్ని సూచించినట్లైతే, అది న్యూనతా భావాలకు (inferior) దారితీస్తుంది.

4. **పాఠశాల పరిసరాలు (School environment) :** చాలా సందర్భాలలో, ఉపాధ్యాయులు పిల్లలలో మంచి అవగాహనను తీసుకురావడానికి ప్రయత్నిస్తారు. క్రమశిక్షణను బోధించే ఉపాధ్యాయులను పిల్లలు అన్యాయంగా భావిస్తారు; ఉపాధ్యాయుని పట్ల ఆగౌరవంగా కూడా ఉంటారు.

5. **సామాజిక ఆమోదం (Social acceptance) :** సమవయస్కులు ఆమోదించిన లేక అంగీకరించకపోయిన, స్వీయ భావన ద్వారా సామాజిక ఆమోదం పిల్లల వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తుంది. బాగా ప్రాచుర్యం పొందిన లేదా తక్కువ ప్రాచుర్యం పొందిన పిల్లలు, ఈ ఇద్దరి మధ్య వారి కంటే ఎక్కువ ప్రభావం కల్గిఉంటారు.

6. **విజయం లేదా వైఫల్యం (Success or failures) :** పిల్లలు తమ వయసుకు అనుగుణంగా కొన్ని పనులు చేయాలని భావిస్తారు. ఈ వయసుగల చాలా మంది పిల్లలు ఈ పనులను నిర్వహించగలుగుతారు అయితే కొన్ని కారణాల వల్ల, కొందరు పిల్లలు ఈ పనులను చేయలేరు "విజయం" పిల్లలో ఆత్మవిశ్వాసాన్ని మరియు స్వీయ అంగీకారాన్ని (self acceptance) పెంపొందిస్తుంది. వైఫల్యం అసమర్థత అనే భావాన్ని తీసుకువస్తుంది. విజయం యొక్క రేటు ఎక్కువగా, ప్రతిష్టాత్మకంగా వున్నప్పుడు స్వీయభావన యొక్క ప్రభావం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. మరోవైపు నిరంతర వైఫల్యం పిల్లల వ్యక్తిత్వంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

7. **లింగం (Gender) :** మన దేశంలో ఆడపిల్లలు త్వరగా న్యూనత భావాన్ని పొందుతారు. ఫలితంగా స్వీయ మూల్యాంకనం తగ్గుతుంది. సమాజం కూడా దీనినే సమర్థిస్తుంది. అందువల్ల ఎటువంటి వివక్ష లేదని, అమ్మాయిలు, అబ్బాయిలు, ఇద్దరూ అన్ని అంశాలలో సమానమేనని, పిల్లలు అవగాహన చేసుకునే విధంగా ఉపాధ్యాయులు తెలియజేయాలి.

8. **ప్రజ్ఞ (Intelligence) :** ప్రజ్ఞ అంటే లక్ష్యాన్ని సాధించడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, కొత్త సందర్భాలకు సర్దుబాటు చేసుకోవడం, అమూర్త ఆలోచన కలిగి ఉండడం, వివిధ సన్నివేశాలలో పరస్పర సంబంధాలను రాబట్టే సామర్థ్యం.

   పిల్లల మేధస్సు వారి వ్యక్తిత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. కొందరు పిల్లలు, సగటు పిల్లల కంటే తక్కువగా వున్నారని గ్రహించి వారిలో న్యూనతా భావనను అభివృద్ధి చేసుకుంటారు. దీని వల్ల వారు సిగ్గుపడడం, తమను తాము కాపాడుకోవడం ప్రారంభమవుతుంది. అంతేకాకుండా దూకుడు (aggressive)గా కూడా మారడం జరగవచ్చు.

9. **ఇతర అంశాలు (Other factors) :** కుటుంబ సభ్యులతో సంబంధం (బంధుత్వం), క్రమమైన స్థానం (ordinal position), పిల్ల కోసం ఉపయోగించే శిశు శిక్షణా పద్ధతులు, ఒకే పరిసరాలకు చెందిన జాతి సమూహం మొదలైనవన్నీ కూడా భావన ఏర్పాటు (concept formation)ను ప్రభావితం చేయడంలో ప్రముఖపాత్రను పోషిస్తాయి.

తరగతిలో ఒక ఉపాధ్యాయుడు, ఈ కారకాలన్నింటిని గురించి తెలుసుకోవాలి. పిల్లల్లో స్వీయభావనను ఎలా అభివృద్ధి చేయగలమో చూడాలి. విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు రాకుండా, మంచి ఆరోగ్యాన్ని అందివ్వడానికి, చేతి పరిశుభ్రత, పరిశుభ్రత, జుట్టుదువ్వుకోవడం, ప్రతిరోజు దంతాలను రెండుసార్లు తోముకోవడం మొదలైన చక్కని అభ్యాసాలను విద్యార్థులకు తెలిపి, మంచి ఆరోగ్యానికి అవసరమైన మార్పులను తీసుకురావాలి. ఆహారపు అలవాట్లను పర్యవేక్షించాలి మరియు

జంక్‌ఫుడ్ తీసుకునే అలవాటును మాన్పించాలి. మారుపేర్ల (nick names) వాడకాన్ని అనుమతించ కూడదు. విద్యార్థులలో మంచి అవగాహనను, ఐక్యతను తీసుకురావడం, తరగతిగది లోపల, బయట సామాజిక అంగీకారానికి తీసుకురావడం చేయాలి. పిల్లలు పరీక్షలలో విఫలమైనపుడు, ఉపాధ్యాయుడు వ్యక్తిగత ఆసక్తితో ఆకారణాలను తెలుసుకోవాలి. అనేక సందర్భాలలో పిల్లలు విఫలం కావడానికి ఇంటి వద్ద సమన్వయం లేకపోవడం, అభ్యసనను విద్యార్థులలో సులభతరం చేయడానికి ఉపాధ్యాయుడు పిల్లలతో ప్రేమగా, అప్యాయత, అవగాహన కల్గి ఉన్నట్లైతే తన సగం పని పూర్తి అయినట్లే. మిగిలిన సగం కోసం ఉపాధ్యాయుడు కొంత ప్రయత్నం చేయాలి. ఉపాధ్యాయుడు తన ప్రయత్నాలలో, స్త్రీపురుష సమానత్వం, లింగ వివక్షలేకుండా ఉండడం, సగటు, (average), సగటు కంటే తక్కువ (below average) స్థాయి విద్యార్థుల ముందు అధిక ప్రజ్ఞగల విద్యార్థులను పొగడడం తగ్గించాలి. అందరిని సమానంగా చూసినపుడు, ఈ సగటు, సగటు కంటే తక్కువస్థాయి విద్యార్థులు పుంజుకోవడానికి అవకాశం ఎక్కువ. ఇతర విద్యార్థుల సమక్షంలో, తమ వైఫల్యాలను గురించి తెలియజేయడం, వివక్షతను చూపడం చేసినట్లైతే. అది చెడు ఆత్మగౌరం (self esteem)ను పెంపొందిస్తుంది. ఇది మంచిది కాదు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1**

1. స్వీయ భావనలు ఎలా ఏర్పడతాయో వివరించండి?

 ..........................................................................................

 ..........................................................................................

 ..........................................................................................

2. స్వీయ – భావనను ప్రభావితం చేసే అంశాలు ఏమిటి? ఉపాధ్యాయులు పిల్లల్లో స్వీయ భావనను ఎలా అభివృద్ధి చేయగలదు?

 ..........................................................................................

 ..........................................................................................

 ..........................................................................................

## 5.3 పిల్లలలో విలువలను పెంపొందించడం

1880వ సంవత్సరంలో జర్మన్ తత్వవేత్త ఫ్రెడరిక్ నిస్కి(Friedrich Nietzsche) మొట్ట మొదటగా 'విలువలు' అనే పదాన్ని 'వ్యక్తిగత, విషయాత్మకమైన నైతిక నమ్మకాలు మరియు వైఖరులను' సూచించడానికి ఉపయోగించారు. ప్రతి సమాజం, అందులోని సభ్యులు, బాగా ఆమోదించబడిన, నిర్వచించబడిన, వ్యవస్థీకరించబడిన విలువలను కల్గివుంటారు. విలువలు, జీవితంలో ముఖ్యమైనవిగా, ప్రాధాన్యతగలవిగా, విలువైనవిగా ప్రజలు భావిస్తారు. జీవితంలో వాటిని ఎక్కువగా వ్యక్తిగత అనుభవాల ద్వారా పొందుతారు. విలువ – వ్యవస్థ సాధారణంగా ఒక సమాజం నుండి సమాజానికి మారుతూ

ఉంటాయి. ఈ విలువలు చేయదగినవి/లేనివిగా లేదా సరియైనవి/తప్పుగా ఉంటాయి. విలువలలో చాలా వర్గాలు (categories) ఉన్నాయి. అవి

1. వ్యక్తిగత విలువలు (Personal values)
2. సామాజిక విలువలు (Social values)
3. నైతిక విలువలు (Moral values)
4. ఆధ్యాత్మిక విలువలు (Spiritual values)
5. సాంస్కృతిక విలువలు (Cultural values)
6. సార్వత్రిక విలువలు (Universal values)

పిల్లలు పుట్టినపుడు వారిలో నైతిక, అనైతిక విలువలు వుండవు. వారికి నైతిక ప్రమాణాలు లేవు. పెరుగుతున్న క్రమంలో, వారి తల్లిదండ్రుల దగ్గర నుండి తర్వాత ఉపాధ్యాయుల నుండి, సహచరుల నుండి మరియు సమాజం నుండి నేర్చుకుంటారు. బాల్యంలోనే నైతికాభివృద్ధికి పునాది ప్రారంభమవుతుంది. అది క్రమంగా ప్రవర్తనను నిర్ధేశిస్తుంది. ఈ నిర్ధిష్టమైన ప్రమాణాలతో పిల్లలు ప్రవర్తించాలని ఎవరు ఆశించరు. కాని ఇతరులను బాధపెట్టె విషయాలపై మరింత శ్రద్ధ వహిస్తారని తెలుసుకుంటారు.

బాల్యంలో నైతికాభివృద్ధి తక్కువ స్థాయిలో ఉంటుంది. ఎందుకంటే మేధోవికాసం (intellectual development), అవగాహన చేసుకునే విధంగా సరిగా అభివృద్ధి చెందదు. వారు నిర్ధిష్ట పరిస్థితుల నుండి నేర్చుకోవడం ప్రారంభిస్తారు. పెరుగుతున్న కొలది అనుభవించడం ప్రారంభమవుతుంది. పిల్లలను ఏదైనా చేయమని లేదా చేయకూడదని చెప్పినపుడు వారు దానిని సరియైన విధంగాగాని లేదా తప్పుగాగాని చేయవచ్చు. కాని ఆ పనిని చేయడానికి ఎక్కువగా ఇష్టపడతారు. వారు నిరంతరంగా తప్పులను పునరావృతం చేస్తున్నపుడు, వారు పొందే శిక్షల ద్వారా, తప్పులను అవగాహన చేసుకోవడం మొదలవుతుంది. ఈ విషయాన్ని అవగాహన చేసుకోవడానికి మరో మార్గం వాస్తవ మార్గం, పిల్లలు మంచి పనులు చేసినపుడు బహుమతులును ఇచ్చి ప్రోత్సహించడం. అందువల్ల బహుమతులు మరియు శిక్షలు, రెండూ పిల్లలలో నైతిక విలువల అవగాహనను పెంపిందించే కారకాలు.

ఒకే ప్రవర్తనకు సంబంధించి, కొన్నిసార్లు వేర్వేరు వ్యక్తులు, వివిధ/వ్యత్యాసమైన నియమాలను కలిగి ఉంటారు. ఉదాహరణకు అన్నయ్య చెల్లెలిని కొట్టినపుడు, తల్లి అది తప్పు అని శిక్షిస్తుంది. అంటే అది తప్పుడు ప్రవర్తనగా సూచించబడుతుంది. ఇదే సంఘటనలో తండ్రి నవ్వి ఉండవచ్చు. అంటే పిల్లవాడు తను చేసినపని ఎగతాలి/నవ్వించేది funny అని నమ్మవచ్చు లేదా పిల్లవాడు అయోమయానికి (confusion) గురికావచ్చు. అంతేకాకుండా పిల్లవాడు తండ్రి సమక్షంలో క్రమంగా సోదరిని బెదిరించడం, తల్లి సమక్షంలో నిశ్శబ్దంగా ఉండడం ప్రారంభిస్తాడు. 5 నుండి 12 సంవత్సరాల మధ్య వయసులో తల్లిదండ్రుల వద్ద అభ్యసించిన తప్పుఒప్పులు మార్పిడి చేయబడతాయి. పిల్లలు





నైతిక విలువల ఉల్లంఘనకు మార్గాలను, నిర్దిష్ట పరిస్థితులను వెతుకుతారు. క్రమంగా పిల్లలు పెరిగే కొద్ది వారిలో పరివర్తన తీసుకురాబడుతుంది. పెద్ద పిల్లలు పాటించే, గుర్తించిన ప్రమాణాల ద్వారా పిల్లలు ప్రభావితమవుతారు. ఇది వారు యుక్తవయస్సు దాటేవరకు చేస్తారు. తర్వాత క్రమంగా పెద్దవారి నుండి ప్రమాణాలను నిర్మించుకుంటారు.

## 5.3.1 విలువల అభివృద్ధిలో క్రమశిక్షణ యొక్క పాత్ర (Role Of Discipline in the Development of Values)

వయస్సుకు అనుగుణంగా ప్రవర్తించడాన్ని పిల్లలకు నేర్పించడమే క్రమశిక్షణ. బాల్యంలో పిల్లలు ఇంట్లో, పొరుగున నిర్దిష్ట పరిస్థితులకు, సరియైన నిర్దిష్ట స్పందనలను చేస్తుంటారు. క్రమశిక్షణను కఠినంగా అమలు పరచినపుడు, చాలా చిన్న పిల్లలు కూడా, శిక్షపై దృష్టి పెడతారు. తప్పు ప్రవర్తనకు శిక్ష, సరియైన దానికి బహుమతి తగిన ప్రవర్తనకు ప్రేమ, అప్యాయత అనేవి విద్యావిలువలను, బాల్యంలో నైతిక ప్రమాణాలను పెంపొందిస్తాయి.

క్రమశిక్షణ అనేది సామాజిక సమూహం ఆమోదించిన నైతిక ప్రవర్తనను పిల్లలకు బోధించే సామాజిక మార్గం పిల్లలకు ఏది సరియైనది, ఏది నిరాకరించబడినది, ఈ ప్రమాణాలకు అనుగునంగా పిల్లలను ప్రోత్సహించడమే క్రమశిక్షణ యొక్క లక్ష్యం. బాల్యంలో ఉద్దేశపూర్వకంగా చేయబడిన తప్పుడు పనులకు శిక్షించడానికి ప్రాముఖ్యత నివ్వాలి. వారికి ఏమి జరుగుతుందో తెలిసినప్పటికి ఉద్దేశపూర్వకంగా దీనిని చేస్తారు. పిల్లలలో ప్రేరణను పెంపొందించడానికి, సామాజిక ఆమోద పద్ధతిలో ప్రవర్తించేలా చేయడానికి ప్రోత్సహకాలు ప్రేరణలుగా సమర్థవంతంగా పనిచేస్తాయి. దీనికి ఈ క్రింద ఇవ్వబడిన 3 రకాల క్రమశిక్షణలు ఉపయోగపడతాయి.

- **అధికారిక క్రమశిక్షణ (Authoritarian discipline) :** "To spare the rod means spoiling the child" అన్నట్లుగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మొదలైనవారు నియమాలను ఏర్పరచి, పిల్లలను వాటికి కట్టుబడి వుండాలని తెలియజేస్తారు. ఈ నియమాలు ఎందుకు ఏర్పరచబడ్డాయి, పిల్లలు ఎందుకు కట్టుబడి ఉండాలి అని ఎవరు పిల్లలకు తెలియజేయడానికి ప్రయత్నించరు, కాని పిల్లలు వాటికి కట్టుబడి ఉండనట్లైతే శిక్షించబడతారు.
- **అనుమతుల క్రమశిక్షణ (Permissive discipline) :** అధికార క్రమశిక్షణకు వ్యతిరేకంగా, తిరుగుబాటుగా ఇది అభివృద్ధి చెందింది. దీనివల్ల అనేక మంది పెద్దలు వారి చిన్న తనంలో బాధపడతారు. పిల్లలు సామాజికంగా ఆమోదంపొందిన విధంగా వారి ప్రవర్తన యొక్క పరిణామాల నుండి నేర్చుకుంటారని తత్వశాస్త్రం తెలుపుతుంది. పిల్లలకు ఈ నియమాలను బోధించినట్లైతే, వారు నియమాలను విబేధించి శిక్షించబడరు లేదా సామాజికంగా ఆమోదించబడిన మార్గంలో ప్రవర్తించడం కోసం వారు ప్రయత్నిస్తారు.
- **ప్రజాస్వామ్య క్రమశిక్షణ (Democratic discipline) :** ఇది ప్రధానంగా, నియమాలు ఎందుకు తయారుచేయబడ్డాయో, వారి అభిప్రాయాన్ని తెలియజేయడానికి అవకాశం వుందని

తెలియజేస్తాయి. పిల్లలు అవగాహన చేసుకుని వాటికి కట్టుబడి వుంటారు. ఇక్కడ నేరానికి తగిన విధంగా శిక్ష ఉంటుంది. అంటే శిక్ష అనేది దుర్మార్గాలకు (misdeed) సంబంధించింది. అదే విధంగా ప్రశంసలు (praise) మరియు సామాజిక గుర్తింపు (social recognition) రూపంలో బహుమతులు (rewards) ఇవ్వబడతాయి.

శాస్త్రీయంగా, వివిధ రకాల క్రమశిక్షణలు, పిల్లలలో వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటాయని నిరూపించబడింది. ప్రవర్తన, వైఖరులు మరియు వ్యక్తిత్వంలో మార్పులు గమనించబడ్డాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. విలువలలోని వివిధ వర్గాలను వివరించండి.

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

2. విలువల అభివృద్ధిలో క్రమశిక్షణ యొక్క పాత్రను వివరించండి.

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

## 5.4 పిల్లలలో వైఖరుల అభివృద్ధి (Development of Attitude in Children)

### 5.4.1 వైఖరి - అర్థం

'వైఖరి' దాదాపు అందరి జీవితాలలో గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగి ఉంటుంది. మన 'విజయం', 'వైఫల్యం', మన పని, సామర్థ్యాలపై మన వైఖరి ఆధారపడి ఉంటుంది. ఎంపిక చేయబడిన వ్యక్తి, సమూహం, లేదా సంస్థ వైపు వ్యక్తుల సర్దుబాటు వైఖరిని సూచిస్తుంది. పరిసరాలలోని కొన్ని అంశాలవైపు వైఖరిని ఏర్పరచుకుంటూ వ్యక్తి ప్రతిస్పందించడానికి, సంసిద్ధతను చూపుతాడు. అందువల్ల వైఖరి సంసిద్ధతకు దారితీస్తుంది లేదా నిర్దిష్ట పద్ధతిలో ప్రత్యేకంగా పరిస్థితులలో స్పందించడానికి సంసిద్ధత యొక్క స్థితి నిర్దిష్ట వ్యక్తులపట్ల, వస్తువుల పట్ల, విషయాలపట్ల వ్యక్తి ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రత్యేకించే, ఆలోచించే లేదా ప్రవర్తించే విధానమే 'వైఖరి' అని (Freeman) నిర్వచించారు. వైఖరులను పరిశీలించలేము; వాటిని బహిరంగ ప్రవర్తన ద్వారా మాత్రమే ఊహించవచ్చు.

### 5.4.2 వైఖరులలోని అంశాలు (Component of Attitude)

వైఖరులలోని అంశాలు ప్రవర్తనలో ప్రతిబింబిస్తాయి. ప్రవర్తన మూడు అంశాలను కలిగి

ఉంటుంది. సంజ్ఞానాత్మక అంశం (cognitive component) లేదా జ్ఞానం, నమ్మకాలతో కూడిన అంశాలు

1. మన వైఖరి జ్ఞానంపై ఆధారపడి ఉంటుంది. ఇది తార్కికమైనది మరియు హేతుబద్ధమైనది
2. వైఖరులోని రెండవ అంశం భావనలు (Feelings)

   వైఖరి ఎల్లపుడు భావాలు (Feelings), భావోద్వేగాలను (Emotions) రెకెత్తిస్తుంది. మన భావనల ఆధారంగానే కొంతమందిని ఇష్టపడడం, కొంతమందిని ద్వేశించడం వంటి భావోద్వేగాలు ఉంటాయి.

   వైఖరులు అనుకూలంగాను, ప్రతికూలంగానూ ఉంటాయి. జ్ఞానం, భావాలు (Feelings)వ్యక్తి సమర్థవంతంగా పనిచేయడాన్ని ప్రోత్సహిస్తాయి.

3. వైఖరిలో మూడవ అంశం ప్రవర్తన (Behaviour) లేదా చర్య (act). ఇది ఇతరుల భావాలను, అవగాహనలను ఊహించుటకు, ఇతరులకు ఇది వీలు కల్పిస్తుంది.

### 5.4.3 పిల్లలలో వైఖరులను అభివృద్ధి చేయడం (Development of Attitude in Children)

పిల్లల వైఖరి మొదటగా ఇంట్లో, తర్వాత పాఠశాల, వారికి సంబంధించిన సమవయస్కులతో (peer group) అభివృద్ధి చెందుతుంది. సమాజంలో పరస్పర చర్య సమయంలో పొందిన వ్యక్తిగత అనుభవాలు కూడా వైఖరుల అభివృద్ధికి సహాయపడతాయి. పిల్లలు పెరుగుతుంటే సంతృప్తి, సమాచార స్పందన (information exposure) అవసరం అనగా అనుకూలమైన లేదా అననుకూల (ప్రతి కూల) వైఖరులు ఏర్పడిన దానిపై ఆధారపడి వ్యక్తి లేదా పరిస్థితి గురించి జ్ఞానాన్ని పొందడం.

తక్కువ జ్ఞానం (poor knowledge) ఆధారంగా ఏర్పడిన వైఖరులు జ్ఞానాభివృద్ధితో మారుతూ ఉంటాయి. అందరు అన్ని సమూహాలతో సంబంధం కలిగి ఉంటారు. పిల్లలు కూడా కుటుంబ సమూహం, సమవయస్కుల సమూహం (peer group), మత, జాతి, సాంస్కృతిక మరియు తరగతి గ్రూపులతో సంబంధం కలిగి ఉంటారు. కుటుంబం, స్నేహితులు మరియు పాఠశాలలోని సమవయస్కుల గ్రూపు వంటి ప్రాథమిక సమూహాలు వైఖరి యొక్క అభివృద్ధిని ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కల్గి ఉంటాయి. ఎందుకంటే ప్రారంభ సమూహాలు తమ సభ్యులకు కొంత సమాచారాన్ని అందిస్తాయి. మరియు సమూహ నిబంధనలకు అనుగుణంగా దాని సభ్యులపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది, కాబట్టి ఇది సంభవిస్తుంది. దీని కారణంగా గ్రూపులోని సభ్యులు ప్రజల గురించి విషయాల గురించి సాధారణ దృక్పథాలను కలిగి ఉంటాడు. ఒకసారి ఈ దృక్పధాలు ఏర్పడినట్లైతే వారు స్థిరంగా వుంటూ, ఏలాంటి మార్పునైనా ఎదుర్కొనగలుగుతారు.

### 5.4.4 పిల్లలలో మంచి వైఖరిని అభివృద్ధి చేయడంలో ఉపాధ్యాయుని పాత్ర (Role of Teacher in Development of Good Attitude in Children)

ఉపాధ్యాయుడు ఉపయోగించే సమర్థవంతమైన వైఖరులు, చర్యలు, చివరికి విద్యార్థుల జీవితాలపై సానుకూల భేదాన్ని/తేడాను చూపుతాయి. ఒక తరగతి విద్యార్థుల ముందుస్తు/పూర్వ విద్యా అనుభవాలను పరిశీలించడం ద్వారా, ఉపాధ్యాయుడు తరగతిలో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలుసుకోగలుగుతాడు. 5 తరచుగా చర్చించే ఐదు వైఖరులు, చర్యలు క్రింద ఇవ్వబడినాయి.

ఉపాధ్యయుడు విద్యార్థుల పట్ల చూపే దయ, శ్రద్ధ, తరగతి బాధ్యతను పంచుకోవడానికి అంగీకారం, విద్యార్థుల వైవిధ్యం కొరకు ఒక నిజమైన సున్నితత్వం, స్వభావం, విద్యార్థులందరికి అర్థవంతమైన అభ్యసన అనుభవాలను కల్గించడానికి, విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడం/ ఉత్తేజితపరచడం.

ఉపాధ్యాయుడిని తయారుచేసే బాధ్యత ఉన్నతవిద్యా సంస్థలలో ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలతో ప్రారంభమవుతుంది. అయితే అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ప్రాథమిక బోధనా కోర్సులలో నమోదు చేసుకొని, కొంత అనుభవాన్ని గడిస్తారు. విద్యార్థులు ఈ విద్యావకాశాలను పొందినందు వల్ల వారు విశ్వసనీయ వనరులుగా పనిచేస్తారు. తరగతిలో సమర్థవంతమైన ఉపాధ్యాయులు అమలుచేస్తున్న చర్యలను గుర్తిస్తారు దీనివల్ల ఉపాధ్యాయుడు తమ విద్యార్థుల జీవితాలపై చెరగని ముద్ర వేయడానికి అవకాశం ఉంది. పాఠశాల అనుభవాలు, (mold), ఆకారం (shape), పాఠశాల లోపల, వెలుపల తమను తాము ఎలా చూస్తారో తెలియజేస్తాయి. ఈ పాఠశాల జ్ఞాపకాలు విద్యార్థుల మనస్సులలో జీవితకాలం గుర్తుండి పోతాయి మరియు ప్రస్తుత, భవిష్యత్ నిర్ణయాలలో పరిమాణాత్మక పాత్రను పోషిస్తాయి. ఒక సుదీర్ఘ, (boring) విసుగు, చికాకును కలిగించే పాఠశాల విద్యాసంవత్సరాన్ని మరియు అద్భుతమైన, సవాలైన (challenging) విద్యాసంవత్సర వ్యత్యాసాన్ని ఉపాధ్యాయులే చేస్తారనేది విద్యార్థులు తెలుసుకోవడానికి చాలా కాలం పట్టదు. ఉపాధ్యాయునిచే వినియోగించబడే సమర్థవంతమైన వైఖరులు, చర్యలు చివరకు విద్యార్థుల జీవితాలపైన అనుకూల ప్రభావాన్ని చూపుతాయి. గత విద్యానుభవాలను పరిశీలించడం ద్వారా, తరగతిలోని విద్యార్థులలో ఏమిచేయాలి లేదా ఏమి చేయకూడదు అనే విషయాన్ని చర్చిస్తారు.

### 5.4.5 ఐదు ప్రభావంతమైన ఉపాధ్యాయ వైఖరులు (Five Effective Teacher Attitudes)

**మొదటి వైఖరి :** కరుణ, దయను చూపడం (Caring and Kindness)

ఇది ఉపాధ్యాయుని వ్యక్తిత్వానికి సంబంధించినది. మంచి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఉత్సుకతతో, ప్రేమ, సహనం, విచారం, నిరాకరించడం వంటి భావోద్వేగాలు, భావాలు పంచుకోవడానికి సిద్ధపడతాడు. అంతే కాకుండా ఉపాధ్యాయుడు, విద్యార్థుల వాస్తవ ఆసక్తులను పంచుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలి. ఉపాధ్యాయుడు విద్య పట్ల శ్రద్ధను కలిగి ఉండాలి. ఉపాధ్యాయునికి, విద్యార్థులతో స్పష్టమైన భావ ప్రసారం (Communications) ఉండాలి.

**రెండవ వైఖరి :** భాగస్వామ్య బాధ్యత (Sharing Responsibility)

ఉపాధ్యాయుడు కఠినంగా ఉండకూడదు. ఉపాధ్యాయుడు బాధ్యత కోసం విద్యార్థులకు మంచి అవకాశాలను కల్పిస్తూ, సమాన స్వేచ్ఛ కోసం కూడా అవకాశం కల్పించాలి, ఉపాధ్యాయుడు పూర్తిగా నియమాల ద్వారానే వెళ్ళకూడదు. సౌలభ్యం (flexibility) మరియు బాధ్యత (responsibility) రెండింటికి కూడా సానుకూల వాతావరణం కలిగి ఉండాలి. ఉపాధ్యాయుడితో పాటు విద్యార్థులు సన్నిహిత సంబంధంతో పనిచేయాలి.

**మూడవ వైఖరి :** వైవిధ్యాన్ని సున్నితంగా అంగీకరించడం (Sensitively Accepting Diversity)

ఉపాధ్యాయుడు సానుభూతిలో వ్యవహరించేపుడు విద్యార్థుల అవగాహనకు ప్రాధాన్యత నివ్వాలి. విభిన్న సమాజం, నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులతో ఉపాధ్యాయుడు వ్యవహరించేపుడు, సున్నితత్వం, అంగీకారం మరియు ప్రోత్సాహం క్లిష్టమైనవిగా గుర్తించాలి. మంచి ఉపాధ్యాయుడు విద్యార్థులను విశ్లేషించడం, అవగాహన చేసుకుని తీర్పు చేయకుండా ఉండలేడు. ఉపాధ్యాయుడు, వారి పిల్లలలోని ఉత్తమైన వానిని వెలికి తీసుకురావాలి మరియు తరగతిలో, ఇతరుల సమక్షంలో వారిని తగిన విధంగా ప్రోత్సహించాలి (complement). ఉపాధ్యాయుడు, విద్యార్థులతో మాట్లాడడం, వారితో సమయాన్ని గడపడం చాలా విలువైనదిగా, ముఖ్యమైనదిగా భావించాలి.

**నాల్గవ వైఖరి :** వ్యక్తిగత బోధనను ప్రోత్సహించడం (Fostering Individualized Instruction)

ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థికి అవసరమైన, అర్థవంతమైన అవకాశాలను కల్పించాలి. విద్యార్థుల అభ్యసనంలో ఉపయోగపడే మంచి బోధన – అభ్యసన పద్ధతులను ఉపాధ్యాయుడు గుర్తుంచుకొని, అవసరమైన విద్యార్థులకు వాటిని (వ్యక్తిగతంగా) ఉపయోగించాలి. ఉపాధ్యాయుడు, విద్యార్థుల బలాలను (strengths) గురించి, వాటిని వినియోగించుకోవడం మరియు వారి బలహీనతలను గుర్తించి విస్మరించడం కూడా ముఖ్యమే. అనుభవంగల ఉపాధ్యాయులు ఇతర ఉపాద్యాయులకు, సానుకూల ప్రోత్సాహాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని అందించాలి.

**ఐదవ వైఖరి :** సృజనాత్మకతను ప్రోత్సహించడం (Encouraging Creativity)

ఈ వైఖరి విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే ప్రాముఖ్యతను నొక్కిచెబుతుంది. పాఠాలు, కృత్యాలు (activities)కు సంబంధించిన ఆలోచనలను, విద్యార్థుల ఊహాజనిత మార్గాలను తెరచి, అభ్యసనలో అనేక పద్ధతులను ఉపయోగిస్తాడు. ఉపాధ్యాయుడు, విద్యార్థుల అభిరుచులకు, నైపుణ్యాలకు, అవసరాలకు అనుగునంగా పాఠాలు బోధించినపుడు విద్యార్థులు వ్యక్తిగతంగా ప్రేరణ పొందుతారు, ప్రశంసలను అందిస్తారు. విద్యార్థుల గ్రేడులకు, ప్రశ్నకు ఒకేసరియైన సమాధానం ఇవ్వడం వంటి వాటికి అధిక ప్రాధాన్యతనివ్వడం, అభ్యసనను ఆటంక పరుస్తాయి. పర్యవసానంగా, విద్యార్థులు సరియైన సమాధానాలను మాత్రమే కనుగొనడం, లేదా ఉపాధ్యాయులు ఆశించే సమాధానం ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. సృజనాత్మకతకు ఉన్న ఈ తక్కువ అవకాశంవల్ల, విద్యార్థులు అభ్యసన ప్రక్రియలో ఆసక్తిని కోల్పోతారు.గ్రేడులు, ఉపాధ్యాయుడి ప్రశంసలు ఆశించే పోటీతత్వం అభ్యసనలో తన జోక్యం

ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే విద్యార్థులు, గ్రేడులు, ప్రశంసల కొరకు మాత్రమే పనిచేస్తారు. కొందరు ఉపాధ్యాయులు, అభ్యాసనలో బాహ్య ప్రేరకులను (extrinsic motivators) లేదా బహుమతులు (token rewards) ను ఉపయోగిస్తారు. ఈ పద్ధతులు విద్యార్థుల అభ్యసన స్థాయిలను, కోరికలను, సాధనను తగ్గిస్తాయి. చాలా మంది ఉపాధ్యాయులు తరగతిలో ఒక అహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించడం వల్ల, విద్యార్థులలో అంతర్గత ప్రేరణ పెంపొందించబడుతుందని, తద్వారా అభ్యసన సులువుగా జరుగుతుందని భావిస్తారు.

బోధన అనేది ఒక బలమైన మానసిక ప్రక్రియగా అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఉత్పాదక తరగతిగది వాతావరణం నిర్వహించడం, విద్యార్థులను ప్రోత్సహించడం మరియు వ్యక్తిగత లక్షణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం, విద్యార్థులతో వ్యక్తిగత సంబంధాలను సృష్టించే సామర్థ్యం మొదలైన వానిపై ఉపాధ్యాయుడి సామర్థ్యం ఉంటుందని నమ్ముతాం. ఉపాధ్యాయుని ఆచరణ, ప్రవర్తనలు, వైఖరులపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. వైఖరులు, నమ్మకాలు ఒక వ్యక్తి యొక్క చర్యలను ముందుకు తీసుకు వెళ్ళడానికి ఉపయోగించే మానసిక స్థితులు ప్రభావంతమైన వైఖరులతో, ఉపాధ్యాయుడు, విద్యార్థుల మధ్య పరస్పర గౌరవాన్ని, నమ్మకాన్ని, సంబంధాలను అభివృద్ధి చేసుకోవచ్చు.

## 5.5 ప్రత్యక్షం – ప్రాముఖ్యత – పిల్లలలో అభివృద్ధి చేయడం

జ్ఞానేంద్రియాల ద్వారా, పరిసరాల జ్ఞానాన్ని తెలుసుకునే ప్రక్రియను 'ప్రత్యక్షం' అనే పదం సూచిస్తుంది. పరిసరాల గురించి జ్ఞానేంద్రియాల ద్వారా వ్యక్తి జ్ఞానాన్ని పొందుతాడు. జ్ఞానేంద్రియాల ద్వారా వచ్చిన ఉద్దీపనలు నాడులలోని ప్రచోదనాల ద్వారా మెదడుకు చేరుతాయి. ఈ విషయాన్ని మెదడు గ్రహిస్తుంది. దీనినే సంవేదన (sensaion) అంటారు. సంవేదనలను అర్థవంతం చేసే ప్రక్రియే "ప్రత్యక్షం" (perception)

ప్రపంచం మన కళ్ళకు ఎలా కనబడుతుందో, చెవులకు ఏ రీతిగా వినబడుతుందో, స్పర్శ ద్వారా చర్మానికి ఎలా తెలుస్తుందో, నాలకకు ఎలా రుచిస్తుందో ముక్కుకు ఎలా వాసన వస్తుందో ఆ విధానంలో సంభవించిన గ్రహణ శక్తిని 'ప్రత్యక్షం' అని అంటారు. కాబట్టి ప్రత్యక్షం అనే మానసిక ప్రక్రియ వల్ల జ్ఞానేంద్రియాల సహాయంతో మనకు చేరిన ఉద్దీపనల లేదా ప్రేరణల గురించి నిశితంగా ఆలోచించి వాటి గురించి నిర్ణయాత్మకంగా తెలుస్తుంది. (perception refers to the way the world looks, sounds, feels, takes and smells) జ్ఞానేంద్రియాలు, పరిసర జ్ఞానాన్ని మనకు అందించే ప్రధాన అవయవాలు సంవేదనలకు అర్థాన్ని ఆపాదించడమే 'ప్రత్యక్షం'. ఇది మన చుట్టు ఉన్న ప్రపంచం యొక్క అవగాహన ఇది మనకు పలు మార్గాలలో స్పందించడానికి దారి చూపుతుంది. పిల్లలు, పెద్దలు ప్రవర్తనలో 'ప్రత్యక్షం' (perception) ఒక కీలక కారకం

నోట్స్

### 5.5.1 పిల్లలలో ప్రత్యక్షంను అభివృద్ధి చేయడం (Development of Perception in the Child)

గ్రహించే సామర్థ్యం లేకుండా అభివృద్ధి చెందే శిశువు ప్రపంచంలో ఎలా సరిపోతాడో, ఎలాంటి భావనలను కలిగి ఉంటుందో తెలుసుకోవడం సాధ్యంకాదు. 'ప్రత్యక్షం' అభివృద్ధి పరంగా క్లిష్టమైన కాలం ఉదాహరణ ఒక మెల్లకన్ను గల శిశువు వయస్సు మూడు సంవత్సరాలు మూడు సంవత్సరాల వయస్సుకంటే ముందే మెల్లను బాగుచేస్తే bi-ocular దృష్టి సరియైన విధంగా ఉంటుంది. అయితే పిల్లలు మూడు సంవత్సరాల పై బడితే bi-ocular దృష్టి అభివృద్ధి చెందదు.

### 5.5.2 శిశు వికాసంలో – ప్రత్యక్షం యొక్క ప్రాముఖ్యత

పిల్లల అభివృద్ధికి సంబంధించి అనేక రకాల కారకాలు 'ప్రత్యక్షం' అతి ముఖ్యమైనదిగా గుర్తించబడింది. అంతే కాకుండా, మనం ఎక్కడ ఉన్నామో తెలుసుకోవడానికి సామర్థ్యం అవసరం అభివృద్ధి చెందుతున్న పిల్లలకు ఈ క్రింది కారణాల వల్ల ప్రత్యక్షం ముఖ్యమైనది.

- సామాజీకరణం (Socialization)
- జ్ఞాన సముపార్జన (Acquisition of knowledge)
- భాషా సముపార్జన (Acquisition of language)
- భావోద్వేగ ప్రతిస్పందన (Emotional response)
- స్మృతి (Memory)
- స్వీయ సంరక్షణ (Self-preservation)
- చేయి – కన్ను – సమన్వయం (Hand-eye co-ordination)
- స్వీయ అవగాహన – జ్ఞానం (Sense of self-awareness)

### 5.5.3 జ్ఞానం, స్మృతి మరియు ప్రత్యక్షం

'ప్రత్యక్షం' అభివృద్ధి (perceptual development) లేకుండా, ఒక శిశువు నూతన జ్ఞానాన్ని పొందలేకపోవచ్చు లేదా అభ్యసించిన జ్ఞానాన్ని గుర్తుంచుకోలేకపోవచ్చు. ఎందుకనగా ప్రత్యక్షం, జ్ఞానాన్ని గుర్తుంచుకోవడానికి, నిల్వచేసుకోవడానికి అవసరం. అందువల్ల అభివృద్ధి చెందుతున్న పిల్లలకు 'ప్రత్యక్షం – అభివృద్ధి' (perceptual development)అనేది విద్యలో విజయవంతం కావడానికి, అభివృద్ధికి మైలురాయిగా ఇది చాలా ముఖ్యమైనది. మరొక వ్యక్తి సామర్థ్యాలను ప్రతిస్పందించడానికి స్నేహం అవసరమవుతుంది. ప్రత్యక్షం సంబంధాల ఏర్పాటుకు, నిర్వహణకు కీలకమైనది. పైన చెప్పిన విధంగా ప్రత్యక్షం అభివృద్ధి, చేయి – కన్ను సమన్వయానికి, జ్ఞానం, భాష రెంటిని సముపార్జించుటకు, సామాజికీకరణకు దోహదపడుతుంది. పిల్లలను వివిధ పరిస్థితులకు , అనుభూతులకు (situations

and sensations) ఎలా స్పందించాలో, పిల్లలను ప్రత్యక్షం ప్రభావితం చేస్తుంది. ఇది జ్ఞాపక శక్తికి, స్వీయ అవగాహనకు చాలా కీలకమైనది, ముఖ్యమైనది.

### 5.5.4 ప్రత్యక్షం అభివృద్ధిలో – ఆడడం యొక్క ప్రాముఖ్యత

ఇది అతిముఖ్యమైన సమస్యలలో ఒకటి. పిల్లలలో 'ప్రత్యక్షం అభివృద్ధికి ఆడడం దోహదపడుతుంది. ఆటల యొక్క సాంస్కృతిక అధ్యయనంలో, ఆట పిల్లలలో అభ్యసనను, వికాసమును పెంపొందిస్తుందని కనుగొనబడింది. సామాజిక – సంస్కృతి నియమాల ద్వారా ఆటల యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులు అవగాహన చేసుకోబడినారు. ఆటలు పిల్లలలో ప్రేరణను పెంపొందిస్తాయి. ఆశ్చర్యకరంగా, దీనిని తల్లిదండ్రులు అనుమతించరు. నిరుత్సాహపరుస్తారు. ఆట పిల్లలకు సహజంగానే ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందిస్తుంది. ఆటలు పిల్లలకు చాలా ముఖ్యమైనవిగా ప్రారంభ బాల్యవిద్య ఎక్కువ ప్రాధాన్యతను కలిగిఉంటాయి.

ఆట యొక్క అభివృద్ధి, పరిశోధనలకు ఒక సుధీర్ఘచరిత్ర ఉంది. మనోవిశ్లేషణ సిద్ధాంత కర్తలు ఆటలను భావోద్వేగా సమస్యలతో వ్యవహరించడంలో సహాయం చేయడానికి వినియోగిస్తారు. జాన్ పియాజె (play therapy Jean Piaget) ఆట మరియు ప్రజ్ఞ (intelligence) అభివృద్ధికి మధ్య సంబంధాన్ని ఏర్పరచాడు. ఆట నేర్చుకోవడానికి ఒక వాహనం (vehicle) వలె పనిచేస్తుందని ఆయన నమ్మాడు. వైగోస్కి (Vygosty,) మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త, ఆట చిన్న పిల్లల అభివృద్ధి, అభ్యసన యొక్క అత్యంత ముఖ్యమైన వనరులలో ఒకటిగా తెలిపాడు. ఆటల సమయంలో అభివృద్ధి జరుగుతుంది, ఆటలు (zone of proximal development)ని సృష్టిస్తాయని నమ్మాడు. వైగోస్కి సిద్ధాంతం ప్రకారం, మరింత అధునాతన భాగస్వాములతో ఆడడం (వయోజనులు, తల్లిదండ్రులు, వృద్ధులు) వల్ల పిల్లల నైపుణ్యాలు మెరుగుపడతాయి , అధిక నాన్యత గల ఆటలలో పాల్గొనడానికి మరింత విశ్వాసాన్ని పెంపొందిస్తాయి. వైగొస్కి ప్రకారం, ఆట, భాష, స్మృతి తార్కికత ఉన్నత ఆలోచనా స్థాయి, సామాజిక నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగకరంగా ఉంటుంది.

పిల్లల అభివృద్ధిలో ఆటల ప్రాముఖ్యత అంతులేనిది, ఆపారమైనది. పిల్లల వికాసం, అభ్యసనకు చెందిన అన్ని రంగాలకు, పిల్లల మెదడు అభివృద్ధి సంబంధం కలిగిఉంటుంది. ప్రారంభంలో ఉన్నత నాన్యత ఆట న్యూరాన్‌ల సంబంధంను గననీయంగా పెంచుతుందని సూచించబడినది.

Ginsburg and the Committee on Communications and Committee on Psychological Aspects of Child మరియు కుటుంబ ఆరోగ్యం, పిల్లలు ఆటల ద్వారా వారి ప్రపంచాన్ని వినోద పూర్వకంగా (recreate) అన్వేషించ (explore) వచ్చని కనుగొన్నారు.

ఆటలు పిల్లలలో, మెరుగైన విశ్వాసానికి దారితీసే కొత్త సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. భవిష్యత్తులో సవాళ్ళనుఎదుర్కొవలసి ఉంటుందని వారు వాదించారు. ఇంకా ఆటల ద్వారా, ప్రత్యేకంగా undirected ఆటల ద్వారా, అంటే ఇతర మాటలో స్వేచ్ఛగా ఆడడం వల్ల, పిల్లలు సాంఘీకీకరణ నైపుణ్యాలను (అనగా జట్టుపని) భాగస్వామ్యం (sharing) సంధి (negotia-

tion), వివాదం (conflict) మరియు స్వీయ – న్యాయవాదం (self-advocacy) వంటి అభ్యాసాలను పొందవచ్చని తెలిపారు.

వారి ప్రకారం, ఆటలు, పిల్లల ఇతర జీవన నైపుణ్యాలను పెంపొందిస్తాయి. మరియు వారి భవిష్యత్తుకు అవసరమైనవిగా అవుతాయి. అనగా నిర్ణయాలు చేయడం (decision-making) ఒకరి ఆసక్తులను కనుగొనడం ( to know one's own pace) ఆటకు మరియు అనేక ప్రాథమిక నైపుణ్యాలకు మధ్య సంబంధం ఉంటుందని, సంక్లిష్ట అభిజ్ఞానాత్మక కార్యకలాపాలు శిశు అభివృద్ధికి మరియు అభ్యసనకు ముఖ్యమైనవని కనుగొనబడింది. ఇంకా ఈ నైపుణ్యాలు పిల్లలలో బలమైన పునాది నిర్మిస్తాయని, పాఠశాల లోపల, బయట ప్రభావవంతమైన అభ్యసనలో సహాయపడుతుందని కూడా కనుగొన్నారు. అందువల్ల ఆటలు పిల్లల అభివృద్ధికి, విద్యాపరమైన విజయం కోసం అవసరమవుతాయి. తల్లిదండ్రుల పరస్పర చర్యల ద్వారా, ఆటల ద్వారా పిల్లలు సంబంధాలు పెంపొందించుకోవడం వల్ల అభివృద్ధికి ప్రాముఖ్యత నివ్వబడింది. (ECD) విధానాలలో ఆటలను చేర్చాలని సూచించడం జరిగింది. విధానాలను రూపొందించడానికి , సంస్కృతికి సంబంధించిన, పరిశోధన ఆధారిత సాక్ష్యాలు అవసరమవుతాయి. ఈ సమస్య కోసం జాగృతిని పెంపొందించే కార్యక్రమాలు అవసరమవుతాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

1. శిశు వికాసంలో ప్రత్యక్షం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

2. ప్రత్యక్షం అభివృద్ధిలో ఆటలు ఎలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయో వివరించండి?

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

## 5.6 ప్రేరణ (MOTIVATION)

పిల్లల వారు చేసే వివిధ రకాల పనుల నుండే అభ్యసిస్తారు వారికి అవి సహజంగా ఆసక్తికరంగా ఉండి, విశ్లేషించడానికి, అన్వేషణలో దోహదపడతాయి. పిల్లల అన్వేషణలు ఆనందాన్ని లేదా విజయాన్ని కలిగిస్తే, వారు మరింతగా అభ్యసించాలని అనుకొంటారు. పిల్లలు, ప్రారంభ సంవత్సరాలలో, అంటే బాల్యంలో అభ్యసన గురించిన వైఖరులను ఏర్పరచుకుంటారు, మరి అవి జీవితకాలం ఉంటాయి.

ఈ సంవత్సరాలలో (బాల్యంలో) సరియైన మద్ధతు, ప్రోత్సాహం పొందిన పిల్లలు, సృజనాత్మకమైన, సాహసోపేతమైన అభ్యాసకులుగా ఉంటారు. ఈ విధమైన మద్ధతు, పరస్పర చర్యలను పొందని/స్వీకరించని పిల్లలు తర్వాత జీవితంలో నేర్చుకోవడంపై వైవిధ్య వైఖరిని కలిగిఉంటారు. అనేక బాహ్య, అంతర్గత కారకాలు పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. అంతర్గత కారకాలలో అత్యంత ప్రభావశీలమైనది, పిల్లలలో ప్రేరణ కల్గించడం. ఈ ప్రేరణ రెండు రూపాలలో ఉంటుంది. అంతర్గత ప్రేరణ మరియు బహిర్గత ప్రేరణ, అంతర్గత ప్రేరణ విద్యాసంబంధమైన అమరికకు అనువైనదిగా అంగీకరించబడినది.

## 5.6.1 పిల్లలో ప్రేరణ – లక్షణాలు

పిల్లలు, వారు చేయాలనుకున్న పనులను చాలా చేస్తారు. ఒకపని చేయాలంటే ఎవరి బలవంతం లేకుండా చేయడాన్ని అంతర్గత ప్రేరణ అని చెప్పవచ్చు. విద్యార్థి తనకుతాను పాఠశాలకు వెళ్ళడం, బహుమతులుగాని, ఇతరుల మెప్పు పొందడానికి చేసే పనులు కూడా అంతర్గత ప్రేరణలకు ఉదాహరణలు – ఇంకా వ్యక్తి తాను స్వయంగా అభ్యసించాలనే భావన కలగడం, స్వభావ సిద్ధంగా ఇతరులను అనుకరించే ప్రవృత్తి, ఆత్మ గౌరవం, సామాజిక ఆమోదం పొందాలని ఆకాంక్షించడం, అభిరుచులను ఏర్పరచుకోవడం, తన శారీరక అవసరాలను తీర్చుకోవడానికి చేసే ప్రయత్నాలు అంతర్గత ప్రేరణలకు ఉదాహరణలే. ఇలాంటి పనులను, పిల్లలు స్వయంగా, సొంతంగా ఎంపిక చేసుకోవడం విద్యార్థులకు సంతృప్తి నిస్తుంది. విద్యార్థి అవసరాలకుగాని, అభిరుచులకుగాని సంబంధం లేకుండా, ఒక పనిని చేయడానికి సహకరించే ప్రతీ ప్రోత్సాహకాన్ని బహిర్గత ప్రేరణ లేదా కృత్రిమ ప్రేరణ అంటారు. విద్యార్థిని పొగడడం, అభినందించడం, గౌరవించడం ద్వారా అతన్ని లక్ష్య సాధనకు ప్రేరేపించవచ్చు. ఒకరు నిర్దేశించిన గమ్యం భయపెట్టి చేయించడం వెలాది బహిర్గత ప్రేరణలే.

అంతర్లీనంగా ప్రేరేపించబడిన కార్యకలాపాలు, వానికవే మరింతగా వుండడం వల్ల, పిల్లలు ఆసక్తికరంగా, మరింతగా నేర్చుకుంటారు మరియు ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు. అంతర్లీనంగా ప్రేరణ పొందిన పిల్లలు, వారి స్వీయ అభ్యసన, అభివృద్ధిలో నిమగ్నమవుతారు. మరో మాటలో చెప్పాలంటే, ఒక పిల్లవాడు అంతర్లీనంగా ప్రేరణ పొందినపుడు, తనకు తను ఇష్టపడుతున్ననని నమ్మినపుడు, సమాచారాన్ని సులువగా అభ్యసించడం, ఎక్కువ కాలం గుర్తుంచుకోవడం జరుగుతుంది. తల్లిదండ్రులు, వారి పిల్లలకు ఆటలు, కృత్యాలను మార్గదర్శనం చేయడం ద్వారా ఈ భావనను పెంపొందించవచ్చు. ఈ విధమైన ఆటలు ( unstructured) పిల్లల ప్రేరణకు, అభ్యసనకు, అభివృద్ధికి చాలా ముఖ్యమైన అంశాలు

## 5.6.2 ప్రేరణను అభివృద్ధి చేయడం

అనేక ప్రవర్తనా లక్షణాలు అధిక ప్రేరణకు సూచికలు. ఈ లక్షనాలను అభివృద్ధి చేయడంలో కొన్ని ముఖ్యమైన అంశాలు మరియు పిల్లలో ఈ లక్షణాలను అభివృద్ధి చేసే మార్గాలు క్రింద ఇవ్వబడ్డాయి. నిలకడ (persistence) అనేది ఒకే పనిలో సహేతుక దీర్ఘకాల వ్యవధిలో వుండే సామర్థ్యం.

చాలా మంది పిల్లలు ఒక గంట పాటు, ఒకే కృత్యంపై దృష్టి సారించలేరు. పిల్లలు ఒక కార్యకలాపంలో పాల్గొన్నపుడు, ఈ కృత్యంలో నిమగ్నమయ్యే కాలంలో లెక్కించదగిన వ్యత్యాసాలు ఉంటాయి. అంతర్గత ప్రేరణ పొందిన పిల్లలు, పొందని పిల్లలు, విజయ వంతం కానపుడు, వెంటనే ఈ పని నుండి నిష్క్రమిస్తారు. పిల్లలు ఒక సవాలైన పనిలో (challenging task) విజయవంతమైనపుడు నిలకడగా నేర్చుకోవడానికి ఇష్టపడతారు. నిలకడను పెంపొందించడం అంటే ఒక పనిని సవాలుగా ఇవ్వడం. సవాలు ఎంపిక (Choice of challenge) అనేది ప్రేరణ యొక్క మరో ముఖ్య లక్షణం. ఒక సవాలులో విజయం సాధించిన పిల్లలు, ప్రేరణ పొంది, మరొక సవాలును స్వాగతిస్తారు. ఈ విధంగా ప్రేరణ పొందిన అభ్యాసకులు, కొద్దిగా కఠినమైన పనిని, ఎంపిక చేసుకుంటారు. ఎపుడైతే అలాంటి పనిని విజయవంతంగా పూర్తి చేస్తారో, అధిక స్థాయిలో సంతృప్తిని పొందుతారు.

ప్రేరణ పొందని పిల్లలు (అంటే ప్రారంభంలో విజయాన్ని అనుభవించని పిల్లలు) చాలా సులభమైన పనిని ఎంపిక చేసుకుని, తక్షణ విజయాన్ని పొందుతారు. అలా సులభంగా పొందే విజయంలో పిల్లలు చాలా తక్కువ సంతృప్తిని పొందుతారు. ఎందుకంటే ఆ పని సవాలుగా (challenge) ఇచ్చింది కాదు అని పిల్లలకు తెలుసు.

పిల్లలు సరియైన సవాలును ఎంపిక చేసుకోవడంలో, తగిన సవాలును కనుగొనడంలో, ఉపాధ్యాయుడు వారికి సహాయపడాలి.

పూర్తిగా పెద్దలపై ఆధారపడడం – ప్రేరణకు మరోసూచిక. బలమైన అంతర్గత ప్రేరణలో పిల్లలకు, పెద్దల నిరంతర పర్యవేక్షణ, కార్యకలాపాలలో సహాయం చేయడం అవసరముండదు. నిమ్న ప్రేరణ స్థాయి (lower level of motivation)ని కలిగిన పిల్లలు లేదా బాహ్య ప్రేరణ అవసరమైన పిల్లలకు పెద్దల నుండి నిరంతర శ్రద్ధ అవసరం మరియు స్వతంత్రంగా పనిచేయలేరు.

స్వాతంత్ర్యం – అభ్యసన యొక్క ఒక ముఖ్యమైన అంశం. కాబట్టి వయోజనులపై ఆధారపడడం అనేది పాఠశాలలో విజయవంతం కాగల సామర్థ్యాన్ని పిల్లలలో పరిమితం చేస్తుంది. తల్లిదండ్రులు, పిల్లలకు ఆటబొమ్మలను, కృత్యాలను అందిస్తూ, సహజ సృజనాత్మకతను, ఉత్సుకతను పెంపొందిస్తూ, స్వతంత్ర ప్రేరణ సంభావ్యతను పెంపొందించాలి. తరచుగా వినియోగించే (blocks), చిన్న ప్లాస్టిక్స్, వ్యక్తుల బొమ్మలు, బొమ్మకార్లు, (crayons and paper etc. ) సరళమైన అత్యంత ప్రాథమిక ఆటవస్తువులు. ఇవి పిల్లలకు వినోదాన్ని ఇవ్వడమే కాకుండా వారి సొంత ప్రపంచాన్ని కనుగొనడానికి, పెద్దలపై పూర్తిగా ఆధారపడడాన్ని తగ్గిస్తాయి. ప్రేరణ స్థాయి యొక్క చివరి సూచిక – భావోద్వేగం

స్పష్టంగా ప్రేరణ పొందిన పిల్లలు, సానుకూల భావోద్వేగాలను ప్రదర్శిస్తారు. వారి పనితో వారు సంతృప్తి పడతారు, కార్యకలాపాలలో మరింత ఆనందాన్ని ప్రదర్శిస్తారు.

తగిన ప్రేరణ లేని పిల్లలు నిశ్శబ్దంగా, విచారంగా, విసుగుగా కనిపిస్తారు. వారు, వారి కార్యకలాపాలల్లో ఏవిధమైన ఆనందాన్ని పొందలేరు. పైగా తరచూ ఫిర్యాదులు చేస్తుంటారు. ఉపాధ్యాయుడిగా మీరు పిల్లల మనోద్వేగాలకు, ఉత్తమ న్యాయ మూర్తిగా ఉంటారు.

### 5.6.3 ప్రేరణను పెంపొందించడం (Enhancing Motivation)

చిన్న పిల్లలకు బోధించే ఉపాధ్యాయులు, తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి, తగినవిధంగా ప్రేరణ సాయపడుతుంది. దీనివల్ల సరియైన విద్యాభివృద్ధికి అవసరమైన పునాది లభిస్తుంది. ఉపాధ్యాయుడు బాహ్య బహుమతుల ఉపయోగం గురించి చాలా జాగ్రత్తగా వుండాలి. ఇది పిల్లల ప్రేరణాత్మక అభివృద్ధిలో తీవ్రంగా జోక్యం చేసుకోవచ్చు. సాఫల్యం పొందినపుడు ప్రశంసించడం తగినదే కాని పిల్లలు ఆ పనిని ఆసక్తి కరంగా చేస్తున్నారా, కేవలం మీ ప్రశంసం కోసం కాదని నిర్ధారించుకోవాలి. పిల్లల పరిసరాలలో పెద్దలు, ఇతరులు ఉన్నపుడు బాహ్య ప్రమాణాలను అమలుచేయడం మరియు అంతర్గత బహుమతి వ్యవస్థను భర్తీ చేయడంలో (మిఠాయిలు, డబ్బు, మితిమీరిన ప్రశంసలు) కష్టాలు తలెత్తుతాయి. పిల్లలు, వారి విజయాలకు, ఎవరైనా ప్రతి ఫలాన్ని ఇచ్చినట్లైతేనే విజయం పొందినట్లుగా భావిస్తారు. వారు, తమ అంతర్గత ప్రేరణను కోల్పోతారు. ఎపుడైతే వారి విజయాన్ని ఎవరైన నిర్ణయిస్తారో, ప్రశంసిస్తారో, అభినందిస్తారో అపుడు మాత్రమే వారు విజయాన్ని అనుభవిస్తారు. అలాంటి సందర్భాలలో పిల్లలు స్వీయ – విలువ యొక్క భావాలను అభివృద్ధి చేసుకోలేరు. మరియు ఇతరుల ప్రమాణాల ద్వారా తమ సొంత విలువలను నిర్ణయిస్తారు. నేను బాగా చేస్తానా? అని మీ పిల్లవాడిని ఎపుడు అడిగే అవసరం రానివ్వకూడదు. తన విజయాలపై తమకు నమ్మకం ఉండాలి. పిల్లలను మరింత పూర్తిగా, అంతర్లీనంగా ప్రేరేపించడానికి, సహాయం చేయడానికి, ఉపాధ్యాయుడు అనేక వ్యూహాలను ఉపయోగించుకోవచ్చు. పరిసరాలను కల్పించడం, (అంటే వయసుకు తగిన బొమ్మల ద్వారా, కృత్యాల ద్వారా) పిల్లలను స్వేచ్ఛగా అన్వేషింపజేయడానికి మరియు వారి చర్యల ప్రభావాన్ని చూడడానికి (అంటే బొమ్మలు కదలడం, ప్రత్యక్షంగా మార్పులు చేస్తున్నప్పుడు) అనువైన పరిసరాలను కల్పించడం పిల్లలు పనిని చేస్తున్నపుడు అవసరమైన సమయాన్ని ఇవ్వాలి. పిల్లలు ఒక కార్యకలాపం/కృత్యంలో పాల్గొన్నపుడు, వారు అంతరాయం లేకుండా దానిని పూర్తిచేయగలరని నిర్ధారించుకోవాలి. "సహాయం" అనే సహజ ప్రేరేపనను నిరోధించాలి, పిల్లల అవసరాలకు స్థిరమైన ఊహాజనిత పద్ధతిలో ప్రతిస్పందించాలి కాని వీలైనంత స్వతంత్రంగా వుండే విధంగా చూడాలి. పిల్లలందరికి స్పష్టంగా నిర్వచించబడిన పరిమితులు అవసరం అయితే మాత్రం, నిర్మాణాత్మకంగా, వ్యవస్థీకరించడం అవసరంలేదు. పిల్లలు పెద్దలు కలిసి అన్వేషించడానికి నేరుగా / స్పందించడానికి అవకాశాలను కల్పించాలి. ఒక కార్యకలాపంపై పెద్దలు మరియు పిల్లలు కలిసి పనిచేయడం చాలా ముఖ్యమైనది. ఇది మీరు పరిశీలించడానికి మరియు పిల్లలను ప్రోత్సహించడానికి అవకాశం కల్పిస్తుంది. పిల్లలు కష్టమైన/ క్లిష్టమైన కార్యకలాపాలను చేస్తున్నపుడు, వారికి ఎక్కువగా ప్రేరణను అందించాలి. విజయవంతమైన అనంతరం మరింత బలమైన భావాలను అందివ్వాలి. దీనికి మొదట యత్న – దోష ( Trail & Error) అవసరమవుతుంది. పిల్లలకు వారి స్వంత సాఫల్యాలను అంచనా వేయడానికి అవకాశాలను ఇవ్వాలి వారు ఒక మంచి పని చేశారని అనడం కంటే, వారు ఆపని గురించి ఏమనుకుంటున్నారో అడగండి. నీవు ఏమనుకుంటున్నావు? అని అడగడం తప్పేమీ కాదు. అధిక బహుమతులను ఇవ్వకూడదు. దీనివల్ల పిల్లల సామర్థ్యాలు తగ్గే అవకాశం కూడా ఉంది. ప్రశంసలు బహుమతులు, నిజమైన సాఫల్యం కంటే పిల్లల ప్రయత్నాలపై/నికలడపై ఆధారపడాలి.

నోట్స్

పిల్లలకు ప్రపంచం ఒక అద్భుతమైన ప్రదేశం. పిల్లలు వారి ప్రపంచాన్ని అన్వేషించి, కనుగొనడానికి అనుమతివ్వాలి. ప్రతి మూల ఒక అనుభవం; పెరుగుతున్న మనసులను ఆశ్చర్యం, ఉత్తేజపరుస్తుంది. వారికి కావలసిన దల్లా చిన్న మొత్తంగా సూచనలు, సలహాలు మరియు అధిక మొత్తంలో స్వేచ్ఛ వారి స్వీయ - చర్యలకు, వారి పరిసరాలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నపుడు పిల్లలను పొగడడం, ప్రతిఫలాలు, (బహుమతులు) ఇవ్వడం అవసరం లేదు.

అధికంగా ప్రశంసించడం, ప్రతిఫలాలను అందవ్వడం అనవసరం మరియు నిజానికి పిల్లల ప్రేరణను, నేర్చుకోవాలనే ఆకాంక్షకు ఇది హానికరం ప్రారంభ సంవత్సరాలలో (బాల్యంలో) అభ్యసన పట్ల ఏర్పడిన వైఖరులే భవిష్యత్ అభ్యసనానికి, మానసిక స్థితిని ఏర్పరుస్తాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

1. బాల్యంలో పిల్లల లక్షణాలను తెలపండి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. పిల్లలలో ప్రేరణను ఎలా పెంపొందించగలమో వివరించండి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 5.7 సారాంశం

ఈ యూనిట్‌లో, భావన ఏర్పడడం, భావన నిర్మాణం అంటే ఏమిటి? స్వీయ భావన యొక్క అవగాహన ఎలా విభిన్న భావనలను అర్థం చేసుకోవడం ద్వారా అభివృద్ధి చెందుతుందో అధ్యయనం చేశాం.

ఇంకా భావనలు ఏర్పడడానికి సమాయపడే కారకాలు గురించి మరియు స్వీయ భావన అభివృద్ధిని ప్రభావితం చేసే కారకాలను గూర్చి కూడా నేర్చుకున్నాం. ఉపాధ్యాయులుగా, స్వీయ భావన సరియైన పెరుగుదల యొక్క పురోగతిని సులభతరం చేయడానికి, స్వీయ భావన యొక్క అభివృద్ధి ప్రక్రియను అవగాహన చేసుకోవడం అవసరం పిల్లలో సరియైన మానసిక పెరుగుదలకు, మనం విలువలను, అవగాహనను, మరియు ప్రేరణను పెంపొందించవలసిన అవసరం వుంటుంది. దీనిని నిర్ధారించడానికి వీటిలో ప్రతి దానిని ఏ విధంగా అవగాహన చేసుకోవాలి, అది ఎలా సులభతరం చేయబడిందో కూడా అర్థం చేసుకోవాలి. ఉపాధ్యాయుడు విద్యార్థులను క్రమశిక్షనగా ఉంచడం వల్ల వారిలో విలువలు

పెంపొందుతాయి. నైతిక వికాసంలాగే శిశువు ఇతర విషయాలను నేర్చుకోవడం మొదలు పెట్టినందున వైఖరి అభివృద్ధి చెందుతుంది. కుటుంబ సభ్యులు, ఇతర సన్నిహిత మిత్రులతో పరస్పర చర్యల వల్ల మొదట వైఖరులు ఇంటి వద్దనే, ఇంటి పరిసరాలలోనే అభివృద్ధి చెందుతాయి. సమాజంలోని సభ్యులు, సమవయస్కులుతో పరస్పర చర్యలు పిల్లల & సమాచార వనరుల అవసరాలను తీర్చుడం ద్వారా, అనుకూల & ప్రతికూల వైఖరులు ప్రభావితమవుతాయి.

సమర్థవంతమయిన ఉపాధ్యాయులు, తమ విద్యార్థులను నిజాయితీగా, శ్రద్ధగా, అదుకుంటారు. ఈ ఉపాధ్యాయులు దయ / కరునను ప్రదర్శించడం బాధ్యతను పంచుకోవడం, వైవిధ్యాన్ని అంగీకరించడం, వ్యక్తిగత బోధనను, సృజనాత్మకతను ప్రోత్సహిస్తారు. ఈ ఐదు వైఖరులు & చర్యల పరిజ్ఞానంతో, ఉపాధ్యాయుడు విద్యార్థులచే జ్ఞాపకముంచుకోబడతాడు. వివిధ రకాల అవగాహనల అభివృద్ధికి జ్ఞానం, జ్ఞాపకం మరియు ఆటలు చాలా ముఖ్యమైనవి. జీన్‌పియాజె, వైగోస్కిలు, జ్ఞానం & అవగాహన అభివృద్ధిలో నాటకం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిగదిలో ఆటలును తమబోధనలో వినియోగించినట్లైతే పిల్లలు సులువుగా అవగాహన చేసుకుంటారు. ఉపాధ్యాయుడు తన మనస్సును నాటకం ద్వారా బోధించాలని నిర్ధారించుకున్నట్లైతే, వివిధ అంశాలను, విషయానలు ఎలా బోధించగలడో అవగాహన చేసుకోగలుగుతాడు. పిల్లలు ఆడుకోవడానికి, తల్లిదండ్రులు అనుమతివాలని ఉపాధ్యాయులు తెలియజేయాలి. అభ్యసనలో ఆడడం. మాత్రమే ప్రధానమైంది కాదు. ప్రేరణ కూడా చాలా ముఖ్యమైంది. పిల్లలు ఏదో చేయాలని ఆసక్తి కనబరిచినట్లైతే బోధించడం చాలా సులభం. పిల్లలను ఇతరులు అభ్యసించమని అడినపుడు, చేయడంలో ఆసక్తిని కనబరచనపుడు వారిని అభ్యాసనలో ప్రేరేపించడం కష్టం. బాహ్య బహుమతులు ఉపయోగించడం పిల్లలలో ప్రేరణ అభివృద్ధి తీవ్రంగా జోక్యం చేసుకోవచ్చు. ఒక సాఫల్యం కోసం ప్రశంస తగినదేకాని తనకు ఆసక్తి ఉన్నందువల్లనే పిల్లలు ఆ పనిని చేస్తున్నాడని భావించాలి.

## 5.8 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

1. పిల్లలలో స్వీయ భావనను అభివృద్ధి చేయు కారకాలను వివరించండి. సరయైన స్వీయ భావన అభివృద్ధిని, తరగతిలో ఉపాధ్యాయుడు ఎలా మార్గదర్శిగా వుంటాడో తెలపండి.
2. మంచి వైఖరుల పెంపులో ఉపాధ్యాయుని పాత్ర తెలపండి.
3. పిల్లలో ప్రేరణను పెంపొందంచడానికి, ఉపాధ్యాయుడు ఎలాంటి వ్యూహాలను తరగతిలో ప్రవేశ పెడతారు?

## 5.9 సంప్రదింపు గ్రంథాలు


- http://www.usca.edu/essays/vol132005/gourneau.pdf.
- Hurlock (1953) Developmental Psychology, A life span approach. Tata McGraw- Hill Publishing Company Limited, New Delhi, India.

- Dandapani.S ( 2010) A textbook of Advanced educational Psychology. Anmol Publications PVT.LTD, New Delhi, India.
- P.Natraj (1995) Psychology, Srinivasa Publications, Mysore, Karnataka, India.


## 5.10 అభ్యసన కృత్యాలు

1. తరగతిలో ఒక అభ్యాసం (exercise)ను నిర్వహించడానికి, తరగతిని సజాతీయ సమూహంగా, విభజించి వాటికి కొన్ని పనులు ఇవ్వండి?
2. సరియైన స్థాయిలో విలువలను అవగాహన చేసుకొని, దైనందిన జీవితంలో వినియోగించుకోవాలని బోధించండి?
3. వివిధ రకాల ప్రామాణిక పరీక్షలు వినియోగించి విద్యార్థుల వైఖరులను మాపనం చేయండి.

నోట్స్

# యూనిట్-6 : పిల్లల్లో సృజనాత్మకత - అభివృద్ధి

## (Developing Creativity In Children)

**నిర్మాణం**


6.0 పరిచయం

6.1 అభ్యసనా లక్ష్యాలు

6.2 సృజనాత్మకత - భావన మరియు స్వభావం

6.3 సృజనాత్మక చింతన - దశలు

6.3.1 సృజనాత్మకత - ప్రభావితం చేసే అంశాలు

6.4 సృజనాత్మకత - అభివృద్ధి చేసే వ్యూహాలు పాఠ్య - అదనపు పాఠ్య కార్యకలాపాల ద్వారా

6.4.1 మేధో మధనం (Brain storming)

6.4.2 లక్షణాల జాబితా - మార్చడం (Attribute listing and changing)

6.4.3 సృజనాత్మకత - పెంపొందించడానికి బోధనాసామగ్రి

6.4.4 మరికొన్ని ఆలోచనలు (Some more ideas)

6.4.5 ప్రశ్నించడం

6.4.6 మరికొన్ని కృత్యాలు

6.5 సృజనాత్మకత - అభివృద్ధిని పెంపొందించే అభ్యసన సామగ్రిని అభివృద్ధి చేయడం

6.6 సృజనాత్మకతను పెంపొందించడంలో సమాచార, ప్రసార సాంకేతికత (ICT) పాత్ర

6.7 సృజనాత్మకత - అంచనా

6.8 సారాంశం

6.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

6.10 సంప్రదింపు గ్రంథాలు

6.11 అభ్యసన కృత్యాలు

## 6.0 పరిచయం

ముందు విభాగంలో మీరు 'స్వీయ' (Self), దాని అర్థం ప్రాముఖ్యత గురించి అధ్యయనం చేశారు. ఈ విభాగంలో 'సృజనాత్మకత' దాని స్వభావం మరియు పిల్లలలో సృజనాత్మకతను ఎలా అభివృద్ధి చేయగలమో తెలుసుకుంటారు. ఇది స్వీయ(Self)లో ఒక భాగమే అనేక సందర్భాలలో మీరు సృజనాత్మకత (Creativity) అనే పదాన్ని విని, ఉపయోగించి ఉండవచ్చు. పిల్లలందరిలోనూ ఈ సృజనాత్మకత ఉంటుంది. కాని వివిధ రూపాల్లో, వివిధ (డిగ్రీ) స్థాయిలో కనిపిస్తుంది. పిల్లలు తమకు తాము వ్యక్తపరచుకునేందుకు అనేక విధాలుగా సృజనాత్మకతను వాడుకుంటారు.

ఏ విషయాన్నైనా క్షుణ్ణంగా పరిశీలించి, పరీక్షించి కొత్త స్వభావ సిద్ధమైన తెలివితో, అందరికి భిన్నంగా, అసామాన్యమైన నిర్ణయాలు కాని, పరిష్కార మార్గాలుకాని, సూచించడాన్ని సృజనాత్మక చింతన అని మరో వైజ్ఞానిక శాస్త్రవేత్త 'స్కిన్నర్' (skinner) తెలిపారు.

విభిన్న ఆలోచనా సరళిలో 'సృజనాత్మకత' అని 'గిల్ ఫర్డ్' తెలిపాడు. సమస్యలకు నూతన పరిష్కారాలు చూపడం, నూతన ఫలితాలను ఉత్పన్నం చేయడానికి గల సామర్థ్యం సృజనాత్మకత. సృజనాత్మకత ఎప్పుడూ నవ్యంగానూ, అన్వేషకంగానూ, సహజంగాను ఉంటుంది.

అందువల్ల అలాంటి పిల్లలను గుర్తించడం, వాటిని అభివృద్ధి చేయడం సమాజ పురోగతికి దోహదం చేయడంలో ఇది సహాయపడుతుంది.

ఏ సమాజం యొక్క అభివృద్ధి అయినా దాని ప్రజల సృజనాత్మతపై ఆధారపడి ఉంటుంది. ఆ ప్రజల సృజనాత్మకత కారణంగానే చాలా ఆవిష్కరణలు, పరిశోధనలు ఉనికిలోనికి వచ్చాయి. పిల్లల సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి, సమాజం ఎలాంటి సదుపాయాలను కల్పిస్తుందో సమాజం యొక్క చరిత్ర (history) మరియు సంస్కృతి (ethos)లపై ఆధారపడి ఉంటుంది. శాస్త్రవేత్తలు, కవులు మరియు ఇతరుల సృజనాత్మకత బాగా తెలిసిందే. మీరు సృజనాత్మకతను గురించి, పిల్లలలో సృజనాత్మకతను ఎలా పెంపొందించగలమో ఈ విభాగంలో క్షుణ్ణంగా నేర్చుకుంటారు.

## 6.1 అభ్యసనా లక్ష్యాలు (Learning objectives)

ఈ యూనిట్ అధ్యయనం అనంతరం మీరు

- సృజనాత్మకత గల్గిన వ్యక్తుల లక్షణాలను గుర్తిస్తారు.
- విద్యార్థులలో వివిధ రకాల సృజనాత్మకతలను గుర్తిస్తారు.
- అధిక సృజనాత్మకత కల్గిన వ్యక్తి మరియు తక్కువ సృజనాత్మకత కలిగిన వ్యక్తి మధ్య తేడాలను తెలుసుకుంటారు.
- ఇవ్వబడిన ఆలోచనల నుండి సృజనాత్మకతను ప్రభావితం చేసే కారకాలను గుర్తించ గలుగుతారు.

- సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి కార్యకలాపాల జాబిత
- విద్యార్థులలో సృజనాత్మకతనుపెంపొందించడానికి, కార్యకలాపాలను నిర్వహించడానికి నైపుణ్యాల అభివృద్ధి
- విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి కార్యకలాపాలను అభివృద్ధి చేయడం.

## 6.2 సృజనాత్మకత - భావన మరియు స్వభావం (Concept and Nature of Creativity)

నవ్వించు / ఎగతాలి చేయు పదాలు, వెర్రి / స్థిర బుద్ధిలేని (funny words, crazy formations) మరియు తెలసిన విషయాలు, పదాలకు అసాధారణ ఆలోచనలను ఉపయోగించే పిల్లలను మీరు చూసే ఉంటారు. బంగాళదుంప మరియు టామాటా పదాల కలయికను ఉపయోగించి ఒక విద్యార్థి పోమాటో (pomato) ఏర్పరిచే ఉదాహరణను గుర్తుకు తెచ్చుకొండి. ఇంకా ఈ క్రింది వానిని కూడా పరిగనించండి. దక్షిణ భారతదేశానికి చెందిన ఒక నాటక రచయిత, ఒక చిన్న పిల్లవాడుగా కుక్కను తలక్రిందులుగా పట్టుకొని, తన తండ్రిని సాష్టాంగ (prostrate) నమస్కారం చేయమని అడిగాడు. తన తండ్రి కోపంతో, బాలుడిని ఇలా ఎందుకు చేస్తున్నావని అడిగాడు. అపుడు బాలుడు, కుక్కని తలక్రిందులుగా చేస్తే దేవుడు అవుతుందని, నిన్న మీరే నేర్పించారుగదా అని అన్నాడు. అపుడు తండ్రి నవ్వుకున్నాడు ఇలాంటి సృజనాత్మకత గల పిల్లలు పరిశీలిస్తూ, వినోదభరితంగా (funny), వెర్రిగా (crazy) మాట్లాడడానికి భయపడరు. చాలా మంది పిల్లలు సృజనాత్మకతతో జన్మిస్తారు కాని పెరుగుతున్న కొలది దానిని కోల్పోతారు. డేవిస్ (Davis) ప్రకారం 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో 90% పిల్లలు అధిక సృజనాత్మకతను కల్గినవారు. అయితే కేవలం 2% మంది 25 సంవత్సరాల వయస్సు దాటిన ప్రజలు అధిక సృజనాత్మకత కల్గిన వారుగా గుర్తించడం జరిగింది. వయస్సు సృజనాత్మకతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

చిన్న పిల్లల అల్లరి (mischief), యువకుల వినోదం (funny)తో ఆనందపడుతున్న వయోజనులు వారి పిల్లలు యవ్వనంలో మంచి ప్రవర్తనను ఆశిస్తారు. కేవలం వారి ఆలోచనలతో ఆనందపడడమే కాకుండా వారిని మదింపు కూడా చేస్తారు.

సృజనాత్మకత అనేది వినూత్నమైన, అసాధారణమైన, ఇతరులకు భిన్నంగా వుండే లేదా (equal) సమానంగా (equal) వుండే సామర్థ్యంగా చెప్పవచ్చు. కొత్తదనంగల (novelty) కొత్త ప్రతిస్పందనలు, కొత్త సమాధానాలు మరియు కొత్త సంబంధాలను ఏర్పరచగల సామర్థ్యమే సృజనాత్మకత. పిల్లవాడు రెండు అంతకంటే ఎక్కువ సంబంధంలేని పదాలు, ఆలోచనలను మిళితం చేసి ఒక నూతన సమాధానాన్ని ఇస్తాడు. పిల్లలు తమకు తాము వ్యక్తపరచుకునే మరొక మార్గం నూతన మార్గాలలో (gadgets)లను వినియోగించడం తరగతిలో మీ విద్యార్థి ఇచ్చిన హాస్యాస్పద సమాధానాన్ని గుర్తుకు తెచ్చుకోవచ్చు. ఉదాహరణకు ఉపాధ్యాయుడు మూడవ కన్ను గుర్తించి ఎక్కడ వుంది అని అడిగినపుడు, విద్యార్థి తన చూపుడువేలు (forefinger) కొనలో (tip of his forefinger) ఉంది అని చెప్పాడు.

నోట్స్

అదే విధంగా ఒక కొత్త యంత్రం గురించి ఆలోచించమని పిల్లలను అడిగినపుడు, ఒక అమ్మాయి మొక్కను తయారుచేయాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఇలాంటి ఎన్నో సందర్భాలను మనం తరగతిలో, మన పరిసరాలలో చూస్తుంటాం. మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు ఈ పిల్లలను అసాధారణమైన వారుగా గుర్తించారు. ఇతరులు బోధించినప్పటికి, నిబంధనలకు, సాంప్రదాయాలకు కట్టుబడి ఉండకుండా, కొన్నిసార్లు భయపడకుండా అసాధారణ ఆలోచనలను వ్యక్త పరచడం చేస్తుంటారు.

సృజనాత్మకత, కొన్నిసార్లు వాస్తవికత ద్వారా సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని భావిస్తారు. సామగ్రితో నిండిన ఒక ట్రక్, ఓవర్ బ్రిడ్జి క్రింద చిక్కుకుంది. ప్రజలు దానిని తీయడానికి, కష్టపడుతున్నప్పుడు, ఒక బాలుడు ట్రక్‌టైర్‌లలోని గాలిని తగ్గించాలని సూచించాడు.

సృజనాత్మకతలో హాస్యం, ఒక ముఖ్యమైన భాగం మొదటిసారిగా మీరు ఒక జోక్ వేసివుంటే లేదా నూతన పరిస్థితులలో మీరు ఒక కొత్త ఆలోచనను ఉపయోగిస్తే, అది మీ సృజనాత్మకతను చూపిస్తుంది. ఒక పత్రిక నుండి లేదా ఇంటర్నెట్ నుండి కాపిచేసి చెపితే, అది మీ సృజనాత్మకతను చూపించదు. ప్రజలు దానికి నవ్వి మీకు ధన్యవాదములు తెలుపవచ్చు HyKu కవితలు లేదా (limericks) ఒక వ్యక్తి యొక్క సృజనాత్మకతకు అద్భుతమైన ఉదాహరణలు. ఒక పుస్తకం నుండి కాపి చేయడం లేదా ఇతరుల ఆలోచనలను కాపి చేయడం సృజనాత్మకతకు వ్యతిరేకం అలాగే అనుకరణ (Imitation) కూడా సృజనాత్మకతకు వ్యకతిరేకమైనదే చాలా మంది ఒక సమస్యనే ఎదుర్కొంటున్నందున, ఒక వర్గం ఎల్లపుడూ సృజనాత్మకంగా వుంటుంది. ఇతరులందరు విధేయతగా వున్నపుడు కొందరు భిన్నంగా వుండడానికి చూస్తారు.

(Types of Creativity) సృజనాత్మకత రకాలు

సృజనాత్మకత సాధారణంగా రెండు రకాలు

1. శాబ్ధిక సృజనాత్మకత (Verbal Creativity)
2. అశాబ్ధిక సృజనాత్మకత (Non- verbal creativity)

కవితలు, కథలు, నవలలు రాయడం మొదలైనవి శాబ్ధిక సృజనాత్మకత క్రిందకు వస్తాయి. జోక్స్ వేయడం, HyKu పద్యాలు రాయడం కూడా ఈ రకమైనవే. పేయింటింగ్, శిల్పాలను చెక్కేపని (sketching sculpture work), కారికేచర్ (caricature)వ్యంగ్యం కాలేజ్, రంగోళి కూడా సృజనాత్మకత వ్యక్తీకరణలు.

కూరగాయల నుండి జంతు రూపాలను సృష్టించడం, పూర్తిగా వేర్వేరు ప్రాంతాలలో ఒక గ్యాడ్‌జెట్ (gadget) నుపయోగించడం, అశాబ్ధిక సృజనాత్మకత క్రిందకు వస్తాయి.

శాబ్ధిక సృజనాత్మకత : ఆలోచనలను వ్యక్తపరచడం, మాతృభాషలోని ఆలోచనలు, వివిధ భాషలలో వివిధ శృతులు, గానం (singing), సంగీతాన్ని (compose) చేయడం (playing in-

struments) వివిధ రూపాలలో కథలను వ్యాఖ్యానించడం, వ్రాతపూర్వకమైనవి, (documentary) మొదలైనవి శాబ్ధిక సృజనాత్మకత వర్గానికి చెందినవి.

ఆలోచనలను వ్యక్తం చేయడం, శిల్పం (painting), తోటపని (gardening, Bonsai, Neck Chand's rock garden) నైరూప శిల్పం (abstract sculpture) విగ్రహం, (drama, dance, monologue) జానపద నృత్యం వంటి 2D లేక 3D రూపంలో ఉండే ఆలోచనలు మరియు జానపదవిద్య, (Lotus Temple) వంటి (architectural activity, Effil Tower, KutubMinar, TajMahal,) వివిధ రకాల రూపకల్పనలైనటువంటి (fashion and furniture, car) మొదలైనవి అశాబ్ధిక సృజనాత్మకత వర్గానికి చెందుతాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

1. వెంకటేశ్వర మరియు లక్ష్మీ పేరుతో వెన్‌లాక్ (Venlak) అనేది ఒక ఉదాహరణ క్రింది వానిలో ఒకటి మాత్రమే

   ఎ) శాబ్ధిక సృజనాత్మకత (Verbal)

   బి) అశాబ్ధిక సృజనాత్మకత (Non- verbal)

   సి) సిద్ధాంత సృజనాత్మకత (Theoretical)

   డి) ఆచరణాత్మక సృజనాత్మకత (Practical)

2. సృజనాత్మకతకు వ్యతిరేకం

   ఎ) గుర్తుచేసుకోవడం (Recalling)　　బి) (Recognising) గుర్తించడం

   సి) పునరావృతం (Repetition)　　డి) అనుకరణ (Imitation)

3. వీటిలో సృజనాత్మకతకు అత్యధికంగా అనుసంధానించబడినది ఏది?

   ఎ) విధేయతగల (Submissiveness)　　బి) మాటకారితనం (Talkativeness)

   సి) అసలైనది/మొదటిది(Originality)　　డి) ప్రచోదకమయినది (Impulsiveness)

## 6.3 సృజనాత్మకత - దశలు (Steps in Creative Thinking)

సృజనాత్మకత పుట్టుకతో వచ్చే సామర్థ్యం కాదు, సృజనాత్మకత కల్గిన వ్యక్తులు సాధారణంగా అసాధారణ రీతిలో ఆలోచిస్తారు. వస్తువులకు గల వివిధ ఉపయోగాలను తెలుపుతారు. తమ పనిని తామే నిర్ధేశించుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. పరిసర పరిజ్ఞానాన్ని, ఇంకా వివరంగా తెలుసుకోవాలనే కుతుహలం కలిగి ఉంటారు. ఆత్మ విశ్వాసంతో ముఖ్య విషయాలలో నిర్ణయాలు చేసుకోగలరు. స్వతంత్రంగా ఆలోచిస్తూ, మంచి జ్ఞాపకశక్తి, విషయ పరిజ్ఞానం కలిగి ఉంటారు.

సృజనాత్మకత చింతనలో 4 ముఖ్యమైన దశలున్నాయి (వల్లాస్)

ఎ) **సంసిద్ధత (Preparation) :** వ్యక్తి అవసరమైన విషయసామగ్రిని సేకరించి, సమైక్యపరచి, అన్ని అంశాలను పరిశీలించి, అవసరమైన సన్నాహక పనిని పూర్తి చేసుకునే దశ. ఈ పనిని చేయడానికి అధిక సమయం తీసుకుంటాడు. అనేక భావాలు మనసులో మొదలుతాయి. కొన్ని భావాలు సరిగా, కొన్ని సరికావన్నట్లుగా కనిపిస్తాయి. సమస్యాపరిష్కారం చేసే ముందు నిరాశకు కూడా గురికావచ్చు. అయినప్పటికి ప్రయత్నం చేసే ముందు నిరాశకు కూడా గురికావచ్చు. అయినప్పటికి ప్రయత్నం కొనసాగించడం జరుగుతుంది.

బి) **ఏకాగ్రత శ్రద్ధ (Concentrated attention) :** ఏకాగ్రత గల మనసు, ఒక ప్రత్యేక పనిలో శక్తిని నిలుపుతుంది. లేదా ముందుగా నిర్ణయించిన లేదా ముందుగా నిర్ధారించని లక్ష్యంను సాధించడం అనగా తెలిసిన జోన్ నుండి తెలియని జోన్‌కు దృష్టిసారించడం.

సి) **సమస్య నుండి విరమించుకోవడం (Withdrawal from the problem) :** విషయాలను, వాస్తవాలను సేకరించిన తర్వాత వ్యక్తి తాత్కాలికంగా, విశ్రాంతి తీసుకుంటాడు. లక్ష్య సాధనకు సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరగదు. తనకు ఇష్టమైన రీతిలో నచ్చిన పనులు చేస్తూ కాలం గడుపుతున్నా, అచేతన ప్రవర్తన సమస్యా పరిష్కారం వైపు పనిచేస్తూ వ్యక్తి స్ఫూర్తికి కారణమవుతుంది. నూతన ఆలోచనలు భావాలు మనసులో ఉత్పన్నమవుతాయి.

డి) **మెరుపు (Flash) :** ఈ దశలో వ్యక్తికి సమస్యాపరిష్కారం వెంటనే మెరుపులా తడుతుంది. విశ్రాంతిగా ఉన్నపుడు సృజనాత్మక భావాలు జనిస్తాయి (Eureka) నేను కనుగొన్నాను, అనే ఉత్సాహంతో ఉద్వేగంతో నూతన పరిష్కార మార్గాన్ని కనుగొంటాడు.

ఇ) **నిరూపణ (Verification) :** లభించిన పరిష్కారం సరిగా ఉందో లేదో నిరూపన చేసుకుని అవసరమైతే నూతన పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం, లభించిన పరిష్కారానికి మార్పులను చేర్చి చివరి రూపం ఇవ్వడం జరుగుతుంది.

గొప్పశాస్త్రవేత్తలు, గణిత వేత్తలు, కవులు అందరికి సహకరించని పరిస్థితులు ఉన్నప్పటికి వారిలో సృజనాత్మకత స్పార్క్‌ను అలాగే నిలుపుకున్నారు. దృఢమైన సామాజిక నియంత్రణ విధానాలతో పోరాడడానికి గల వారి సామర్థ్యాలను అభినందించాలి. వ్యతిరేక, అణచివేత విధానాలు వున్నప్పటికి, వారి సృజనాత్మకతతో విజయవంతమైన వారిని చూద్దాం.

ఎడిసన్ పాఠశాల నుండి డిస్మిస్ చేయబడ్డాడు.

ఐనిస్టయిన్, సైన్స్, గణితంలో వెనకబడి ఉండే వాడు

జాన్ కీట్స్, ఎడ్లర్ రి బర్రోస్ స్పెల్లింగ్ తప్పులు చేసేవారు. జేమ్స్‌వాట్‌ను లేజి బగ్గర్ అని పిలిచేవారు, కాని ఆ ప్రజల జీవితాన్ని నివాస యోగ్యంగా మార్చారు. మేరిక్యూరి, హెన్రికావెడిష్, రవింద్రనాథ్ ఠాగూర్, ఇంకా అనేక మంది సమాజానికి లేదా వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడినారు. వారికి మనం వారికి హృదయపూర్వక ధన్యావాదాలు తెలిపాలి.

## 6.3.1 సృజనాత్మకతను ప్రభావితం చేసే కారకాలు (Factors Affecting Creativity)

సాధారణంగా విద్యార్థులందరు సృజనాత్మకత యొక్క ప్రభావాన్ని అవగాహన చేసుకోవడానికి అనువంశికత మరియు పరిసరాలను గూర్చి ఆలోచిస్తారు. అనువంశికతతో పోలిస్తే, పరిసరాలు ఒక ప్రధాన పాత్రను పోషిస్తాయి. చాలా మంది పిల్లలు సృజనాత్మకతతోనే జన్మిస్తారు. కాని వారు పెరుగుతున్న కొలది క్రమంగా సృజనాత్మక సామర్థ్యాన్ని కోల్పోతారు. ఈ పరిసరాలలో, తల్లిదండ్రులు, పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, పాఠశాల వాతావరణం మొదలగునవి సృజనాత్మకతను సానుకూలంగా కాకుండా, ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

మానసిక నిపుణులు సృజనాత్మకతపై ప్రభావం చేసే 4 ముఖ్యమైన అంశాలను గుర్తించారు. వాటిని 4 P అని పిలుస్తారు.

ఎ) సృజనాత్మక ఉత్పత్తి విధానం (Creative product approach)

బి) సృజనాత్మక ప్రక్రియ విధానం (Creative process approach)

సి) సృజనాత్మక వ్యక్తి విధానం (Creative person approach)

డి) సృజనాత్మక పరిస్థితుల విధానం లేదా ప్రెస్ (Creative situational approach or press)

ఈ 4 కారకాలను మనం పరిశీలిద్దాం

ఎ) సృజనాత్మక ఉత్పత్తులు మూల్యాంకనం కొరకు సులభంగా అందుబాటులో ఉంటాయి. ఇవి భౌతికంగా కన్పిస్తాయి, వినిపిస్తాయి. ఇది కనుగొనేందుకు మరింత సృజనాత్మకమైన అంచనా ప్రమాణాలు అవసరం, సృజనాత్మకత ఉత్పత్తి యొక్క వాస్తవికత రెండు దృష్టికోణాల నుండి అంచనా వేయబడుతుంది. వ్యక్తి దృక్కోణం నుండి ఒకటి, మరొకటి సమాజ దృక్కోణం లేదా రెండింటి నుండి వీటిని నిర్ధిష్ట సమయంలో విశ్లేషించాలి. ఆ రోజుల్లో రేడియోకు అధిక ప్రాధాన్యత ఉండేది, అది ప్రస్తుతం లేదు. టేప్‌రికార్డర్ (Tape recorder) కనుగొన్నపుడు అది ఒక అసలైన ఆలోచన కాని అది నేడు లేదు. వాస్తవికత కూడ ఒక నిర్ధిష్ట సమయానికి సంబంధించినది. ఈ రోజు అసలైన వాస్తవికత, రేపటికి కాకపోవచ్చు లేదా ఒక సంవత్సరం తర్వాత, ఒక దశాబ్దం తర్వాత కాకపోవచ్చు. ఎందుకనగా ప్రతి ఆలోచనకు కొంత జీవిత కాలం ఉంటుంది.

బి. ప్రజలు ఎలా భావిస్తున్నారో తెలిపేదే సృజనాత్మక ప్రక్రియ సృజనాత్మక ఆలోచన దశలను ముందుగానే ప్రస్తావించాం. కాని విద్యార్థికి ఒక నిర్ధిష్ట సమయం కేటాయించబడదు. 'A' కు మెరుపు (flash) ఇపుడు ఉంటుంది. 'B' కి రేపు ఉండవచ్చు. ప్రతివిద్యార్థి సంసిద్ధత ఇతరులకు భిన్నంగా ఉంటుంది. ఎందుకనగా, అతను పురాణాలు, నవలలు, చిన్న కథలు చదివి ఉండవచ్చు. ఒక విద్యార్థి నుండి మరొక విద్యార్థికి సరళంగా (Flexibile), ధారాళంగా

(fluency) వాస్తవంగా ఆలోచించే సామర్థ్యం భిన్నంగా వుంటుంది. పటిమ (fluency)ని కూడా, శాబ్దిక పటిమ, అనుభంధ పటిమగా విభజించవచ్చు. వశ్యత (Flexibility) : విద్యార్థులు చాలా విభిన్నమైన తేడాలను కల్గివుంటారు. సృజనాత్మకత రంగంలో పరిశోధన అధ్యయనాలు, సంవేదన చింతన మరియు విలక్షణ చింతన (convergent thinking and divergent thinking) మధ్య విభేదానికి దారితీస్తున్నాయి, ప్రజలు సృజనాత్మకంగా ఆలోచించే విధంగా, అంతరదృష్టిని కోరుటకు అనుకరణ ఉపయోగించబడుతుంది.

సి) సృజనాత్మక వ్యక్తి విధానం : వ్యక్తి ఎలా ఉన్నాడు? ఎవరు సృజనాత్మకమైన వారు? మూర్తిమత్వ లక్షణాలు ఏమిటి? అవి సృజనాత్మకతతో ఎలా దోహదపడతాయి? సృజనాత్మక ఆలోచనా వ్యత్యాసం పని చేసిన అంశాలలో ఒకటిగా ఉంది. కాబట్టి సాధారణ వ్యక్తుల విషయంలో రెండింటిమధ్య సహసంబంధం తక్కువగా ఉంటుంది.

సృజనాత్మకంగా ఉండాలంటే మనకు ప్రజ్ఞ అవసరమవుతుంది కాని ఎక్కువ ప్రజ్ఞ ఎక్కువ సృజనాత్మకతను ఇవ్వదు.

**సృజనాత్మకతకు చెందిన వ్యక్తుల లక్షణాలు**

వారు అధిపత్యం కలవారు - ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారు.

బయటికి (out spoken) మాట్లాడతారు - పదునైన బుద్ధిగలవారు (sharp witted)

హక్కుగా భావించి అడిగేవారు (demand) - దూకుడు (aggressive) స్వభావం గల వారు

స్వీయ కేంద్రీకృతకమైన - ఒప్పించే (persuasive) వారు

మాటలతో నిష్ణాతులు (verbally fluent) - ఆంధోళన వ్యక్తం చేస్తు ఉంటారు.

ఇంకా వారు స్వతంత్రులు మరియు సంప్రదాయ పరిమితులు, నిరోధకాల నుండి స్వేచ్ఛగా ఉంటారు. వారి మేథో ప్రక్రియలో స్థిరంగా ఉంటారు. ఈ వ్యక్తిత్వ లక్షణాలు ఉన్న అందరు వ్యక్తులు సృజనాత్మకమైన వారు కాకపోవచ్చు. కాని ఇతరులతో పోలిస్తే కొందరు మంచి ఆలోచనలను కలిగి ఉంటారు.

డి) సృజనాత్మక పరిస్థితి విధానం సృజనాత్మకతను ప్రభావితం చేసే మరొక మార్గం గుర్తుంచుకోవలసిన, ఉద్భవించిన కొన్ని సాధారణ అంశాలు బాల్యంలో అసంతృప్తి, పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే అదనపు సాధారణ గౌరవం, ఆలోచనలను అన్వేషించడం, ప్రారంభించడం, నిర్ణయాలు తీసుకోవడం, తల్లిదండ్రుల మధ్య సన్నిహితత్వం, వ్యక్తిగత ప్రవర్తనా నియమావళిని అభివృద్ధి చేయడంపై దృష్టి సారించడం, తరచుగా ఒకచోటు నుండి మరొక చోటికి వెళ్ళే అనుభవం లేదా ఒక సంస్కృతి నుండి మరొక సంస్కృతికి, ఒక దేశం నుండి మరో దేశానికి వెళ్ళే అనుభవం మరింత స్వాతంత్ర్యాన్ని అభివృద్ధి చేస్తుంది.

చిన్నతనంలో సిగ్గుపడడం (ఒక విధమైన సిగ్గు), ఒంటరిగా ఉండడం, అనుమాన పడడం మరియు కౌమార దశ, వృత్తిపర గుర్తింపును ముందుగానే ఏర్పాటు చేయడానికి ఒత్తిడి లేకపోవడం, వ్యక్తుల వ్యక్తీకరణాలు సృజనాత్మకమైనవి. ఇవి వ్యక్తికి వ్యక్తికి భిన్నంగా ఉంటాయి. అనగా ఇది చాలా వ్యక్తిగతమైనది. సృజనాత్మక వ్యక్తి, వ్యక్తీకరించే మార్గాన్ని ఊహించడం కష్టం ఎందుకంటే వారి సృజనాత్మక సామర్థ్యం, మనోభావాలు, విలువలు, అంతకంటే ఎక్కువ స్ఫూర్తి విభిన్నరూపాన్ని కలిగి ఉంటాయి. ఒక సృజనాత్మక వ్యక్తి బాల్యంలో అసంతోషంగా ఉండడాన్ని ఊహించలేదు మంచి వ్యక్తిత్వ లక్షణాల అభివృద్ధి సృజనాత్మకతను ఉత్పత్తి చేయడం ఒక ఊహించలేని అద్భుతమైన పరిస్థితి సంఘటన

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2**

1. సృజనాత్మకత అధ్యయన విధానాలను ఈ విధంగా పిలుస్తారు.

ఎ) 4P విధానం  బి) 4B విధానం

సి) 4A విధానం  డి) 4C విధానం

2. సృజనాత్మక ఆలోచన దశలు

ఎ) 4  బి) 5  సి) 3  డి) 2

3. ఈ ఉదాహరణలో సంవేదన – (Convergent) ను చాలా మంచిగా వివరించనైనది.

ఎ) పాఠశాల  బి) వ్యాసం  సి) ఇంటిపని  డి) ధీరకు

4. ప్రతి 3 సంవత్సరాలకు తల్లిదండ్రులు బదలీ చేయబడితే, విద్యార్థి కూడా తల్లిదండ్రులతో పాటే వెళితే అది ఏ కోణం నుండి విద్యార్థికి ఉపయోగకరంగా ఉంటుంది.

ఎ) ప్రజ్ఞ  బి) ప్రతిస్పందన చింతన

సి) సృజనాత్మక  డి) తార్కిక చింతన

## 6.4 పాఠ్యప్రణాళిక, అదనపు పాఠ్యప్రణాలిక కృత్యాల ద్వారా సృజనాత్మకతను పెంపొందించే వ్యూహాలు

తరగతిలో ప్రయత్నించే విద్యాపరమైన కృత్యాలను, విద్యావిషయక కృత్యాలు (scholastic activities) అని అంటారు. సాధారణంగా, ఇవి సైన్స్, గణితం మరియు సాంఘీక శాస్త్రం వంటి పాఠ్యప్రణాలికలో భాగంగా ఉంటాయి. సహ–విద్యావిషయక (Co-scholastic) అనేవి ఆటలు, క్రీడలు, చర్చలు సంగీతం, పాటలు (music) వంటి క్లబ్ కృత్యాలు మొదలగున్నవి ఉపాధ్యాయుడు నిర్ణయించేవి (teacher posed) కాని బోధనా కార్యక్రమాల అనంతరం నిర్వహించబడతాయి. అనేక కార్యకలాపాలను విద్యాప్రణాళిక, సహ పాఠ్యప్రణాళిక కృత్యాలలో భాగంగా చేయవచ్చు. ఒక ప్రత్యేక

విషయంను బోధనలో భాగంగా చేయాలంటే, మేథోమధనం (brain storming) అనేది ఒక విద్యావిషయక అంశం. ఉపాధ్యాయుడు కృత్యాన్ని ఎక్కడ, ఎలా చేస్తాడో అనే దానిపై ఆధారపడి, ఆకృత్యం విద్యావిషయానికి సంబంధించినదా లేదా సహ విద్యావిద్యా విషయానికి సంబంధించినదా నిర్ణయించబడుతుంది.

సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి అనేక కృత్యాలు ఉన్నాయి. 1980లో ఒక అంచనా ప్రకారం, సృజనాత్మకత అభివృద్ధికి 700పైగా మెళకువలు (Techniques) ఉన్నాయి. వీటిని రెండు రకాలుగా విభజించవచ్చు.

(i) మెళకువలు (Techniques,) (ii) బోధన సామగ్రి (Instructional materials) 'మెళకువలు' అనేవి ప్రత్యేకమైనవిగా ఉండి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయి. (మారుతూ ఉంటాయి). బోధనా సామగ్రిని కాపి (Xerox) చేయవచ్చు, పరిశోధనల మాన్యువల్ (manual) ను చదవవచ్చు వాటిని విద్యార్థులపై వినియోగించవచ్చు. పై రెండింటికి ఉదాహరణలను చూద్దాం.

## 6.4.1 మేథోమధనం (Brain Storming)

Alex Osborn ఈ విధానాన్ని అభివృద్ధి పరచాడు. ఒక మానసిక శాస్త్రవేత్తగా, అతను ప్రజలు ఆలోచించే విధానాలను అధ్యయనం చేశాడు. ఆలోచన పుట్టక ముందే, మనలో చాలా మంది, ఆలోచనా విధానాన్ని విశ్లేషణ చేస్తారు. ఈ విషయంలో తల్లి, దండ్రిసోదరులు, సోదరీమనులు, సహోద్యోగులు, యజమాని లేదా ఇతరులు ఏమి చెబుతారో ఆలోచిస్తూ, వాటిని రద్దు చేస్తుంటాం. అందువల్ల Osborn ఆలోచనలను రెండు దశలుగా విభజించాడు.

(ఎ) ఆలోచనా దశ (Ideation stage) (బి)మూల్యాంకన దశ (Evaluation stage) ఆలోచన దశలో అతను 4 సూత్రాలను ఇచ్చాడు

1. స్వేచ్ఛాయుత స్పందన (Free whelming is emphasized)

   ఆలోచన వెర్రిదైన, ఫన్ని అయినా, ఖరీదైన దైనా (crazy, funny or costly) వ్యక్తపరచండి.

2. విమర్శలు నివారించడం (Criticism is avoided)

   స్వీయ విమర్శ లేదా ఇతరులను విమర్శించుటకు అనుమతించరాదు.

3. మరిన్ని ఆలోచనల నుండి మంచి ఆలోచనలు వస్తాయి. (Quality breeds quality) అందువల్ల అధిక సంఖ్యలో ఆలోచనలను స్వాగతించాలి.

4. Hitch hiking is allowed Hitch hiking అనుమతించబడుతుంది అంటే మీ ఆలోచనలను ఇతరులతో కలపవచ్చు.

అమెరికన్ మానసిక శాస్త్రవేత్తలు ఆదర్శభావన (ideation) కోసం Green light stage మూల్యాంకనం కోసం Red light stage ని ఉపయోగించారు.

విద్యార్థులు లేదా విభిన్న నేపథ్యం గల ప్రజలలో 6 నుండి 8 మందిని గుండ్రంగా (circle) కూర్చోబెట్టి, ఎవరికి, ఏ అధికారికి కూడా భయపడకుండా స్వేచ్ఛగా మరియు బహిరంగంగా వారి ఆలోచనలను వ్యక్తీకరించడానికి ప్రోత్సహిస్తారు. ఈ ఆలోచనలు వెంటనే, పాల్గొనే వారికి తెలియకుండానే ఒక స్టెనోగ్రాఫర్ (stenographer) చే లేదా టేప్ రికార్డర్‌చే రికార్డు చేయబడతాయి.

మూల్యాంకన దశలో, పలువురు అధికారులు, కొంత మంది పాల్గొనే వారు కూర్చొని, రికార్డు చేసిన ఆలోచనలను పరిగణలోనికి తీసుకొని అమలుచేసే కోణంపై దృష్టిసారిస్తారు. ఆ శాఖా అధికారులు ఎన్నడూ అనుకోని విధంగా, చాలా ఆలోచనలు నూతనంగా, కొత్తగా ఉంటాయి.

## 6.4.2 లక్షణాల జాబితా – మార్చడం

సృజనాత్మక ఆలోచన, ఒక క్రమబద్ధమైన ఆలోచన ఆ ఆలోచనలు స్వర్గం నుండి ఊడిపడినవికావు. అందువల్ల లక్షణాల జాబితాను మార్చడం ఒక క్రమపద్ధతిలో జరుగుతుంది. ప్రతి వస్తువు దాని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటుంది మరియు లక్షణం అంటే నాణ్యత లేదా లక్షణం లేదా లక్షణాల నాణ్యత ఒక క్యాలెండర్‌ను తీసుకుని, దాని లక్షణాల జాబితాను విద్యార్థులచే తయారుచేయించాలి. క్యాలెండర్ యొక్క లక్షణాలు, దాని రూపకల్పన, వివిధ ఆకృతులలో దాని రంగు కలయిక, సంఖ్యను సూచించడానికి, కళాత్మక మరియు సౌందర్యాత్మక పద్ధతిలో ఉపయోగించే నిజాలు, నెలల పేర్లు, ప్రతి పేజిలో ఆధారిత చిత్రాలు వన్య ప్రాణులు, ప్రకృతి పండుగలు, పిల్లలు మొదలైనవి. క్యాలెండర్ దీర్ఘ చతురాస్రాకారంలో, వృత్తాకారంలో వినూత్న పద్ధతులలో, ఆకారాలలో రూపొందించబడుతుంది. వినూత్నతను, సృజనాత్మకతను మనసులో ఉంచుకొని క్యాలెండర్‌ను రూపకల్పన చేసినట్లైతే, క్యాలెండర్ పేజిలతో అందమైన, ఆకర్షనీయమైన, ఆసక్తికరమైన ప్రత్యామ్నాయాలతో అభివృద్ధి చేయబడుతుంది. మీ కోసం, స్వయంగా, ఒక క్యాలెండర్‌ను రూపొందించుకోవడానికి ప్రయత్నించండి. మీ సొంత మార్గంలో క్యాలెండర్‌ను రూపొందించడానికి, మీ సృజనాత్మక సామర్థ్యాన్ని మరియు ఊహను ఉపయోగించండి.

## 6.4.3 సృజనాత్మకతను పెంపొందించడానికి – బోధనా సామగ్రి

అనేక మంది పరిశోధకులు, సృజనాత్మకతగల మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు అనేక రకాలైన బోధనా సామగ్రిని అభివృద్ధి చేశారు. (కోవింగ్టన్ (Covington), క్రచ్ ఫీల్డ్ (Crutch field), టోరెన్స్ (Torrance), క్రోప్లె (Cropley)) మరియు అనేక మంది శాస్త్రవేత్తలు ఈ రంగంలో పని చేశారు. వాటినన్నింటిని మనం కలిపి ఉపయోగించు కోగలుగుతాం.

భారతదేశంలో Nirpharake, Deshmukh, SubramaniaPillai, Bhaskara, Jerial మరియు ఇతరులు, సృజనాత్మకతను విద్యార్థులలో పెంపొందించడానికి కృషిచేస్తారు.

a) పజిల్స్ పరిష్కారం Puzzle solving : తన కుమారుడు ఎడిసన్ (Edison) ప్రకారం, ఎడిసన్‌కు పజిల్స్‌ను (Puzzle) పరిష్కరించడం అంటే చాలా ఇష్టం అతను చాలా సమస్యలను, ఆలోచనలతో, సృజనాత్మకంగా పరిష్కరించారు. చాలా ఏజిల్స్ (క్లూ) ఆధారాలను కలిగి ఉంటాయి.

క్లూస్‌ను గుర్తించడం, అనేది ఏజిల్స్‌ను పరిష్కరించడంలో సహాయపడుతుంది. లేకపోతే, మీరుపాత మార్గాలలో ఆలోచిస్తూ వుంటారు. మరియు దానిని పరిష్కరించలేరు. పీటర్, పాపర్ (Peter Pauper) మరియు ఇతరులు పజిల్స్ (Puzzle) పై పుస్తకాలు రాసారు. భాస్కరాచార్యుడి అమర్ లీలావతి (Amar Leelavathi) అనే పుస్తకం భారతీయ పరిస్థితులకు చెందిన అనేక పజిల్స్ సేకరించబడ్డాయి. ఐజాక్ ఎసిమోర్ (Isac Asimor) యొక్క పేజిని (Illustrated weekly of India) లో చూడవచ్చు.

b) పొడుపు కథను – పరిష్కరించడం (Riddle solving):

అలెగ్జాండర్, రిడిల్స్ నిర్మాణ పోటికి, రిడిల్స్ పరిష్కార పోటికి భారతీయ రిషిని ఆహ్వానించాడు. భారతీయ సంస్కృతి కాలానుగునంగా వారి సాహిత్యంలో చిక్కులను కలిగి ఉంది. 'గ్రానీస్' వారి పూర్వ విద్యార్థులను చిక్కులు పరిష్కరించమని అడిగేవాడు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో వారి భాషల్లోనే అనేక రిడిల్స్ ఉన్నాయి. విదేశాలలో సృజనాత్మకతను పెంపొందించే విధానాలు రిడిల్ పరిష్కారం, రిడిల్ నిర్మాణాలు (Synectic) యొక్క రెండు సూత్రాలను పోలి ఉంటాయి. సారూప్యాల (analogies) నుపయోగించి అనేక రిడిల్స్ అభివృద్ధి చేయబడ్డాయి.

c) విలక్షణ చింతన/ఆలోచనా ప్రశ్నలు (Divergent thinking questions) : ఇది ఒకటి కన్నా ఎక్కువ ప్రతిస్పందనలను కల్గిఉంటాయి. పిల్లలు వివిధ రకాలుగా ప్రతిస్పందిస్తారు. నేటి పరీక్షా విధానంలో, మనకు ఒకే సమాధానాన్ని ఇవ్వవలసిన అవసరం ఉంటుంది.

d) Mystery plots : పిల్లలు దొంగతనంలో చోటుచేసుకోవడం, ఒక హత్య, ఒక (detective)గా అనుకునే పరిస్థితులను ఊహించుకొని, అలాంటి mystery plots పరిష్కరిస్తారు.

e) పరిణామాలు – పరిస్థితులు (Consequences situations) : పిల్లలకు అసాధ్యమైన పరిస్థితులను ఇచ్చినపుడు, ఆ విషయం ఎలాంటి పరిణామాలను తీసుకువస్తుందో.

విద్యార్థులు వివిధ రకాల పరిణామాలను అనుభవిస్తారు వీటి కోసం కొన్ని సందర్భాలలో ఎక్కువకాలం పనిచేయాలి మరియు అసాధ్యపరిణామాలకు పెద్దలు కూడా ఆశ్చర్యపడతారు.

f) కథలు రాయడం (Story writing) : ఇది సృజనాత్మక వ్యక్తీకరణ రకానికి చెందినది ఇవ్వబడిన కథలకు కొత్త దనంగల శీర్షికలను పిల్లలు రాస్తారు. కథను పూర్తి చేయడం, సగం పూర్తి అయిన కథను పూర్తిచేయడం, పూర్తిగా రాయబడిన కథకు శీర్షిక రాయడంకు నాయకత్వం వహించాలి.

g) పద్య రచన (Poem writing) : ఇది కూడా సృజనాత్మక వ్యక్తీకరణ రకమే ఇవ్వబడిన పద్యానికి పిల్లలు అసాధారణ శీర్షికలు రాయడం, సగం పూర్తిగావించబడిన పద్యాన్ని పూర్తి చేయడం మరియు ఇవ్వబడిన శీర్షికకు పూర్తిపద్యం రాయడం.

h) పొడుపు కథల నిర్మాణం (Riddle construction) : ఇది సృజనాత్మక వ్యక్తీకరణ రకమైన, పిల్లలు ఆనందించే కృత్యం వారు సగం పూర్తిగావించబడిన రిడిల్స్‌ను పూర్తిచేయడం, ఇవ్వబడిన శీర్షికకు/వస్తువుకు/పేరుకు పూర్తి రిడిల్‌ను రాయడం జరుగుతుంది.

## 6.4.5 మరికొన్ని ఆలోచనలు (Some More Ideas)

సృజనాత్మక చింతనను అభివృద్ధి చేయడానికి మరికొన్ని ఆలోచనలు క్రింద ఇవ్వబడినాయి.

ఎ) కొన్నిసార్లు 3 లేదా 4 అక్షరాలను ఇచ్చి ప్రతి అక్షరానికి పదాలను రాయమనడం, తద్వారా అర్థవంతమైన వాఖ్యానాన్ని నిర్మించడం జరుగుతుంది.

బి) విద్యార్థులకు, సమానత్వం, ప్రజాస్వామ్యం, అహింస వంటి శీర్షికలు ఇవ్వబడతాయి మరియు వాటిపై చిత్రాలను, పేయింటిగ్స్‌ను అభివృద్ధి చేయమని కోరుతారు.

సి) ప్రతి సంస్కృతి కూడా అద్భుతమైన కథలను కలిగి ఉంటుంది. ఇవి ఊహలను అభివృద్ధి చేస్తాయి సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర భాషలు చాలా అద్భుత కథలను కలిగిఉన్నాయి. ఇక్కడ science fictions కూడా చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. Jules verne, Aldoes Huxley మొదలైన వారు science fictions అభివృద్ధి చేసిన వ్యక్తులు

డి) Idea Trap Mechanism : మనందరికి waking stage and sleeping stage ఉందని ఈ రెండింటి మధ్య సృజనాత్మక చింతన ఉంటుందని తెలుసు. విద్యార్థులను వారు నిద్రించే ముందే ప్రక్కన ఒక నోట్‌బుక్ మరియు పెన్నును ఉంచుకోమని, వారు నిద్రకుపక్రమించునపుడు వారికి వచ్చిన అద్భుత ఆలోచనలను వెంటనే ఆ పుస్తకంలో రాయమని ప్రోత్సహించాలి, తర్వాత ఆ పుస్తకంలో రాసిన ఆలోచనలను అభివృద్ధి చేయవచ్చు.

## 6.4.5 ప్రశ్నించడం (Questioning)

ఉపాధ్యాయులు మరియు పరిశోధకులు సృజనాత్మకతను అభివృద్ధి చేసే అనేక రకాలయిన ప్రశ్నలను అభివృద్ధి చేశారు.

1. Redefining Questions : ఈ రకమైన ప్రశ్నలలో పిల్లలను, ఒక వస్తువు, జంతువు, వ్యక్తి లేదా సంఘటనను పునఃనిర్వచించమని కోరుతారు. ఇలాంటి ప్రశ్నలు పిల్లలలో నూతన/కొత్త దృక్కోణాన్ని అభివృద్ధి చేస్తాయి.

   - ఎందుకు ఒక fountain pen, tap. వంటిది.
   - ఒక గడియారం ఎలా క్యాలెండర్ నుండి భిన్నంగా ఉంటుంది.
   - ముఖం మరియు టివి ఎలా పోలికలను కలిగి ఉంటాయి.

2. పర్యవసాన ప్రశ్నలు (Consequences questions) : ఈ ప్రశ్నలు సంభవించనటువంటి పరిస్థితులును, సంఘటనలను సంభవింపజేస్తాయి. అలాంటి సంఘటనలు జరిగితే, ఇటువంటి ప్రశ్నలు పిల్లలను ఊహించి, పరిణామాలను వ్రాయమనాలి.

- ఒక వేళ పెట్రోలు సరఫరా అకస్మాత్తుగా అగిపోయిందని అనుకుందాం
- ఇది చట్టానికి విరుద్ధం
- ఒక వేళ ప్రపంచంలోని ప్రజలందరు పిచ్చివాళ్ళైనారని అనుకుందాం

3. ఊహాత్మక ప్రశ్నలు (Hypothetical questions) : ఈ రకమైన ప్రశ్నలలో విద్యార్థులు అందుబాటులో ఉన్న దత్తాంశం (డేటా)ను మించి వెళ్ళాలి మరియు వ్యక్తిత్వ లక్షణాలతో వాటిని సంయోజనం (synthesise) చేయాలి.

- మీరు ఒక బ్యాంక్ మేనేజర్ అయితే
- హఠాత్తుగా మీరు ఒక చీమగా మారిపోతే?

4. రెచ్చగొట్టే/పురిగొల్పే ప్రశ్నలు Provocative questions: ఈ రకమైన ప్రశ్నలలో విద్యార్థులను ఒక (Passage)ని చదవమని, తర్వాత వారిని (Pro-active) ప్రశ్నలను అడగవచ్చు. పిల్లలు ఆ (Passage)లోని సమాచారం ఆధారంగా ఊహించి సమాధానాలు రాయగలుగుతారు.

ఈ రోజు గాంధీజీ జీవించి ఉంటే ఏమి చేసేవాడు?

ఈ రోజు కృష్ణ భగవానుడు ఉంటే ఒక సరియైన నాయకుడుగా ఉండే వాడా?

5. నూతన సంబంధాలను కోరే ప్రశ్నలు (Questions seeking new relationships) : కొన్ని సార్లు ఈ ప్రశ్నలు ఫన్నీగా, క్రేజిగా కన్పిస్తాయి అవి విద్యార్థులకు నిరాశను కల్గించినప్పటికి తర్వాత అభినందిస్తారు.

- ఒక నెల మైలు అవుతుందా?
- ఒక రోజు వారం అవుతుందా

6. విలక్షణ ప్రశ్నలు (Divergent questions) : ఈ ప్రశ్నలు విద్యార్థులను ఒక స్థిర నమూనా ప్రశ్న – సమాదానంను విడగొట్టి, అనేక సంబంధిత ప్రశ్నలను అభివృద్ధి చేస్తాయి. ఇటువంటి ప్రతి స్పందనలలో విలువ మరియు సమయం ఒక నిరోధక కారకం కాకూడదు.

- మట్టిలో కూరుకుపోయిన పట్టణం కనుగొనబడింది. ఈ పట్టణం భూగర్భంలో ఎలా కూరుకుపోయిందో కారణాలు ఏమీ తెలుసుకోవాలి.
- ఒక టాంక్ చాలా మెసళ్ళతో నిండి ఉంది. టాంక్ మధ్యలో గల పోల్‌కు ఒక దారాన్ని ముడివేయడం ఎలా

7. సవాలైన అంచనా ప్రశ్నలు (Challenging assumptions questions) : ఈ ప్రశ్నలు, ప్రపంచంలోని ఒక క్రియాత్మక అవగాహనను పిల్లలో అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి సుదీర్ఘకాలం నుండి ఆమోదించబడిన అంచనాలు ప్రశ్నించబడతాయి. ఇవి పిల్లల మానసిక స్థాయిని పెపొందించుటలో సహాయపడతాయి.

- 'Why' ప్రశ్నలు - తల్లిదండ్రులను ఎందుకు గౌరవించాలి.
- Challenging నినాదాలు, బ్రాండ్ పేర్లు, labels మొదలైనవి

8. భవిష్యత్తు సమస్యలను పరిష్కరించే ప్రశ్నలు (Future problem solving questions) : ఈ ప్రశ్నలు విద్యార్థులలో మంచి ఆవిష్కరణలతో కూడిన రూపకల్పనలు (design) పునఃరూపకల్పనలు (redesign) లలో అవసరమవుతాయి. అవి విద్యార్థులను విభిన్న మార్గాలలో ఆలోచింపజేస్తాయి.

- రోడ్డుపై నున్న ట్రాఫిక్‌కు భంగం కలగకుండా ఒక సొరంగం త్రవ్వే ప్రయత్నం
- ఒక ఆపిల్‌ను తెలిపే యంత్రం
- మంచి గొడుగు
- కొత్తపాల డబ్బా

మనం అలాంటి ప్రశ్నలను వేసినపుడు అక్కడ రుగ్మతలుంటాయి (disorder). దానిని ఉపాధ్యాయుడు తట్టుకోగలగాలి ఒకే విద్యార్థిని దాన్ని రాయమని అంటే, ఇతర విద్యార్థులు దానిపై ఆలోచించడం మానివేస్తారు. ఈ ప్రక్రియ ఈ క్రింది విధంగా ఉంటుంది.

- రాసేదశ (Writing stage)
- సన్నిహితమైన గుంపు దశ (Clustering stage)
- పునఃసంయోగదశ (Recombination stage)

### 6.4.6 మరికొన్ని కృత్యాలు (Some More Activities)

ఈ క్రింది ఇవ్వబడిన కృత్యాలు వివిధ వనరుల నుండి తీసుకోవడ్డాయి ఇవి పిల్లలలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి దోహదపడతాయి.

1. మృధువైన శిక్షణ (Sensitivity Training)

ఎ) మేఘాలలో మీరు ఏ ఏ రూపాలను చూస్తారు?

బి) ఈ భవనంలో మీరు ఏ శబ్దాలను వింటారు.

సి) పప్పులను తాకి వాటి పేర్లను చెప్పమనడం

నోట్స్

డి) మీరు క్షేత్ర పర్యటనకు వెళ్ళినపుడు, మీకు అక్కడ వచ్చిన వాసనల (smells) జాబితా తయారుచేయండి.

2. పరిశీలన (Observation) : పిల్లలను పెన్ను, చేతి రూమాలును పరిశీలింపజేసి జాబితా రాయమనాలి. డా॥ సీబెర్గ్ (Dr. Seeberg) తన జాబితాలో 52 మందుతున్న కొవ్వత్తి పరిశీలనలను రాశాడు.

3. వర్గీకరణ (Classification) : పిల్లలను 1 – 100 సంఖ్యలను వర్గీకరించమనాలి

4. నామకరణం (Alliteration) పిల్లలను అక్షరాలను రాయమని, ఆ అక్షరాలతో పద, వాక్యనిర్మాణం చేయమనాలి.

   ఉదా : సెంట్రల్, కాలేజ్, కాఫీ, క్లబ్

5. బహుళ ఉపయోగాలు (Multiple uses) : వార్తాపత్రిక యొక్క సాధారణ, అసాధారణ ఉపయోగాల జాబితాను పిల్లలచే తయారుచేయించాలి.

6. ఊహాజనిత కథ చెప్పించడం (Imaginary story telling) : (Ganesha, sphinx, etc.) పిల్లలను జంతువులు, పక్షుల కలయికతో చిత్రాన్ని ఊహించి, చిత్రాన్ని గీసి, దాని ఆధారంగా కథ రాయమనడం

7. ఆవిష్కరణ (Invention) : పిల్లలు తయారీ విధానం, రుచి చెప్పడంతో పాటు ఒక కొత్త పేరుపెట్టడం

8. ఇటుక వంటి ఒక తెలిసిన వస్తువుకు వీలైనన్ని వాటి ఉపయోగాల జాబిత, ఒక (tin screw driver, cluster,) సూది మొదలగునవి.

9. ప్రతి అంశానికి సంబంధించి పరిమాణం, రంగం, భావన తదితర అంశాలతో అవసరమైన పదాల జాబిత, తయారు చేయమని పిల్లలను కోరడం.

10. ప్రకృతిలోని రంగులు మరియు ఆహారంతో అనుబంధంగా అనేక సారుప్యాలుగా (analogies)

    ఉదా : గడ్డి పాలకూరవలె, మంచు పాలవలె ఉంటాయి.

11. ఇచ్చిన పదానికి పర్యాయపదాలను తర్వాత వ్యకతిరేక పదాలను రాయమనడం

12. స్కూలు, కర్రముక్కలతో వివిధ రూపాలను అభివృద్ధి చేయమనడం

13. చెక్క ముక్కల నుండి cubes and half తయారుచేయమనడం

14. Tangram or seven పై పని చేయమనడం

15. ఇవ్వబడిన నిర్మాణాత్మక ఉద్దీపనలకు కొత్త పటాలను వృద్ధి చేయడానికి పలు మార్గాలలో గీతలు గీయమనాలి.

16. మ్యాగజీన్‌లు, వార్తాపత్రికలలో కనిపించే crossword puzzles ను పరిష్కరించడానికి విద్యార్థులను అడగడం
17. సుదూర/రిమోట్‌గా అనుబంధిత ఫీల్డ్ నుండి పదాలను మరియు ఆలోచనలను మిళితం చేయమని విద్యార్థులను అడగాలి.
18. ఒక పదాన్ని సరిచేయడానికి, కొత్త పేరు రావడానికి ముందు ఎ నుండి జడ్ వరకు అక్షరాలను కలపమనాలి.
19. కొత్త పేర్లు రావడానికి రెండు పేర్ల భాగాలను కలపాలి.

    Potato + Tomato = Pomato

    Sandalwood + Turmeric – Santur

    Sanjana + Shodana – Sanshow.
20. విద్యార్థులను నూతన యంత్రాలను రూపొందించమనడం

    (Cards distributing machine) మొక్కలను పెట్టె యంత్రం
21. పాత gadgets లేదా వస్తువుల పునఃరూపకల్పనకు విద్యార్థులను అడగడం ఉదా : డస్టర్/పెన్
22. labels, brand names, etc. వాటి గురించి తెలుసుకోవడానికి విద్యార్థులను అడుగుతూ, వాటిని ప్రశ్నించకుండానే అంగీకరించడం.

    ఉదా : (i) ట్రక్ లలో ప్రజా జీవితం (ii) బస్‌ల వెనక Sound horn అని ఉండడం

## 6.5 సృజనాత్మకతను పెంపొందించుటకు అభ్యసనా సామగ్రిని అభివృద్ధి చేయడం

ఉపాధ్యాయుడు సృజనాత్మకతను పెంపొందించడానికి ఆసక్తి కల్గిఉన్నపుడు అతనికి చాలా ఓపిక, ఏదైనా అంగీకరించగలిగే లక్షణాలు, (open mindedness) కలిగి అతని చిరాకు, కోపం, నిరాశ మొదలైన వానిని నియంత్రించుకోవాలి. కొన్నిసార్లు విద్యార్థులతో కలిసి పనిచేయాలి. పిల్లలను ఆలోచించడానికి తగిన స్వేచ్ఛను ఇవ్వాలి. Torrance and Myers ఉపాధ్యాయులకు, పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించుటకు కొన్ని నియమాలను ఇచ్చారు.

ఎ) పిల్లల ఆలోచనలకు గౌరవాన్ని ఇవ్వడం

బి) ఊహాత్మక, అసాధారణ ఆలోచనలనకు గౌరవమివ్వడం

సి) విద్యార్థుల ఆలోచనలు విలువైనవిగా తెలియజేయడం

డి) స్వీయ అభ్యసనను ప్రోత్సహించడం, మూల్యాంకనం చేయడం

ఇ) మూల్యాంకనంనకు కారణాలు, పరిణామాలతో టై చేయడం

ఉపాధ్యాయులు లేదా ప్రభుత్వేతర సంస్థల సభ్యులు, ఆమోద యోగ్యమైన అభ్యసనా సామగ్రి అభివృద్ధికి ఈ సూత్రాలు ఉపయోగపడతాయి. మీరు అభివృద్ధి చేసే కృత్యాలు, అభ్యసనా సామగ్రి ఈ క్రింది లక్షణాలను కలిగి ఉండాలి.

- కృత్యాలు అనేక ప్రతిస్పందనలకు దారితీస్తాయి.
- కృత్యాలు అంతులేనివిగా విస్తృతమైనవిగా (open ended) ఉండాలి.
- కృత్యాలు ఆసక్తికరంగా, సరియైనవిగా ఉండాలి అవి విద్యార్థులలో అనువైన ఆలోచనలను రేకెత్తించాలి.
- కార్యకలాపాలు వ్యక్తిగత సామర్థ్యాలైన పటిమ (fluency) వశ్యత (flexibility) వాసవికత (originality), విచారణ (inquisitiveness) నిలకడ (persistency), విశదీకరణ (elaboration) మరియు సున్నితత్వంగా (sensitivit) మొదలైనవి వానిని అభివృద్ధి చేసేవిగా వుండాలి.
- కృత్యాలు తరగతిలో వెంటనే అమలు చేయకపోవచ్చు కాని తర్వాత తరగతి బోధనలో ఉపయోగపడాలి.
- మీరు అనేక పజిల్స్‌ను (puzzles)ను సామెతలు, మిస్టరీ ప్లాట్స్‌ను, (riddles, mystery plots) విభిన్న చింతన ప్రశ్నలను సేకరించి, తరగతిలో వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉంచుకోవాలి.
- కృత్యాలు, ఊహాలను అభివృద్ధి చేయాలి, ఒకే మూసపోత ప్రవర్తనపై ఒత్తిడి తేకూడదు.
- కృత్యాలు, సృజనాత్మక పరిశోధకులచే అభివృద్ధిచేయబడిన నమూనాల నుండి ఉండవచ్చు.
- కృత్యాలు పాఠ్యాంశానికి పొడిగింపుగా ఉంటాయి. కాబట్టి సమయోచితంగా, ఉపయోగకరంగా ఉంటాయి.
- ఉపాధ్యాయుడు తరగతిగదిలో ఇతివృత్త కథలు చెప్పి, విద్యార్థులను నేటి నాయకులను మార్చడానికి అవకాశం కల్పించాలి.
- ఉపాధ్యాయుడు వివిధ అంశాల నుండి చూసినపుడు ఏ కృత్యమైన సృజనాత్మకతను పెంపొందించే కృత్యమే
- సాధారణ కృత్యాలను, సృజనాత్మకతను పెంపొందించే రకంగా రూపొందించాలి.
- మీ సంస్కృతి, కథల నుండి సమాచారాన్ని సేకరించండి వాటిలో స్ఫూర్తి లేదా సృజనాత్మకత దాగి ఉంటుంది.

- పురాణాల నుండి కథలు, సాహిత్యం నుండి సంస్కృతిని సేకరించాలి. ఎడ్వర్డ్‌డిబోనో (Edward de Bono) పాక్షిక ఆలోచన యొక్క విలువ ఇక్కడ ఉంది అతని పరికల్పనలు మన పిల్లలకు నేర్పలేం ఎందుకనగా పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే విధంగా నేర్చుకోవడమే
- తరగతిగదులు పరిశోధన, అన్వేషణ (inquiry) కేంద్రాలుగా కాకుండా పాఠం వినే కేంద్రాలుగా మారాయి.

## 6.6 సృజనాత్మకతను పెంపొందించుటలో సమాచార ప్రసార సాంకేతికత (ICT) పాత్ర

సృజనాత్మకత అభివృద్ధిలో, ఉపాధ్యాయుడు ఉపయోగించుకోవడానికి అనేక ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి. నల్లబల్ల, పోస్టర్‌లు, చార్టులు, (black board, poster, charts audio cassette player, overhead projector) మరియు కొన్నిసార్లు కంప్యూటర్ మొదలైనవి కొన్ని సాధనాలు

పైన పేర్కొన్న కృత్యాలను ప్రదర్శిస్తున్నపుడు వీటిలో ప్రతి ఒక్క దాన్ని ఉపయోగించుకోవచ్చు.

ఉదాహరణ : ఒక పటాన్ని నల్లబల్లపై గీచి, విద్యార్థులచే కథను రాయించాలి (audio cassette) ఒక పాక్షిక కథను నమోదుచేసి తరగతిలో దానిని (play) చేసి, ఆకథను పూర్తిచేయమని విద్యార్థులను అడగాలి కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపించే అనేక చిత్రాలను చూసి వాటి అర్థం చెప్పమని కోరవచ్చు (website) లో అనేక (puzzle) మరియు (riddles) అందుబాటులో ఉంటాయి. ఎవరి సహాయం లేకుండానే వాటిని పరిష్కరించ మనవచ్చు. (plots and divergent thinking) ప్రశ్నల చిత్రాలను కంప్యూటర్ల ద్వారా చూపిన పిల్లలు బాగా అర్థం చేసుకుని సృజనాత్మకంగా సమాధానాలు ఇస్తారు. (Morphogical) (పద నిర్మాణం) (synthesis)ను కూడా (computer) చూపవచ్చు.

ఇవి కొన్ని సూచనలు మాత్రమే చాలా మంది ఉపాధ్యాయులు సాధనాలను ఉపయోగించి తన సృజనాత్మకతపై ఆధారపడతారు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

1. మేథో మధనం (Brain storming)ను అభివృద్ధి పరచినవారు ........

   a. Covington     b. Crutech field

   c. Osborn     d. Cropley

2. పొడుపు కథ (Riddle) నిర్మాణం లేదా soldering అనేది ............... పోలి ఉండే విధానాలు

   a. Synectic     b. Brain Storming

c. Attribute listing and changing    d. Lateral thinking

3. పజిల్స్ ................ పరిష్కరించడానికి అవసరం

ఎ) పదాలు    బి) పట్టుకొను (Catch)

సి) పూర్తి చివర (Dead-end)    డి) విలువలు

4. 1950లో అందరు మనస్తత్వ శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించిన మొదటి మనస్తత్వ వేత్త

a. Cropley    b. Torrance

c. Guilford    d. Khatena

5. విద్యార్థుల సృజనాత్మకతను అభివృద్ధి చేయాలనుకునే ఉపాధ్యాయుడు తప్పని సరిగా ఉండాలి ...................

ఎ) విద్యార్థులను అసంతృప్తి పరచడం

బి) అధికారులను అసంతృప్తి పరచడం

సి) క్రమశిక్షణలను తట్టుకోవడం

డి) రుగ్మతలను తట్టుకోవడం (Tolerate disorder)

6. (Science fiction) విద్యార్థులలో అభివృద్ధి చేస్తుంది.

a. తార్కిక ఆలోచన (Logical thinking)

b. ఊహ (Imagination)

c. నిగమన ఆలోచన (Deductive thinking)

d. ఆగమన ఆలోచన (Inductive thinking)

## 6.7 సృజనాత్మకత – అంచనా (Assessment of Creativity)

సృజనాత్మకతను అంచనా వేసిన మొట్టమొదటి మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త గిల్‌ఫోర్డ్(Guilford) మరియు టోరాన్స్ (Torrance) వారు అనేక సామర్థ్యాలను కలిపి, సృజనాత్మకతను సృష్టించవచ్చని కనుగొన్నారు. అవి

1. ధృఢత్వం (Fluency) : చాలా ఎక్కువగా ప్రతిస్పందనల గురించి ఆలోచించే సామర్థ్యం

2. వశ్యత (Flexibility) : వివిధ రకాల స్పందనల గురించి ఆలోచించే సామర్థ్యం

3. వాస్తవికత : (Originality) తెలివిగా, అసాధారణ రీతిలో ఆలోచించే సామర్థ్యం

4. విచారణ (Inquisitiveness) : ఉత్సుకతో (curiosity) అనేక ప్రశ్నలు అడిగే సామర్థ్యం

5. నిలకడ (Persistency) : దీర్ఘకాలంగా విఫలమయినప్పటికి, సమస్యను కొనసాగించగల సామర్థ్యం

6. వివరణ (Elaboration) : ఇచ్చిన సమస్య/పరిస్థితికి వివరాలను జోడించే సామర్థ్యం

సమస్యలకు సున్నితంగా ఉండడాన్ని స్త్రీలింగ లక్షణంగా, రిస్క్ తీసుకోవడం అనేది పురుష లక్షణంగా పరిగనించబడుతుంది. అందువల్ల సృజనాత్మకతగల వ్యక్తులు ఈ రెండు లక్షణాలను కలిగి ఉంటారు. ఈ లక్షణాలన్నింటిని కలిపి సృజనాత్మకత అంటారు. కేవలం ఒక లక్షణం సృజనాత్మకతను ఏర్పరచదు. శాస్త్రవేత్తలు, పద్యరచయితలు, వాస్తుశాల్పులు, ప్రకటనల ప్రజలు ఇతరుల కంటే ఎక్కువగా సృజనాత్మకతను ప్రదర్శిస్తారు. ఈ లక్షణాల ఆధారంగా సృజనాత్మకతను పరీక్షల ఆధారంగా అంచనా వేయవచ్చు పరిశీలనల ద్వారా కూడా సృజనాత్మకతను అంచనా వేయవచ్చు. ("Things done on your own" check list) శిక్షణ పొందిన పరిశీలకుడు అసాధారణ జవాబులను ఇచ్చే శివువులను గమనిస్తాడు. ఒక gadget ను అభివృద్ధి చేసే ప్రక్రియ ఇలాంటిదే.

**పరీక్షించే విధానాలు :** టోరెన్స్ (Torrance) ముందుగా ఇవ్వబడిన సామర్థ్యాలపై ఆధారపడి సృజనాత్మక ఆలోచనలను (Torrance) పరీక్షలు అభివృద్ధి చెందించబడినాయి. Guilford's పరీక్షలు మేథస్సు యొక్క నిర్మాణం నమూనాలో ఉన్నాడు. భారత దేశంలో (Baqer Mehdi and B.K.Passi) మొదటిసారిగా సృజనాత్మక పరీక్షలను అభివృద్ధి చేశారు. సృజనాత్మక యొక్క పాస్ పరీక్షలు క్రింది ఉప శీర్షికలను కలిగి ఉంటాయి.

ఎ) సమస్యలను పరీక్షించడం (Seeing Problems test) : ఈ పరీక్షలో 4 ప్రశ్నలుంటాయి. విద్యార్థులు (postcard, chappel) వంటి సమస్యలను లోపాలు మరియు సమస్యలను రాయమని కోరుతారు.

బి) పరీక్షల అసాధారణ ఉపయోగాలు (Unusual uses test) : ఈ పరీక్షలో రెండు ప్రశ్నలుంటాయి. గుడ్డ ముక్క (piece of cloth) సీసా యొక్క సాధారణ, అసాధారణ ఉపయోగాలు రాయమనాలి.

సి) పరిణామకాల పరీక్ష (Consequences test ): ఈ పరీక్షలో, విద్యార్థులను అసంభవమైన పరిస్థితికి పరిణామాలను రాయమనాలి. ఉదా : ఎ) ప్రజలందరు పిచ్చివారని అనుకుందాం బి) అందరు ఆడవారు మగవారుగా, మగవారు ఆడవారుగా మారడం.

డి) విచారణ/శోధన (Inquisitiveness test) : ఈ పరీక్షలో విద్యార్థులను metronome మరియు a placard పై అనేక ప్రశ్నలను రాయమనాలి.

ఇ) నిలకడ పరీక్ష (Persistency test) : ఈ పరీక్షలో విద్యార్థులకు, ఘన, సగం ఘన, క్యూబ్ ఇవ్వబడతాయి వీటితో వివిధ రకాల (objects)ను తయారుచేయమనాలి

ఎఫ్) విశదీకరణ పరీక్షలు (Elaboration test) : అసంపూర్ణ చిత్రాలను పూర్తి చేయడం (Torrance, Guilford) పరీక్షల ఆధారంగా ఇతర పరిశోధకులచే అనేక ఇతర పరీక్షలు కూడా అభివృద్ధి చేయబడ్డాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 4**

1. ఒక విద్యార్థి వివిధ రకాల ప్రతిస్పందనల గూర్చి ఆలోచిస్తే, అ సామర్థ్యంను ........ అంటారు.

   a. దృఢత్వం    b. వశ్యత    c. వాస్తవికత    d. నిలకడ

2. ఒక తెలివైన నూతనత్వంగల, అసాధారణ ప్రతిస్పందనను ............ అంటారు.

   a. దృఢత్వం    b. వశ్యత    c. వాస్తవికత    d. నిలకడ

3. First researchers to develop tests of creativity are ………………..

   a. Guilford and Terman    b. Torrance &Terman

   c. Guilford &Cattel    d. Guilford& Torrance

4. If a student gives 7 defects of a chappel and the other student gives 3 defects, this ability is called................

   a. Fluency    b. Flexibility    c. Originality    d Persistency

## 6.8 సారాంశం

సృజనాత్మకత అనేది కొత్త సమాధానాలను, సరికొత్త సంబంధాలను అందించే సామర్థ్యం. సృజనాత్మకత అర్థం, ఉదాహరణలతో చర్చించాం. అధిక సంఖ్యలో పరీక్షించాలి కాబట్టి పరీక్షలను సృఝనాత్మకతను అంచనా వేయడానికి ఉపయోగిస్తాం. ఆ పరీక్షలు (seeing problems test, unusual uses test, consequences test, test of inquisitiveness,) నిలకడ పరీక్ష మరియు విశదీకరణ పరీక్షలు. సృజనాత్మక ఆలోచన ప్రేరణతో కూడిన క్రమబద్ధమైన ఆలోచన సృజనాత్మకత యొక్క దశలను కనుగొనడానికి ఆర్కమెడిస్ ఒక అత్యంత ఉదాహరణ. అవి సన్నద్ధత, కేంద్రీకృత దృష్టి, సమస్యనుండి వెనకకు తీసుకోవడం (incubation) మరియు ధృవీకరణ. ఉపాధ్యాయ విద్య అనువంశికత మరియు పరిసరాలు సృజనాత్మకతపై ప్రభావం చూపుతుందని సూచించవచ్చు. ఇది సృజనాత్మకతపై ప్రభావాన్ని చూపే పరిసరాలు మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త 4p లను సులభంగా గుర్తుంచుకోవడానికి జాబితా తయారుచేశాడు. అది సృజనాత్మక ఉత్పత్తి విధానం, సృజనాత్మక ప్రక్రియా విధానం, సృజనాత్మక వ్యక్తి విధానం మరియు సృజనాత్మక ప్రదర్శన లేదా పరిస్థితి విధానం సృజనాత్మకతను ప్రోత్సహించడానికి వివిధ పద్ధతులు, అర్కమెడిస్ (Archimedes) చర్చించబడింది. అభ్యసన సామగ్రి అభివృద్ధికి సలహాలు ఇవ్వబడినాయి.

నోట్స్

## 6.9 మీ ప్రగతిని పరీక్షించుకోండి సమాధానాలు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

1. a  2. b  3. c

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. a  2. b  3. d  4. c

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

1. c  2. a  3. b  4. c  5. d  6. b.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

1. b  2. c  3. d  4. a

## 6.10 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

1. సృజనాత్మకత యొక్క లక్షణాల జాబిత రాయండి.

   సృజనాత్మకత కలిగిన వ్యక్తులు, ఆత్మవిశ్వాసం, తెలివైన, (outspoken, dominate, aggressive, sharp witted) స్వీయ కేంద్రికృతమైన, ఒప్పించే మాటలతో నిష్పక్షపాతంగా ఉంటారు.

2. పాక్షిక ఆలోచన (lateral thinking)ను అభివృద్ధి చేయడానికి ఉపయోగించే 3 అభ్యాసాలను రాయండి.

   1. why ప్రశ్నలు 2. Then ప్రశ్నలు మరియు సవాలు అంచనాలు (challenging assumptions)

3. ఆలోచన దశ ideation Stage ని పరిగణించే సూత్రాలు రాయండి.

   Ideation దశలోని సూత్రాలు

   1) Free whelming is emphasized.

   2) Criticism is avoided.

   3) Quality breeds quality. .

   4) Hitchhiking is allowed.

4. సృజనాత్మకతను ప్రోత్సహించుటలో ఉపయోగించే ప్రశ్నల జాబితా రాయండి. ప్రశ్నలు puzzles, riddles, mystery plots వంటి వివిధ రకాలైన ప్రశ్నాల ద్వారా అభివృద్ధి చేయవచ్చు.

నోట్స్

## 6.10 సంప్రదింపు గ్రంథాలు


- **Baker .Samn,S.(1962)** Your Key to Creative ThinkingNew York: Harper and Row Publishers
- **Bhaskara .S.(1990)** The effective of instructional Materials on Verbal Creativity New Delhi:Uppal Publishing House
- **De Bono. (1970)** Lateral Thinking : A Text Book of Creativity.London: Word Lock Educational Ltd.
- **Guilford.J.P. (1967)** The Nature of Human Intelligence.New York: McGraw Hill
- **Guilford.J.P.(1970)** Traits of creativity in Vernon.P.E (Ed) Creativity England: Penguin Modern Psychology Readings
- **Passi.B.K, Passi** Test of Creativity (Verbal and NonVerbal), national Psycho logical Corportaion,Agra,1979
- **Torrance E.P.**Guiding Creative Talent, Printice Hall,England,1962
- **Williams F.E (Ed)**Classroom Ideas for Encouraging Thinking and Feeling. DOK. Publishers, Buffalo, New York ,1970


## 6.11 అభ్యసన కృత్యాలు

1. సృజనాత్మక వ్యక్తుల లక్షణాల జాబితా తయారుచేయండి
2. పార్శ్వ ఆలోచన (lateral thinking)ను అభివృద్ధి చేయడానికి ఉపయోగించే 3 అభ్యాసాల జాబితా రాయండి.
3. ideation దశలో పరిగనించే సూత్రాలు పేర్కొనండి.
4. సృఝనాత్మకతను ప్రోత్సహించడానికి ఉపయోగించే ప్రశ్నల జాబితా రాయండి
5. క్రింది వానిని ప్రయత్నించండి.

   ఎ) మీ గ్రామంలో ప్రభలంగా ఉన్న చిక్కులు (riddles)ను సేకరించండి తర్వాత బోధనా సామగ్రిగా వినియోగించుకోవచ్చు

   బి) చిన్న కథను అసంపూర్తిగా రాసి పిల్లలను చదవమనండి లేదా టేప్ రికార్డ్‌లో రికార్డు చేసి వినిపించి తర్వాత కథను పూర్తి చేయమనండి. దీనిని బట్టి విద్యార్థులు సృజనాత్మకంగా ఎలా ఆలోచిస్తారో తెలుస్తుంది

   సి) వీల్ చైర్ (wheel chair)పై కూర్చున్నపుడు ఏమి జరుగుతుందో, ఆలోచించి విద్యార్థులను రాయమనాలి. ప్రతి స్పందనలను విశ్లేషించాలి.